VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

700965

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం A 20

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు ...	7 00 ...	7 75
ఒక మాసం	2 40 ..	2 60

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ * 28 అక్టోబరు 1961 శనివారం * [సంచిక 303



అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ స్నో
మనోహరమైన ముఖ లావణ్యమునకు సులభమైన కిటుకు
GP
విజయాకెమికల్స్.....మద్రాస్-7

జర్మనీసమస్యపై పశ్చిమరాజ్యాల యుద్ధోన్మాద బెదరింపులు

రష్యా తిరిగి అణ్వస్త్రపరీక్షలు ప్రారంభించడానికి కారణమని కృశ్చేవ్ పునరుద్ఘాటన

గత్యంతరం లేకనే ఈ చర్యతీసుకోవలసి వచ్చిందని స్పష్టీకరణ

మాస్కో, అక్టోబరు 26

జర్మనీతో శాంతిసంధి చేసుకోడానికి పశ్చిమ రాజ్యాలు నిరాకరిస్తున్నందున, తూర్పు జర్మనీతో సోవియట్ శాంతిసంధి చేసుకుంటే యుద్ధం చేస్తామని బాహటంగా బెదిరిస్తున్నందున గత్యంతరంలేక, ఎంతో విచారంతో సోవియట్ తిరిగి అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించవలసి వచ్చిందని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ కొన్నిదేశాల అధిపతులు వ్రాసిన లేఖలకు సమాధానంగా తెలియజేశారు

సోవియట్ ప్రస్తుతం సాగిస్తున్న అణ్వస్త్ర పరీక్షలను మానుకోవలసిందిగా ఆ దేశాల అధిపతులు చేసిన సూచనలను కృశ్చేవ్ తిరస్కరించారు

ఈ విషయమై ఆయా దేశాధిపతులకు కృశ్చేవ్ పంపిన జవాబుల సారాంశాన్ని సోవియట్ టెలివిజన్ వార్తా ప్రసారంలో నేడు తెలిపారు

అణ్వస్త్రపరీక్షలను మానుకోవలసిందిగా కోరుతూ ఘనా అధ్యక్షుడు న్క్రుమా, జపాను ప్రధాని హయాటో ఇకెడా, ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ, కొంతమంది బ్రిటిష్ లేబరుపార్టీ ప్రముఖులు, బ్రిటిష్ సాహిత్యకారుడు కానన్ కాలిన్స్, అమెరికా శాస్త్రజ్ఞుడు లినస్ పాలింగ్ లు కృశ్చేవ్ కి వ్రాశారు

జర్మనీతో శాంతి సంధి చేసుకోడానికి పశ్చిమ రాజ్యాలవారు నిరాకరిస్తున్నందువల్లా, పైపెచ్చు సోవియట్ గనుక తూర్పు జర్మనీతో విడిగా శాంతి సంధి చేసుకుంటే యుద్ధం చేస్తామని వారు బాహాటంగా బెదిరింపులు సాగిస్తూండడంవల్లా గత్యంతరం లేక సోవియట్ ఈ అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించవలసి వచ్చిందని, కృశ్చేవ్ తన జవాబులలో స్పష్టపరిచారు

సమగ్ర, సంపూర్ణ నిరాయుధీకరణ ఒడంబడిక పరిధిలో అణ్వస్త్ర పరీక్షలపై అమలుజరిగే నిషేధాన్ని అనుసరించి, అణ్వస్త్రపరీక్షల నన్నిటినీ ఆపివేయడానికి సోవియట్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని కృశ్చేవ్ తెలిపారు

జపాను ప్రధానికి లేఖ

తీవ్రంగా ఆలోచించినమీదట చాలా దుఃఖంతోనూ, విచారంతోనూ అణ్వస్త్ర పరీక్షల పునఃప్రారంభానికి, సోవియట్ ప్రభుత్వం, విధిలేక పూనుకోవలసి వచ్చిందని కృశ్చేవ్, జపాను ప్రధాని ఇకెడాకు రాసిన జవాబులో తెలిపారని టోకియో వార్త

సోవియట్ ఈ నిర్ణయంచేయడానికి అంతర్జాతీయ పరిస్థితులే కారణమని వివరించారు. "అట్లాంటిక్ కూటమి సాగిస్తున్న యుద్ధసన్నాహాలను సోవియట్ తప్పనిసరిగా ఎదుర్కోవలసి ఉంద"ని కృశ్చేవ్ జవాబులో తెలిపారు

జర్మనీతో శాంతి సంధి చేసుకుంటామని సోవియట్ చేసిన సూచనకు జవాబుగా, అట్లాంటిక్ కూటమి దేశాలు యుద్ధం చేస్తామని బెదరించాయి. వెంటనే సోవియట్ తగిన చర్యలు తీసుకొని ఉండకపోతే, దురాక్రమణ వాదులు యుద్ధాన్ని ప్రారంభించి ఉండేవారే అని కృశ్చేవ్ రాశారు

'పశ్చిమ రాజ్యాలు దురాక్రమణ విధానం మార్చుకోవాలి'

అందాకా తమ వైఖరి మారదని రష్యా స్పష్టీకరణ

ఐరాస, అక్టోబరు 25

సమగ్ర, సంపూర్ణ నిరాయుధీకరణను పశ్చిమరాజ్యాలు నిరాకరిస్తున్నంతవరకూ అవి తమ దురాక్రమణ విధానాలను ముఖ్యంగా జర్మనీవిషయంలో తాము సాగిస్తున్నంతవరకూ, సోవియట్ అణ్వస్త్రపరీక్షలను మానుకోదు అని, సోవియట్ ప్రతినిధి సెమ్యోన్ జరాప్కిన్ నేడు ఐరాస ప్రధాన రాజకీయసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

50 మెగా టన్నుల బాంబు పరీక్ష విరమించాలన్న ఏడుదేశాల తీర్మానం గెలుపు

ఈ లోగా అణ్వస్త్ర పరీక్షల సమస్యపై ప్రారంభమయిన చర్చను, సోవియట్ యాభై మెగాటన్నుల హైడ్రోజన్ బాంబు పరీక్ష సమస్యపైకి మళ్ళించడానికి ఆరంభంలోనే ప్రయత్నం జరిగింది

ఈ యాభై మెగాటన్నుల బాంబు పరీక్షను మానుకోవలసిందిగా సోవియట్ కి విజ్ఞప్తిచేస్తూ నార్వే, పాకిస్తాన్, జపాన్ మొదలయిన ఏడు దేశాలు కలిసి చేసిన ప్రతిపాదనను అన్నింటికన్నా ముందు చర్చకు తీసుకోవాలని ఇరాన్ ప్రతినిధి ప్రతిపాదించాడు

దానితో కార్యక్రమ నిర్వహణపై తీవ్ర వాదోపవాదాలు సుమారు మూడు గంటలసేపు సాగాయి

ఈ మూడుదేశాల ప్రతిపాదనను ముందు చర్చకు తీసుకోవడం అక్రమమని సోవియట్ ప్రతినిధి జోరిన్ తెలిపిన అభ్యంతరాన్ని అనేక ఆఫ్రికా దేశాలవారు బలపరిచారు. అధ్యక్షత

(మిగతా 8వ పేజీ 4వ కాలంలో)



సోవియట్ పార్టీమహాసభకు హాజరౌతున్న భారత ప్రతినిధివర్గం (ఎడమనుంచి) ప్రమోద్‌దాస్‌గుప్త (బెంగాల్), సర్దేశాయి (మహారాష్ట్ర), అజయఘోష్ (ప్రధాన కార్యదర్శి), జెడ్ ఎ అహ్మద్ (ఉ ప్ర), ఖండేకర్,(మ ప్రదేశ్)

మానవత, వాస్తవికత, ప్రేమఉన్న రచనలూ, చిత్రాలకే శాశ్వతకీర్తి

విజయవాడలో రష్యా చలనచిత్రోత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ మోటూరుహనుమంతరావు ఉద్ఘాటన

సోవియటు చిత్రోత్సవాలు ఉభయదేశాలమధ్య పరస్పరావగాహనకు దోహదకరమని క్రోపోవ్

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 27

"మానవత, ప్రేమ, వాస్తవికత ఉన్నరచనలూ, చిత్రాలూ శాశ్వతంగా నిలబడతాయి విజ్ఞానానికి, సంస్కృతికి హద్దులంటూ లేవు" అని విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ మోటూరు హనుమంతరావుగారు నేటి ఉదయం ఇచ్చట సోవియట్ చలన చిత్రోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు

సోవియట్ చలనచిత్రోత్సవ సన్నాహకసంఘం తరపున, నవభారత డిస్ట్రిబ్యూటర్సు తరఫున ఈ ప్రారంభోత్సవసభ జరిగింది

ఈ సభకు మాజీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీ కాకరపర్తి భావన్నారాయణగారు అధ్యక్షత వహించారు

సన్నాహకసంఘం తరఫున శ్రీ పొన్నం వీరరాఘవయ్యగారు అతిథులకు స్వాగతం చెప్పి పుష్పమాలాలంకృతులను చేశారు

భారత-సోవియట్ జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమైంది

అధ్యక్షులు శ్రీ భావన్నారాయణగారు ప్రసంగిస్తూ, ఈ ఉత్సవంద్వారా సోవియట్ ప్రజలు అన్నిరంగాలలోనూ, సాధించిన అభివృద్ధినిగురించి, సంస్కృతినిగురించి తెలుసుకొనటానికి అవకాశం కల్గుతుందన్నారు

సోవియట్ దేశం వ్యవసాయ, పారిశ్రామిక, భౌతిక శాస్త్రాలలో ఎంతో అభివృద్ధిని సాధించిందనీ, చివరకు అంతరిక్షంలోకి మానవుణ్ణి మొట్టమొదటగా పంపించ గలిగిందనీ తెలియజేసి, సోవియట్ - భారతదేశాలమధ్య ఉన్న కొద్ది అభిప్రాయభేదాలను కూడా తొలగించుకొని ఉభయదేశాల అభివృద్ధికి కలసి కృషిచేయుటానికి ప్రయత్నించాలని కోరారు

శ్రీ హనుమంతరావుగారు ఉత్సవాలను ప్రారంభం చేస్తూ యిలా చెప్పారు

"విజ్ఞానానికి, సంస్కృతికి హద్దులు లేవు మన రెండు దేశాలమధ్య ఎన్నో భేదాలున్నాయి కాని సోవియట్ దేశంలో మన పురాతన సంస్కృతిని ఏ విధంగా గౌరవిస్తున్నారో, మన రచయితల గ్రంథాలను తమ భాషలలో అనువదించుకొని ఆ దేశంలో ఏవిధంగా పంచుతున్నారో తెలుసుకుంటే అర్థమౌతుంది మన నాటకాలను వారి భాషల్లో ప్రదర్శిస్తున్నారుకూడా

"ఈ ప్రదర్శించబోయే చిత్రాలు సోవియట్ సాధించిన అభివృద్ధిని మనకు తెలియజేస్తాయి అంతర్యుద్ధం దగ్గర ప్రారంభించి, రెండవ ప్రపంచ

(మిగతా 2వ పేజీ 7వ కాలంలో)

నానావతి కేసులో విచారణ పూర్తి

సుప్రీంకోర్టు తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబరు [illegible]

ప్రేమ్ భగవన్‌దాస్ అహూజాను హత్య చేసినందుకు బొంబాయి హైకోర్టు తనకు విధించిన యావజ్జీవ ఖైదు శిక్షకు వ్యతిరేకంగా కమాండర్ కె యం నానావతి పెట్టుకొన్న అప్పీలుపై సుప్రీంకోర్టు తీర్పు నేడు వాయిదా వేసింది

అప్పీలుపై విచారణ నేటితో ముగిసింది మొత్తం పదిరోజులు వాద ప్రతివాదాలు జరిగాయి మహారాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన అటార్నీ జనరల్ యం సి సెతల్వాడ్ వాదనలకు డిఫెన్సు న్యాయవాది శ్రీ జి ఎస్ పథక్ ఆఖరున జవాబిచ్చారు

సుల్తాన్‌పూర్ వద్ద గోమతినది పొంగినందువలన 2½ లక్షల ఎకరాలభూమికి నష్టం ఏర్పడింది

'అమ్మకం పన్ను సవరణ చట్టాన్ని అమలు పరచరాదు'

విజయవాడ వర్తకుల హర్తాళ్ సందర్భంలో బహిరంగసభ తీర్మానం

విజయవాడ, అక్టోబరు 26

ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను సవరణ చట్టంపై ప్రజా సంస్థల ప్రతినిధుల, సేల్సుటాక్స్ సలహా సంఘ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకుని, చట్టాన్ని తిరిగి సవరించడమో, లేక రద్దుపర్చడమో నిర్ణయించబడేవరకూ ఈ నూతన సవరణ చట్టాన్ని అమలుపర్చకుండా వాయిదావేయాలని ప్రభుత్వాన్ని నిన్నయిక్కడ వర్తకుల హర్తాళ్ సందర్భంలో ఏర్పాటైన బహిరంగ సభ తీర్మానించింది

సభవారు ఇంకా యీ క్రింది తీర్మానాలను ఆమోదించారు

4-8-61 న ప్యాసు చేయబడి 1957 నుండి అమలుకు తేబడిన అమ్మకపు పన్ను సవరణచట్టం, గణనీయమైన సంఖ్యలో నున్న వర్తకులపై అవిశ్వాసంతోను, అధికారులపై విశ్వాసంతోను, యీ సవరణల ద్వారా అధికారులకు పన్నులు వసూలు చేయుటలో నిరంకుశ అధికారాలను కల్పించి, వర్తక లోకాన్ని అవమానించినందుకు, అదనపు యిబ్బందులకు గురిచేసినందుకు, ప్రభుత్వ చర్యను యీ సభవారు గర్హించుచున్నారు

ప్రభుత్వం యొక్క యీ తొందర పాటు చర్యకు తమ తీవ్ర అసమ్మతిని హర్తాళ్, అసమ్మతి ప్రదర్శనల ద్వారా తెలియజేసిన వర్తక, తదితర సంఘాలను ప్రజలను, యీ సభ వారు అభినందిస్తున్నారు

ప్రజా సంస్థల, ప్రతినిధుల, సేల్సుటాక్సు సలహా సంఘ సభ్యుల అభిప్రాయములను తెలుసుకుని, చట్టాన్ని తిరిగి సవరించడమో, లేక రద్దు పరచడమో నిర్ణయించబడే వరకూ, యీ నూతన సవరణ చట్టం అమలును వాయిదా వేయించమని ప్రభుత్వమును యీ సభవారు కోరుతూ యున్నారు

4-8-61 న ఆంధ్రప్రదేశ్ శాసనసభవారు ఆమోదించి, అమలు జరుపుచున్న అమ్మకపుపన్ను సవరణచట్టంలో గల యీ క్రింది లోపములను వెంటనే సవరించవలసినదిగా యీ సభవారు

(మిగతా 6వ పేజీ 5వ కాలంలో)

శ్రీ నెహ్రూతో అమెరికా వ్యాపారస్తుల భేటీ

భారతదేశంలో అమెరికా ప్రైవేటు పెట్టుబడి హెచ్చించబడగలదని వ్యాపారబృందం ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 26

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తూ ఉన్న అమెరికా పారిశ్రామిక వేత్తల బృందం ప్రధాని నెహ్రూను నేడు కలుసుకొంది వీరి సమావేశం 90 నిముషాలు సాగింది

ఈ సమావేశం అద్భుతమైన వాతావరణంలో జరిగిందనీ, అమెరికా వ్యాపారస్తులు మహదానంద భరితులయ్యారనీ వారి ప్రతినిధి చెప్పారు స్వాతంత్ర్యానంతరం నూతన సమాజ సృష్టికై భారతదేశం జరిపిస్తున్న కృషిని అమెరికా వ్యాపారస్తులకు శ్రీ నెహ్రూ వివరించారని తెలుస్తున్నది

మంత్రులలోను, ప్రభుత్వాధికారులలోను అమెరికా వ్యాపారస్తులు జరిపిన సమావేశాలను పెద్దవిజయంగా ఆ ప్రతినిధి అభివర్ణించారు ఈ సమావేశాల ఫలితంగా భారతదేశంలో అమెరికా ప్రైవేటు పెట్టుబడి, సాంకేతిక సహాయం అధికమవుతుందనడంలో తనకు సందేహం లేదని ఆయన అన్నారు ఆయన ప్రభుత్వాధికారుల బుద్ధి కుశలతను, సేవాతత్పరతను మెచ్చుకొన్నారు అమెరికా వ్యాపారస్తులను వారు కలుసుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు

"పోలీసులు ప్రజల సేవకులుమాత్రమే"

యజమానులుకారని కేంద్ర హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి స్పష్టీకరణ

అబూ, అక్టోబరు 26

పోలీసులు ప్రజల సేవకులే గాని ప్రజల యజమానులు కాదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడిక్కడ అన్నారు

ఇక్కడొక పోలీసు శిక్షణా విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి ఇలా అన్నారు

దేశమంతటా ఒకే విధమైన పోలీస్ వ్యవస్థను రూపొందించడం అవసరం

స్వాతంత్ర్యానంతరం పోలీసులు ఘన కార్యాలు చాల నిర్వహించారు

పోలీసులు ప్రజలకు సేవకులే గాని, ప్రజలకు యజమానులుకారు తమకంటే చిన్న ఉద్యోగుల పట్ల పోలీసు అధికారులు కఠినంగా ప్రవర్తించరాదు

కొన్ని సందర్భాల్లో గ్రామీణ అమాయకులను పోలీసులు శిక్షించడం కూడా జరుగుతున్నది

అందువల్ల పోలీసులముందు రెండు సమస్యలున్నాయి ప్రజాభిమానం చూరగొనడ మెలాగనేది మొదటిది నేరాన్ని పరిశోధించడంలో నిపుణత్వాన్ని ఎలాసాధించాలనేది రెండవది

ఏలూరు సమీపంలో పోలీసు కాల్పులు

జాలిపూడి గ్రామంలో ఇద్దరి మరణం ముగ్గురికి తీవ్రమైన గాయాలు

ఏలూరు, అక్టోబరు 27

గతరాత్రి పశ్చిమ గోదావరి జిల్లాలోని జాలిపూడి గ్రామంలో ఒకచోట గుమిగూడివున్న ప్రజలపై పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి జాలిపూడి గ్రామం ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలోవుంది

గాయపడ్డవారిని జిల్లాఆస్పత్రిలో చేర్చారు ఇద్దరు పోలీసు కానిస్టేబుల్సుకు కూడా గాయాలు తగిలినట్లు తెలుస్తోంది

ఈ ఘటనకు కారణాలు యింకా తెలియలేదు

ఇక్కడ పోలీసు కార్యాలయానికి అందిన వార్తలను బట్టి, గత రాత్రి గ్రామంలో రెండు వర్గాల మధ్య పెద్ద కొట్లాట సంభవించింది. చాలకాలంగా వున్న భూమి తగాదాలే ఈ ఘర్షణకు మూలం ఈతగాదాపై చాలకాలంగా ఉద్రేకాలు పెరిగివున్నాయి. పరిస్థితిని పసికట్టి కొంతకాలంగా సాయుధ పోలీసుదళ మొకటి ఆ గ్రామంలో వుండటం

మరికొన్ని వార్తలను బట్టి, ఒక గ్రూపు వ్యక్తులు స్థానిక పంచాయితీ అధ్యక్షుని యింటిపై దాడిజరిపారని, ఆ వార్త విని సాయుధ పోలీసులు దాడి జరిగిన ప్రాంతానికి హుటాహుటిని వెళ్ళారని, అప్పుడు అక్కడ చేరిన జనం పోలీసులపై రాళ్ళు రువ్వారని, పరిస్థితి చేయిదాటి పోతే ప్రమాదమున్నదని గ్రహించి పోలీసులు నాలుగుసార్లు కాల్పులు జరపగా ఇద్దరు వెంటనే చనిపోయారని తెలుస్తోంది

సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, గతరాత్రి జాలిపూడి గ్రామానికి వెళ్ళారు

గమనిక

నవంబరు 1 వ తేదీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక సంచిక వెలువడుతుంది ఆ కారణంగా ఆదివారం సంచిక 8 పేజీలు 18 న పైలకు బదులుగా 7 న పైలకు 6 పేజీలతో వెలువడుతుందని పాఠకులు, ఏజెంట్లు గమనింప ప్రార్థన

మేనేజరు,
విశాలాంధ్ర

ఒకేకాన్పులో నలుగురు పిల్లలు

చీపురుపల్లి, అక్టోబరు 26

ఈ నెల 21 తేదీన పగలు 10 గంటలకు గుడివాడ గ్రామం గొలగాన యర్రమ్మకు నలుగురు ఆడపిల్లలు పుట్టారు ఈమె వేరుశనగ కాయలు తీయుటకు కూలికై వెళ్ళింది. అప్పుడే కాన్పు వచ్చింది నలుగురు పిల్లలు విడివిడిగా ఎలాంటి అంగవైకల్యం లేకుండా పుట్టారు కాని ఆ సాయంత్రానికి ముగ్గురు శిశువులు చనిపోయారు.

హైద్రాబాద్‌లో మతోన్మాద శక్తుల విజృంభణ

వారికి కాంగ్రెసుపార్టీ ప్రముఖులు వత్తాసు ఇవ్వడం దురదృష్టకరమని శ్రీ మగ్దూం విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, అక్టోబరు 26

హైద్రాబాద్ నగరంలో ముస్లిం-హిందూ మతోన్మాద శక్తులు తలెత్తాయనీ, వారికి పాలకవర్గ పార్టీయైన కాంగ్రెస్ ప్రముఖులు వత్తాసు యివ్వడం దురదృష్టకర విషయమనీ రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మగ్దూం మొహియుద్దీన్ నేడిక్కడ గవర్నర్ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ విమర్శించారు

ఈ నెలాఖరులోగా ఢిల్లీలో జరుగనున్న గవర్నర్ల సమావేశానికి వెళ్ళబోయేముందు రాష్ట్రంలోని ప్రముఖుల అభిప్రాయాల్ని వినే ఉద్దేశంతో గవర్నర్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు

జాతీయ ఐక్యతను సాధించడంలో రాజకీయపార్టీలకూ, ప్రజాసంస్థలకూ, ట్రేడ్ యూనియన్లకూ ప్రధానస్థానం ఇవ్వాలని ఈ సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల వక్తలు కోరారు

ఈ సమావేశానికి రాష్ట్రపార్టీల ప్రతినిధులను ఎవ్వరినీ ఆహ్వానించలేదు ఆయా వ్యక్తుల హోదాలలోనే ఆహ్వానించారు

శ్రీ మగ్దూం మొహియుద్దీన్ ఈ సమావేశంలో మాట్లాడుతూ, దేశమంతటికీ ఒకే లిపి వుండాలన్న సూచనను వ్యతిరేకించారు హైద్రాబాద్ నగరంలో హిందూ - ముస్లిం మతోన్మాద శక్తులు తిరిగి తలెత్తాయనీ, వీరికి పాలకవర్గపార్టీ ముఖ్యులు వత్తాసు యివ్వడం దురదృష్టకరమనీ శ్రీ మగ్దూం విమర్శించారు.

దేశైక్యత పేరుతో కొన్ని కొన్ని ప్రాంతాల, వర్గాల సమస్యలను అణచివేయడం ప్రమాదకరమన్నారు తెలంగాణా, ఆంధ్ర విభేదాలను చివరకంటూ సాగించే విధానాన్ని ఆయన నిరసించారు తెలంగాణా బడుగుస్థితిని గుర్తించాలని, అందుకు తగిన నివారణచర్యలుతీసుకోవాలనికోరారు.

తరువాత శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, దేశమంతటికీ ఒక లిపి ఉండాలన్న సూత్రాన్ని వ్యతిరేకించారు దేశైక్యత కావాలంటున్నారే, గవర్నర్ లాంటి వ్యక్తి ఆర్యసమాజ్ లాంటి వారేర్పర్చిన సమావేశాల్లో పాల్గొనడం విచారకరమన్నారు

ఈ సమావేశానికి మంత్రులూ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రధాన న్యాయమూర్తి, డి. జీ. ఎర్నోటే ప్రభృతులు కూడా హాజరు

ప్లవనామ సంవత్సర
ఆశ్వయుజ బ॥ పంచమి రా॥ 10 4
మృగశిర పగలు 12 31

విశాలాంధ్ర
శనివారం 28-10-1961

అమ్మకంపన్ను చట్టం

ప్రజాక్షేమం కాంక్షించే ప్రభుత్వం పన్నుల విధింపులో తప్పక పాటించవలసిన సూత్రాలు కొన్ని వున్నాయి

ధనికులపై హెచ్చు భారం మోపుతూ, పేదలకు వెసులుబాటు చూపడం మొదటి సూత్రం

అధికారులు, ప్రజలపైన అనవసరమైన జబర్దస్తీ చేయకుండా, సాఫీగా పన్నులు వసూలుచేసే పద్ధతి ఏర్పరచటం రెండో సూత్రం.

జమాఖర్చులు, పద్దులు సాధ్యమైనంత సులభపద్ధతిలో ఉండేట్లు ఏర్పాటు చేయటం మూడోపద్ధతి

ఆంధ్ర ప్రభుత్వం వర్తకులపై విధించిన అమ్మకపు పన్ను సవరణచట్టం పై మూడు సూత్రాలకూ పూర్తి విరుద్ధంగా ఉంది వీటన్నిటికిమించి, వర్తక ప్రతినిధి వర్గానికి, అమ్మకం పన్ను సలహా సంఘానికి లోగడ ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నిటికీ ఇది భిన్నంగా ఉంది

కనుకనే ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఈ చట్టానికి నిరసనగా వర్తకులు సంపూర్ణమైన హర్తాళ్ జరిపారు అన్ని ప్రతిపక్షపార్టీలు ఈ హర్తాళ్‌ను బలపరచాయి.

ఈ చట్టంపట్ల ప్రజాభిప్రాయం ఎంత విముఖంగా ఉందో తెలుసుకునేందుకు ఈ అంశమొక్కటే చాలు.

[illegible] గేండ్లవరకు పాత పద్దు [illegible] గ్రత్త పరచాలన్న నిబం [illegible] సనంలోని గడువును ఈ చట్టం ఆరేండ్లకు పొడిగించింది అధికారుల నిర్ణయంపై వర్తకులు అప్పీలు చేసుకునే హక్కు తొలగించబడ్డది, సవరణ చట్టంలోని ఈ రెండు కీలకాంశాలు అధికారుల పెత్తనాన్ని, జబర్దస్తీని, అవినీతిని హెచ్చు చేయటానికి తోడ్పడతాయే తప్ప మరొకటి కాదు

ఈ రెండు ప్రధానాంశాలేకాక, వర్తకులకు ఇబ్బంది కలిగించే మరిరెండు క్లాజులు కూడా ఉన్నవి

చెక్‌పోస్టులవద్ద సేల్సుటాక్సు అధికారులు సరుకుపైన పన్ను విధించే అధికారం ఈ చట్టం కలిగిస్తుంది గోనెసంచులలో సరుకు చేతులు మారినప్పుడల్లా పన్ను విధించబడుతుంది

వీటన్నటి ఫలితంగా ఈ చట్టం వర్తకులకు అత్యంత బాధాకరంగా తయారైంది

అసలు నాలుగేండ్లవరకు పాత పద్దులను భద్రపరచడమే ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని వ్యాపారంలో కొత్త భాగస్వాములు ప్రవేశించడం, పాతవారు నిష్క్రమించడం లాంటివి నిత్యము జరుగుతుంటాయి అలాంటి స్థితిలో ఈ పద్దుల నిర్వహణ ఎంతో చికాకు, వ్యయప్రయాసలను కల్పించే పని

ఏనాడో తయారుచేసిన పద్దులలో, ఈ అంకెఅర్థం ఏమిటి, ఈపద్దు వివరం ఏమిటి? అని అధికారులు వ్యాపారస్తులను వేధించటానికి మాత్రమే ఈ క్లాజు ఉపయోగ పడుతుంది కనుకనే చట్టాన్ని గత కాలానికి అసలు వర్తింపచేయనేరాదనీ, ఆ ప్రయత్నం నిరర్థకమనీ అమ్మకం పన్ను సలహా సంఘంలోని ప్రతిపక్ష సభ్యులు లోగడనే సూచించారు ప్రభుత్వం ఆసూచనను పెడచెవిని పెట్టింది పైపెచ్చు గడువును ఆరేండ్లకు పెంచింది

అధికారుల నిర్ణయంపై అప్పీలు చేసుకునే హక్కు వర్తకులకు తప్పక ఉండాలి ఈ అప్పీళ్ళలో అనవసర కాలహరణ జరుగుతున్న దనుకుంటే, నిర్దిష్ట [illegible]లో అప్పీళ్ళు పూర్తికావాలని [illegible] విధించవచ్చు అంతేకాని [illegible] హక్కునే మొత్తం రద్దు [illegible]ం అనుచితం

పన్నుల ఎగవేతను అరికట్టి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని ఒక్క పైసా బీరుపోకుండా అధికారులు వసూలు చేయవలసిందే దాని నెవరూ కాదనరు ప్రస్తుత చట్టం అందుకు తోడ్పడకపోగా అధికారవర్గాల జులుంను, అవినీతిని పెంపుచేస్తుందనేదే ప్రధాన విమర్శ

పన్నుల విధింపును, పద్దులు వ్రాసే పద్ధతిని వీలైనంత సులభతరంచేయాలి కొద్దిపాటి విద్యాస్థాయి కలిగిన వర్తకులు సైతం స్వంతంగా వాటి నిర్వహించుకునే వీలు కల్పించాలి.

కాని ప్రభుత్వం అందుకు పూనుకోవటం లేదు అమ్మకం పన్నుసవరణచట్టం విషయంలోనే గాక, ఇతర అన్ని రకాల పన్నుల విధింపులోనూ, డొంక తిరుగుడు పద్ధతులు, అనవసరమైన అతిభారమైన పద్దుల పద్ధతి ఏర్పాటు చేసింది

పదివేలలోపు వ్యాపారంచేసే వారిపై ఈ పన్ను విధించబడదు ఈ మినహాయింపు మొత్తాన్ని 50 వేలకు పెంచాలని ప్రతిపక్షంవారు కోరారు ఈచట్టం మొదట అమలులోకి వచ్చిన 1936వ సంవత్సరానికీ ఈ నాటికీ మధ్య పెరిగిన ధరలదృష్ట్యా, ఈ సూచన ఎంతో సబబైనది కాని ప్రభుత్వం దీనిని ఆమోదించలేదు

ఏ దృక్కోణంనుంచి చూచినా ఒకేవిషయం బోధపడుతున్నది వర్తకులపై అధికారుల పెత్తనం హెచ్చుచేసేందుకు మాత్రమే ఈ చట్టం ఉపయోగపడుతుంది.

ప్రజలపైన అధికారులపెత్తనం, అధికారులపై పాలకవర్గ పార్టీ పెత్తనం హెచ్చు చేయటమే కాంగ్రెసుపార్టీ చేసే చట్టాలలోనూ, వాటిని అమలు జరిపే తీరులోనూ ముఖ్య సూత్రంగా ఉంది ఇదే అవినీతికి మూలం, లంచగొండితనానికి ఆధారం ఇదే ధోరణి అమ్మకం పన్ను సవరణ చట్టంలోనూ వ్యక్తమౌతున్నది

ఈ చట్టంపట్ల వ్యక్తమైన సర్వవ్యాప్త ప్రజా వైముఖ్యాన్ని గుర్తించి, ప్రభుత్వం ఈ చట్టం అమలును వాయిదా వెయ్యటం కనీస కర్తవ్యం.

మన పంచాయతీల ఆర్థిక బలహీనత

తిరుపతి సదస్సులో పలువురి పంచాయతీ, సమితి అధ్యక్షుల ఆందోళన

గ్రామీణ ప్రజలపై పన్నుల హెచ్చింపుకు డెవలప్‌మెంటు కమిషనర్ వింత సూచనలు

తిరుపతి, అక్టోబరు 26

నిన్న యిక్కడ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్య సమ్మేళన సందర్భంలో జరిగిన సదస్సులో, పంచాయతీలు వసూలుచేసే ప్రత్యేక వ్యవసాయపు పన్నులవలెగాక రావిధపన్నులవిధింపువిషయంపై చర్చను రాష్ట్రప్రభుత్వ ప్రణాళికా, స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శి, అడిషనల్ డెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ సి నరసింహన్ ప్రారంభించారు

పంచాయతీలు బాగా సమర్థవంతముగా పనిచేయడానికి సహకరించే చర్యలను తీసుకోవే విషయమై జిల్లా పరిషత్ అధ్యక్షులు, సమితి అధ్యక్షులు, కలెక్టర్లు, జిల్లా పరిషత్తుల కార్యదర్శులు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు మీ ఖాభిప్రాయాన్ని ప్రకటించారు ఈ విషయమై అనేక సూచనలు చేశారు

ఇందులో ఒకటి, పంచాయతీకి, గ్రామంలోని సహకార సంఘానికి మధ్యసమన్వయంసాధించటానికిపంచాయతీ అధ్యక్షుణ్ణి సహకార సంఘం ఎక్స్-అఫీషియో సభ్యుడుగానూ, సహకార సంఘాధ్యక్షుడు పంచాయతీ ఎక్స్ అఫీషియో సభ్యుడుగాను వుండటం వాంఛనీయమన్న సూచన ఆర్థికంగా పంచాయతీలు బలహీనంగా వున్నాయనీ, వాటిని బలోపేతం చేయడానికి చర్యలు కాను తీసుకోవాలనీ మొత్తం మీదసదస్యులంతా అభిప్రాయపడ్డారు

పంచాయతీ సమర్థవంతంగా పని చేయడానికి గాను దానికొక పూర్తికాలపు వినియోగించే అసిస్టెంట్ అవసరమనికూడా ఒక సూచనవచ్చింది

ప్రస్తుతం గ్రామ కరణాలు మునసబులు నిర్వహిస్తున్న బాధ్యతలను గ్రామ పంచాయతీలకు అప్పగించవచ్చుననికూడా సూచనలు వచ్చాయి పంచాయతీ అధ్యక్షుడు మునసబుగాను నిర్వహించితే, కరణం గ్రామపంచాయతీ అక్కౌంటెంటుగానో, లేదాకార్యదర్శిగానో వ్యవహరించవచ్చునని సూచన వచ్చింది

సమితుల విషయంలో లాగానే పంచాయతీ సభ్యులకు తరఫీదు ఇవ్వడం అవసరమనీ, తద్వారా పంచాయతీని సమర్థవంతంగా నడప వీలవుతుందనీ మరో సూచన వచ్చింది

ఈ సూచనలకు డెవలప్‌మెంటు కమిషనర్ సమాధానమిస్తూ, గ్రామ సభ్యులు సంవత్సరానికి కనీసం రెండు సార్లయినా సమావేశమై, గత సమావేశంలో జరిగిన అభివృద్ధిని గూర్చి సమీక్షించుకోవాలనిచెప్పారు

పంచాయతీల నిర్వహణకు అవసరమయిన స్థానిక వనరుల అభివృద్ధికై కూడాలు, కొత్తలకు సంబంధించి పన్నులు వేయాలని సూచించారు గ్రామ పంచాయతీ ఆదాయాలలో తలఒక్కింటికి సగటున ఒక రూపాయి చొప్పున కనిష్ఠ పన్ను విధించాల్సిన అవసరాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలన్నారు

కాంగ్రెస్, పి.యస్ పి ల మధ్య ఒప్పందం

అధికార ప్రకటన

తిరువనంతపురం, అక్టోబరు 26

కేరళలో లోక్ సభ ఎన్నికల విషయమై తమ మధ్య ఒప్పందం కుదిరిందని కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు పార్టీలు నేడు ధ్రువపరిచాయి

ఒప్పందం ప్రకారం మొత్తం 18 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెసు 14 స్థానాలకూ మిగిలినవాటిలో ప్రజా సోషలిస్టుపార్టీ పోటీచేస్తాయి

ప్రస్తుతం తొమ్మిదిమంది కమ్యూనిస్టు సభ్యులు, కమ్యూనిస్టుపార్టీ బలపరచిన స్వతంత్ర సభ్యులొకరు, కాంగ్రెసు సభ్యులు ఆరుగురు, ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన వారొకరు, ఒక ముస్లింలీగ్ సభ్యుడు లోక్ సభలో వున్నారు

ఈ ఒప్పందాన్ని గురించి పత్రికా విలేకరులకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గోవిందన్ నాయర్, ప్రజా సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ శ్రీధరన్ తెలియజేశారు అయితే ముస్లింలీగ్‌తో ప్రజా సోషలిస్టుపార్టీ సంబంధాలను గురించి వారు తెలియజేయలేదు కాంగ్రెసుతో చర్చల సందర్భంలో ముస్లింలీగ్ ప్రస్తావన రాలేదని శ్రీ శ్రీధరన్ అన్నారు

మైలవరంలో సోషలిస్టు అభ్యర్థి పోటీ

విజయవాడ, అక్టోబరు 25

కృష్ణాజిల్లా మైలవరం శాసనసభా నియోజకవర్గంలో సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా శ్రీ కపిలవాయి సీతారామ శాస్త్రిగారు పోటీ చేస్తున్నారని జిల్లా సోషలిస్టుపార్టీ నేడు ప్రకటించింది

ఉత్తర ప్రదేశ్‌నుండి అశోక్ మెహతా పోటీ

లక్నో, అక్టోబరు 26

ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా ఉత్తరప్రదేశ్‌లోని దియోరియా నియోజకవర్గంనుండి లోక్ సభకు పోటీచేయవచ్చు

ఉత్తరప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ తన కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు ఈ సూచన చేసింది ఉత్తరప్రదేశ్‌లో గత ఎన్నికల్లోను, 1952 ఎన్నికల్లోను, ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థి గెల్చిన స్థానం ఇదొక్కటే

ఆంధ్రలో చక్కెర ఫ్యాక్టరీలు

ఎగుమతులపై చెరకు సెస్సు విధింపు ఉండదట

హైద్రాబాద్, అక్టోబరు 26

భవిష్యత్తులో భారత ప్రభుత్వం మంజూరు చేయనున్న చక్కెరఎగుమతి కోటాలనుండి విదేశాలకుచేసే చక్కెర ఎగుమతులపై ఆంధ్ర ప్రదేశ్‌లోని చక్కెర ఫ్యాక్టరీలకు చెరకు సెస్సును విధించడంగాని, వాటినుండి వసూలు చేయడంగాని జరగరాదని ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది

ఆర్.టి.సి. పనివారల "నిరసనవారం"

నవంబర్ 1 నుండి 7 వరకు జరపాలని కృష్ణా డివిజన్ కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 27

ఆర్. టి సి కార్మికుల కోర్కెలను కార్పొరేషన్ అధికారులు అంగీకరించాలనీ, 1959 నాటి పెద్దమనిషి ఒప్పందాన్ని ఆర్ టి సి అధికారులు పాటించనందుకు నిరసనగానూ, రాష్ట్రవ్యాపితంగా నవంబరు మొదటి వారంలో ప్రారంభమయ్యే "నిరసన వారం" సందర్భంలోనే నవంబరు 1-5 తేదీలలో ప్రదర్శనలూ, ఊరేగింపులూ జరపాలని ఆర్ టి సి కార్మికసంఘం కృష్ణాజిల్లాశాఖకార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమై నిర్ణయించింది నవంబరు 5న విజయవాడలో బహిరంగ సభ వుంటుందని సంఘ కార్యదర్శి శ్రీ వై వి రావు ప్రకటిస్తున్నారు

నవంబరు 5న కృష్ణా డివిజన్‌లోని మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు డిపో కేంద్రాలలో కార్మికులు నిరసన ప్రదర్శనలు, సభలు జరపాలని కార్యవర్గం నిర్ణయించింది

ఈ ప్రదర్శనలు, సభల్లో ఆర్ టి సి కార్మికులంతా పాల్గొని, తమ డిమాండ్లు ఎంత సబబైనవో ప్రజలకు బహిర్గతం చేయాలని కార్యదర్శి కోరారు రానున్న పబ్లిక్ ఎలక్షన్ నిర్వహణకు, యూనియన్ నిర్మాణానికి అవసరమైన నిధులనిచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు

ఒప్పందాలను పాటించని ఆర్.టి.సి. అధికార్లు

రాష్ట్ర ఆర్ టి సి కార్మిక సంఘ నాయకుని విమర్శ

నూజివీడు, అక్టోబరు 27

ఆర్ టి సి పనివారల న్యాయమైన డిమాండ్లను ఈపాటికే అంగీకరించుండాల్సిన రోడ్డు రవాణా కార్పొరేషన్ కాలహరణం చేస్తున్నందున ఆర్ టి సి పనివారల సంఘ కేంద్ర కమిటీ నవంబరు మొదటి వారంలో "నిరసనవారం" జరపడానికి ఏకగ్రీవంగా నిర్ణయించినదని ఆర్. టి. సి. పనివారల సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వై వి రావు ఈ నెల 25న ఇక్కడ ఆర్ టి సి డిపో కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు

శ్రీ రావు ఇంకా ఇలా అన్నారు

1957వ సంవత్సరం జూలై 1 తరువాత వచ్చిన ఆర్ టి సి పనివారలకు నూతన వేతన స్కేళ్ళను గాక 1947 నాటి పాత స్కేళ్ళనే వర్తింపచేయాలనీ, పెరిగిపోతున్న ధరలదృష్ట్యా అన్ని వర్గాల పనివారలకూ రు 10 లు కరువుభత్యం ఇవ్వాలనీ యూనియన్ కోరుతోంది పైగా ఒకే పరిశ్రమలో ఒకేవిధమైన పనిచేసేవారికి వివిధ రకాలుగా జీతాల స్కేళ్ళను నిర్ణయించడంలో అర్థంలేదు ఈ పద్ధతి అంతర్జాతీయ కార్మిక సంస్థల సంప్రదాయాలకూ విరుద్ధం నైనిటాల్‌లో జరిగిన త్రైపాక్షిక కార్మిక మహాసభ ఆమోదించిన సూత్రాలకు ఇది విరుద్ధం

"1952 లో అప్పటి హైద్రాబాద్ ప్రభుత్వం కార్మికుల కోర్కెలకు విరుద్ధంగా బలవంతంగా కండక్టర్లకు రు 47 లు నిర్ణయించింది కాని 1951 నాటి యూనియన్ ఒప్పందం ప్రకారం మోటారు కార్మికుల వేతనం రు 64 లు అయితే, యూనియన్ ఆధ్వర్యాన పని వారలంతతిరిగి రు 64లువేతనంరాబట్టుకో గలిగారు అందుకల్లే 1947 నాటి పాత స్కేళ్ళనే ఆర్ టి సి కార్మికులు అనుసరించా వచ్చారు ఇదిలావుండగా రాష్ట్రప్రభుత్వం, ప్రభుత్వరంగంలోని ఇతర సంస్థల్లో కార్మికులు పొందుతున్న వేతనస్కేళ్ళకన్నా చాలా తక్కువ స్కేళ్ళను 1957 జూలై 1 తరువాత ప్రవేశపెట్టి వున్నది"

శ్రీ రావు 1959 లో, ఆర్ టి సి కార్మికుల సంఘానికీ, కార్పొరేషన్ అధికారులకు కుదిరిన ఒప్పందాలను కూడా వివరించారు ఆ ఒప్పందాన్ని అధికారులు ఎలా ఉల్లంఘిస్తున్నదీ వివరించారు కార్మికులంతా గట్టిగా నిలబడి తమ కోర్కెలను సాధించుకోవాలని ఉద్బోధించారు

అస్సాంలో 70 సీట్లకు పి యస్ పి పోటీ

గౌహతి, అక్టోబరు 26

105 రాష్ట్ర శాసనసభ స్థానాలలో 70 స్థానాలకు పోటీచేయాలని అస్సాం రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ పార్లమెంటరీ కమిటీ నేడు నిర్ణయించింది

పన్నెండు లోక్ సభ స్థానాలలో ఆరింటికి పోటీచేయాలని నిర్ణయించుకొన్నది

అకాలీ ఖైదీలను విడిచి పెట్టండి

శ్రీ నెహ్రూకు శ్రీ మాలిక్ అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 26

తమపై దొమ్మీ ఆరోపణలు లేనప్పటికీ, ఇంకా జైళ్ళలో నిర్బంధింపబడి వున్న అకాలీ ఖైదీలను సత్వరంగా విడుదల చేయించేందుకు ప్రధాని నెహ్రూ జోక్యం చేసుకోవాలని ఫ్రాన్సులో భారత మాజీ రాయబారి శ్రీ హెచ్ యస్ మాలిక్ నేడు ఆయనను కలుసుకొని కోరారు

పంజాబీసుబా ఉద్యమసందర్భంలో అకాలీలపై విధింపబడిన జరిమానాలను మాపు చేయాలనీ, మరికొంతమందిపై కోర్టుల్లో నడుస్తున్న కేసులను ఎత్తివేయాలనీ కూడా శ్రీ మాలిక్ కోరారు పంజాబ్‌లో సుహృద్భావ వాతావరణం ఏర్పడటానికి ఈ చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన చెప్పారు

వచ్చే శనివారంనాడు మాస్టర్ తారాసింగ్ ఢిల్లీకి వస్తున్నారు ఆయన శ్రీ నెహ్రూను కలుసుకోగలరని భావించబడుతున్నది

ఆల్బేనియా నాయకులపై కుసినిన్ విమర్శ

మాస్కో, అక్టోబరు 26

నిరుడు మాస్కోలో జరిగిన 81 దేశాల కమ్యూనిస్టుపార్టీల సమావేశంలో సోవియటు, ఆల్బేనియా ప్రతినిధుల మధ్య తీవ్ర వాదోప వాదాలు జరిగాయని, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షవర్గ సభ్యుడు ఆటో కుసినెన్, నిన్న సోవియట్ పార్టీ 22వ మహాసభలో ప్రసంగిస్తూ తెలిపారని "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది

ఆయన యింకా ఈ దిగువ విషయాలను తెలియజేశారని "టాస్" తెలిపింది

"1960 నుండి ఆల్బేనియా నాయకులు సోవియట్ కమ్యూనిస్టు పార్టీపైనే, కృశ్చేవ్ పైనే, నిందా పూర్వకమైన దాడిసాగించి, ఉద్రేకాలు కలిగించారు

"ఆల్బేనియా నాయకులతో సామరస్యం కుదుర్చుకోడానికి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ చాలసార్లు ప్రయత్నించింది కాని, ఆల్బేనియా నాయకులు స్పష్టంగా కక్షింపుపైఖరిని అవలంబించారు, ఒప్పందం గురించి వినడానికి కూడా నిరాకరించారు"

ప్రస్తుత మహాసభ ప్రారంభం కాబోయే ముందు మాలటావ్ సోవియట్ పార్టీ కేంద్రకమిటీకి పంపిన లేఖను గురించి కుసినెన్ ప్రస్తావించారని టాస్ తెలిపింది

ఇంతవరకు తాము అనుసరించడానికి ఒక సిద్ధాంతపత్రం ఏదీ లేకుండానున్న 'పార్టీ వ్యతిరేక ముఠా'కు, ఇప్పుడీ మాలొటావ్ లేఖ ఒక రాజకీయ వేదికను చేకూర్చిందని కుసినెన్ అన్నారు

స్టాలిన్‌పై సాట్యుకోవ్ విమర్శ

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' సంపాదకుడు సాట్యుకోవ్ ప్రసంగిస్తూ, స్టాలిన్ సంవత్సరాల తరబడి క్రెమ్లిన్ భవనాలను వదిలి బయటికి వచ్చేవారుకాదనీ, ఎవ్వరితోనూ మాట్లాడేవారుకాదనీ, అన్నారు (ఈయన ప్రసంగంలోని కొన్ని అంశాలను నిన్న ప్రకటించాము —సం)

స్టాలిన్ తనచివరిరోజుల్లో పార్టీనుండి, ప్రజలనుండి వేటాయింపుగా వుంటూ వుండేవారని సాట్యుకోవ్ అన్నారు ఇంకా యిలా చెప్పారు

సోవియట్ ప్రజలు ఎలా జీవిస్తున్నారో, వారికి సంబంధించిన సమస్యలేమిటో, స్టాలిన్‌కి తెలియదు, తెలుసుకొనగోర లేదుకూడా

సంవత్సరాల తరబడి స్టాలిన్ మౌనం వహించారు ఎక్కడికీ వెళ్లేవారు కాదు ఎవరితోనూ మాట్లాడేవారు కాదు ఆయన మౌనం యాదృచ్ఛికం ఏమీ కాదు

యుద్ధంలో విధ్వంసమైపోయిన దేశ ఆర్థికవ్యవస్థ పునరుద్ధరణ సమస్యలను పట్టించుకోవడానికి బదులు, స్టాలిన్ భాషాశాస్త్రం గురించి శ్రద్ధ చూపారు ఇతరులుకూడా అలాగే చేయాలని పట్టుపట్టారు

జీవితానికి సంబంధించిన సమస్యల నెవరయినా చెప్తే, వారిని బెదిరింపుగా కదమాయించేవారు

కొంతమంది పార్టీ నాయకులు ఎలా ఆర్థిక సమస్యలను తెచ్చారో, వారిపై ఎటువంటి నిర్బంధ చర్యలు అమలు జరిగాయో ఈ మహాసభలో అ వ్రాదే విన్నారని సాట్యుకోవ్ అన్నారు.

సోవియట్ విదేశాంగ విధాన నిర్వహణ

సోవియట్ విదేశాంగ విధాన నిర్వహణను పార్టీ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్, పార్టీ కేంద్రకమిటీయే ప్రత్యక్షంగా సాగిస్తున్నారని, సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో నిన్న తన ప్రసంగంలో తెలిపారు (ఈ ప్రసంగ భాగాలను కూడా నిన్న ప్రచురించాము —సం)

సోవియట్ విదేశాంగ విధానాన్ని గ్రోమికో సోవియట్ రాకెట్లతో పోల్చారు వాటికి లాగానే దీనికి కూడా సుదూర లక్ష్యాలూ, సమీప లక్ష్యాలూ ఉన్నాయన్నారు

సోవియట్ విదేశాంగ విధానం, శాంతి శత్రువుల పాలిట మహాభయంకర ఆయుధం అని గ్రోమికో తెలిపారు

అంతర్జాతీయ రంగంలో బలాబలాలకు ఐక్యరాజ్యసమితి ఒక అద్దంలాంటిదన్నారు అయితే, అప్పుడప్పుడీ అద్దంలో వక్రబింబం కనబడుతూ ఉంటుందన్నారు.

ఆసియా - ఆఫ్రికా మహిళా ద్వితీయ మహాసభ

1962 లో ఆఫ్రికాలో

బొంబాయి, అక్టోబరు 2

1962వ సంవత్సరాంతంలో రాజకీయాలతో సంబంధంలేని పద్ధతుల్లో ఆసియా - ఆఫ్రికా దేశాల మహిళా ద్వితీయ మహాసభ జరపాలని ఇక్కడ జరిగిన ఆసియా - ఆఫ్రికా మహిళా మహాసభ నేడు నిర్ణయించింది

రెండవ మహాసభ సాధ్యమైనంత వరకు ఆఫ్రికాలో జరపాలని సమావేశం నిర్ణయించింది

మొదటి మహాసభ 1958లో కొలంబోలో జరిగింది

ఆకాశంలో అమెరికా సూదుల ప్రయోగంపై టిటోవ్ విమర్శ

మాస్కో, అక్టోబరు 26

అమెరికావారు మొన్న 21వ తేదీన భూగోళంచుట్టూ 35 కోట్ల రాగి సూదులను ఒక వలయంగా అమర్చే ఉపగ్రహాన్ని ప్రయోగించడాన్ని సోవియట్ ద్వితీయ రోదసి యాత్రికుడు టిటోవ్ నేడు తీవ్రంగా ఖండించారు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 22వ మహాసభలో ప్రసంగిస్తూ, టిటోవ్ ఈ ప్రయోగం గురించి ప్రస్తావించారు

అమెరికావారు ఇటువంటి చేష్టలు చేసినప్పటికీ, సోవియట్ తన రోదసి యాత్ర ప్రయోగాలను మానుకోదని టిటోవ్ నిశ్చితంగా తెలిపారు

కాంగ్రెస్ గుత్తాధికారం ప్రజల ప్రయోజనాలకు తీరని ఆటంకం

ఆపార్టీని ఓడించేందుకు కలిసిరావలసిందిగా ప్రజాస్వామిక పార్టీలన్నింటికీ మధ్యప్రదేశ్ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి

భోపాల్, అక్టోబరు 26

"ప్రజా ప్రయోజనాలకు కాంగ్రెసుపార్టీ గుత్తాధికారం పెద్ద అడ్డంకిగా తయారైంది ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేస్తున్నది అందువల్ల కాంగ్రెసును ఓడించేందుకు కమ్యూనిస్టుపార్టీతో ఎన్నికల అవగాహన సర్దుబాట్లు చేసుకొనవలసింది"గా ప్రజాస్వామిక పార్టీలన్నింటికీ మధ్యప్రదేశ్ కమ్యూనిస్టుసమితి నేడు విజ్ఞప్తి చేసింది

కమ్యూనిస్టు సమితి సమావేశం నేటికి మూడు రోజులుగా జరుగుతున్నది

మధ్యప్రదేశ్‌లో 60 శాసనసభ స్థానాలకు తన అభ్యర్థులను పోటీ పెట్టాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నేడు నిర్ణయించింది మొత్తం శాసనసభ స్థానాలు 288

36 లోక్ సభ స్థానాల్లో ఎనిమిదింటిలో పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలని సమితి నిర్ణయించింది

56 శాసనసభ స్థానాలకు, ఎనిమిది పార్లమెంటు స్థానాలకు అభ్యర్థుల జాబితాను నిర్ణయించింది తక్కిన శాసనసభ స్థానాలకుఅభ్యర్థుల నిర్ణయం తర్వాత జరుగుతుంది

నిర్ణయించిన అభ్యర్థుల్లో ప్రస్తుత కమ్యూనిస్టు సభ్యులుముగ్గురున్నారు ఇద్దరు మహిళా అభ్యర్థులు శాసనసభా స్థానాలకు పోటీచేస్తున్నారు పార్లమెంటుకు పోటీచేసేవారిలోకూడా ఒక మహిళ ఉన్నది

మంత్రులు వి వి ద్రావిడ్, సిద్ధిక్యాలపైన, ఉప మంత్రులు జగ్ మోహన్ దాస్, యస్ ఆర్ దీక్షిత్‌ల పైన అభ్యర్థులను పోటీ పెట్టాలని సమితి నిర్ణయించింది.

రానున్న ఎన్నికల్లో 'రాష్ట్రం'లో కాంగ్రెసు పార్టీని ఓడించేందుకు కమ్యూనిస్టుపార్టీతో ఎన్నికల అవగాహనకు, సర్దుబాటుకు రావలసిందిగా అన్ని ప్రజాస్వామ్య పార్టీలకు, ముఖ్యంగా సోషలిస్టుపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, రిపబ్లికన్ పార్టీలకు సమితి విజ్ఞప్తి చేసింది

కాంగ్రెసును ఓడించాలనే లక్ష్యాన్ని సాధించేందుకై న్యాయమైన, అవసరమైన సర్దుబాట్లు చేసుకోవడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగా ఉన్నదని సమితి స్పష్టంచేసింది

"దేశ ప్రజల ప్రయోజనాలు నెరవేరడానికి కాంగ్రెసుపార్టీ గుత్తాధికారం పెద్ద అడ్డంకిగా తయారైంది ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేస్తున్నది ఫలితంగా ప్రజల్లో నిరాశ, నిస్పృహలు వ్యాపించుతున్నాయి ఈ పరిస్థితిని జనసంఘం, హిందూమహాసభల్లాంటి మతతత్వ, అభివృద్ధి నిరోధకపార్టీలు దుర్వినియోగపరచుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి.

ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని ఈ పార్టీలు తప్పుదారిన పట్టిస్తున్నాయి కాంగ్రెసు పార్టీకి ఈ పార్టీలు ప్రజాప్రయోజనాల దృష్ట్యా ప్రత్యామ్నాయ శక్తులు కాజాలవు ప్రజల హక్కుల రక్షణకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈ పార్టీలు ప్రమాదకరమైనవి"

సోవియట్ చలన చిత్రాలు

(1వ పేజీ 8వ కాలం తరువాయి)

యుద్ధంలో వారు పొందిన కష్టాలను, చూపిన ధైర్యసాహసాలను, చివరకు అంతరిక్షయాత్ర వరకు ఈ చిత్రాల్లో మనం చూడవచ్చు ఇవి సోవియట్ ప్రజలను అర్థం చేసుకోవటానికి ఎంతగానో ఉపయోగపడ్తాయి

"మానవత, ప్రేమ, వాస్తవికత ఉన్న రచనలూ, చిత్రాలూ శాశ్వతంగా నిలుస్తాయి వీటిని తమ రచనల్లో ప్రతిబింబించజేసినట్టే టాల్‌స్టాయ్, టాగూర్, గురజాడ వంటి మహామహులు నేటికీ మనకు చిరస్మరణీయులుగా ఉన్నారు ప్రముఖ చలన చిత్ర నిర్మాత చార్లీ ఛాప్లిన్ తన చిత్రాలలో వాస్తవికతను చిత్రించబట్టే ఆయన చిత్రాలు శాశ్వతంగా ఉన్నాయి

"మన చలనచిత్రరంగం స్వాతంత్ర్య దినాల్లో ఎంతో రాణింపుకు వచ్చింది ముఖ్యంగా సాంఘిక పరిణామాన్ని చిత్రించటంలో ముందుంది కాని ఈ నడుమ కాలంలో వినోదం కోసరం అనే ధోరణితో స్టంటుచిత్రాలు ఎక్కువగా వస్తున్నాయి భవిష్యత్తుకు బాట చూపించలేకపోతున్నాయి

"నేడు మనం సోషలిస్టు యుగంలో ఉన్నాం దానిని చేరుకోవటానికి మన బాటను నిర్ణయించుకోవాలి అందుకు తోడ్పడేవిగా మన చిత్రాలు ఉండాలి అందుకు స్పష్టమైన నిర్దిష్టమైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలి అది లేకపోబట్టే మన చలనచిత్రరంగంలో స్తబ్ధత ఏర్పడింది

"మారణాయుధాల పోటీవలన ప్రపంచం సర్వనాశనం అయ్యే ప్రమాదంవుంది అయితే ఈ మారణాయుధాలను నిషేధించకుండా, వీటిని చూపి ఇతరులను లొంగదీసుకోవాలని ఎవరు ప్రయత్నం చేస్తున్నారో మనం అర్థం చేసుకోవాలి మొత్తం మారణాయుధాల్ని నాశనం చేయటానికి అంతా పూనుకునేటట్లు మనం ఆందోళన చేయాలి

"ప్రపంచంలో శాంతియుంటేనే మన విజ్ఞానం అభివృద్ధి చెందుతుంది దీద్వారా ప్రకృతి మీద విజయం సాధించటానికి, చంద్రలోక యాత్ర జయప్రదం కావటానికి వీలవుతుంది ఈ ఉత్సవాలు జయప్రదం కావాలని కోరుతున్నాను అని శ్రీ హనుమంతరావుగారుతమప్రసంగం ముగించారు

తర్వాత సోవియట్ రాయబార కార్యాలయం ప్రథమ కార్యదర్శి శ్రీ గ్రోపోవ్ తన సందేశం యిస్తూ యిలా చెప్పారు

"ఈ ఉత్సవములో పాల్గొన్న వారందరికి విజయవాడ పౌరులందరికి అన్నివిధాల విజయాలు కలుగాలనీ, అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందాలనీ హృదయపూర్వకంగా కోరుతున్నాను

"ఈ రకంగా ఉత్సవాలు ఏర్పాటు చేయటంవలన మన ప్రజలు సంస్కృతిని, కళను, శాస్త్రజ్ఞానాన్ని, సాంకేతిక విషయాలను ఒకరికొకరు మరొకరు తెల్సుకోవటానికి తోడ్పడుతాయి మన ప్రజలమధ్య సాంస్కృతిక సంబంధాలను, ఆర్థిక సంబంధాలను బలపర్చటమే కాకుండా, ఉభయుల ఆశయమైన ప్రపంచ శాంతి స్థాపనకు కూడా మన రెండు దేశాలను మరింత దగ్గరకు తీసుకువస్తాయి

"సోవియట్ చలనచిత్ర పరిశ్రమ 1919లో ప్రారంభించబడింది జాతీయంగా ప్రారంభించడంవలన అన్నింటిలోనూ వెనుకబడి ఉన్నాం కాని ఈ నలభై సంవత్సరాలలో ఉరకలువేస్తూ, మా చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందింది ఎంతో ముందు ఉంది

"మా దేశం 26 పట్టణాలలో 84 స్టుడియోలు వున్నాయి సంవత్సరానికి 800 చిత్రాలను నిర్మిస్తున్నారు ప్రతి జాతీయ రిపబ్లిక్‌కు కూడా ఒక స్టుడియో వుంది దేశంమొత్తంమీద లక్ష సినిమా హాలులున్నాయి ఇంత వరకు వెయ్యి కథా చిత్రాలు, 2,500 డాక్యుమెంటరీ, శాస్త్రీయ చిత్రాలు ఉన్నాయి 1960 నాటికి లక్ష ప్రొజెక్టర్లు ఉన్నాయి 1962 చివరకు 1181120 వేల ప్రొజెక్టర్లకు పెరుగుతాయి

"శాస్త్రీయ చిత్రాలను తయారు చేయటానికి ఎక్కువశ్రద్ధ తీసుకోబడుతోంది వీటితో బాటు మా దేశంలో జరుగుతున్న బ్రహ్మాండమైన సాంకేతికాభివృద్ధి ప్రజల జీవన విధానంలో వస్తున్న మార్పులు, అన్నిరంగాలలోను సాధిస్తున్న అభివృద్ధి చిత్రించటం జరుగుతోంది వీటితోబాటు బాలలచిత్రాలు కూడా తయారు చేస్తున్నాం గత సంవత్సరం 20కి తక్కువ లేకుండా బాలల చిత్రాలు తయారయ్యాయి. ఈ సంవత్సరంలో 80 వరకూ తయారు చేయాలనుకొంటున్నాం

"సోవియట్ చిత్ర నిర్మాతలు, చైనా, ఫ్రాన్స్, ఇండియా, ఫిన్లండ్, జెకొస్లోవేకియా, ఆల్బేనియా, బల్గేరియా మొదలైన దేశాల చిత్ర నిర్మాతలతో కలసి చిత్రాలను తయారు చేస్తున్నారు దీనివలన వివిధ దేశాలమధ్య స్నేహం అభివృద్ధి చెందుతుంది ఈ విధంగా తయారైన చిత్రాలలో "పరదేశి" ప్రముఖ చిత్రాలలో-ఒకటి.

"సోవియట్ చలన చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలకు చిహ్నం, అంతర్జాతీయ పోటీలలో 215 బహుమతులను, డిప్లొమాలను పొందటమే

"సోవియట్ చిత్రోత్సవం ఒకరి దొకరు అర్థం చేసుకోవటానికి, ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ఇంకా దృఢతరం కావడానికి, తద్వారా ప్రపంచశాంతిని బలపర్చటానికి ఉపయోగపడతాయని ఆశిస్తున్నాను" అని తమ సందేశాన్ని చెప్పి శ్రీ పోపోవ్ అణుపరీక్షల పునః ప్రారంభాన్ని గురించి సోవియట్ ప్రభుత్వ విధానాన్ని తెలియజేశారు

సోవియట్ దేశం మొట్ట మొదటగా అణుపరీక్షలను ఆపి వేసిందనీ, కాని పశ్చిమ రాజ్యాలు ఫ్రాన్సు ద్వారా అడ్డు పెట్టుకొని అణుపరీక్షలు చేస్తూ ఉన్నాయనీ తెలియజేశారు

ఆత్మరక్షణ కోసరం, తప్పని బాధాకరంగా ఉన్నప్పటికీ, అణుపరీక్షలను తిరిగి ప్రారంభించ వలసివచ్చిందనీ, సంపూర్ణ, సమగ్ర నిరాయుధీకరణకు తమప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు శాంతిని తాము కోరుతున్నామని వివరించారు.

శ్రీ కె వి యస్ ప్రసాద్‌గారి అభినందనలతో సభ ముగిసింది

తర్వాత అతిథులకు "నే షై ఓట్" చిత్రాన్ని చూపించారు

రాష్ట్ర మున్సిపల్ హెల్తు అసిస్టెంట్లు సమావేశం

29 న విజయవాడలో

విజయవాడ, అక్టోబరు 26

రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో పనిచేసే హెల్తు అసిస్టెంట్లు (జనన మరణాల రిజిస్ట్రార్లు, వాక్సినేటర్లు) సమావేశం ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు మునిసిపల్ ఆఫీసు సమీపంలో జరుగుతుందని కన్వీనర్ శ్రీ యస్ జగన్నాథరావు గారు తెలియజేస్తున్నారు

ఇటీవల మతకల్లోలాల సందర్భంలో ఉత్తరప్రదేశ్‌లోని దాండాస్‌లో విధించిన కర్ఫ్యూ పూర్తిగా ఎత్తివేయబడింది.

"అమ్మకంపన్ను సవరణచట్టం వాయిదా వేయాలి"

విజయవాడ సభలో శ్రీ సుందరయ్యా విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 26

"అమ్మకం పన్ను సలహా సంఘాన్ని సమావేశపరచి, ఈ చట్టంపై వారి అభిప్రాయాలను తీసుకొనేవరకు కొత్త అమ్మకం పన్ను సవరణ చట్టాన్ని వాయిదా వేయాలి" అని ఆంధ్ర శాసన సభా ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు నేటి సాయంత్రం ఇచ్చట జరిగిన ఎద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు

అమ్మకంపన్ను సవరణచట్టానికి నిరసనగా నేడుజరిగిన హర్తాళ్ సందర్భములో విజయవాడ వర్తకుల సంఘముయొక్క ఆధ్వర్యాన ఈబహిరంగసభ కొత్తపేటలోని హిందూ హైస్కూలు ఆవరణలో జరిగింది

ఈసభకు శ్రీ గుడివాడ రామారావు గారు అధ్యక్షత వహించారు

అమ్మకంపన్ను సవరణచట్టం వలన వర్తకులకు కలిగే యిబ్బందులను గురించి, చట్టంలోని లోపాలను గురించి శ్రీయుతులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, తాళ్ళూరి గురుమూర్తి, సుంకర సత్యనారాయణ, జూపూడి యజ్ఞనారాయణ, కె సూర్యప్రకాశరావు, కొప్పురావూరి సత్యనారాయణ, కె ఎస్ ఆర్ ఆంజనేయులుగార్లు ప్రసంగించారు

అమ్మకంపన్ను సవరణ చట్టాన్ని అమలు జరపడం వాయిదా వేయాలనీ, పన్ను మదింపు పునఃపరిశీలనను నాల్గు సంవత్సరాలనుండి ఆరు సంవత్సరాలకు పొడిగించటం అక్రమమనీ తీర్మానాలు ఆమోదించారు చట్టంవలనకలిగే ఇబ్బందులను గురించి మరొకతీర్మానంచేశారు

బియ్యం వర్తకసంఘ కార్యదర్శి శ్రీ పెరుమాళ్ళ వెంకటేశ్వర్లుగారు అతిథులకు, సభికులకు స్వాగతంచెప్పి, సభను ఎందుకు ఏర్పాటు చేసిందీ వివరించారు

శ్రీ సుందరయ్యగారు తమ ప్రసంగంలో యిలా చెప్పారు

"అమ్మకంపన్ను చట్టానికి 1959లో సవరణ తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నించినప్పుడు, ఉద్యోగుల చేతుల్లో ఎక్కువ అధికారాలు పెట్టటంవలన వారు వర్తకులపై ఒత్తిడి ఎక్కువ చేయటానికి వీలు కలుగుతుందనీ, దీనివలన వర్తకులకు యిబ్బందులు కల్గుతాయనీ అమ్మకంపన్ను సలహా సంఘంలో ప్రతిపక్ష నాయకునిగా, కమ్యూనిస్టుపార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకించాను ఆనాడు మేము సూచించిన సూచనలను ప్రభుత్వం ఆమోదించింది కాని ఈ సవరణచట్టం ఆనాడు సలహాసంఘంలో ఆమోదించిన సూచనలను అనుసరించి తెచ్చిన చట్టంకాదు సలహాసంఘ సూచనల ప్రకారం ఈ సవరణ చట్టం తెచ్చామని చెప్పటం అక్రమం

"లోగడ చట్టంలో పన్ను మదింపు పునఃపరిశీలనకు నాలుగు సంవత్సరాల వెనుక లెక్కలు చూడాలని ఉంది దానికికూడా ఆనాడు సలహాసంఘంలో మేము అంగీకరించలేదు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు అంగీకరించింది కాని కొత్త చట్టంలో ఆరు సంవత్సరాల లెక్కలు చూడాలని ఉంది

చట్టంశాసనసభ ఆమోదంపొందిన తరువాతకాలానికే దాన్ని వర్తింపచేయాలి కాని వెనుకటికాలానికి వర్తింపచేయరాదని మేముకోరాము కాని ఆనాడు ప్రభుత్వం అందుకు అంగీకరించ లేదు ప్రభుత్వవైఖరిని మేముఅంగీకరించలేదు ప్రతిపక్షం అంగీకరించిందని చెప్పడం సరికాదు

"అదేవిధంగా ఒకమాసంలో లెక్కలు తప్పుగా వున్నాయని చెప్పి సంవత్సరం మొత్తానికి ఆలెక్క ప్రకారం పన్ను విధించటానికి పూనుకోవటం అన్యాయమనిచెప్పాం వర్తకప్రతినిధులు కూడా ఈ పద్ధతిని వ్యతిరేకించారు ప్రభుత్వం ఆలోచిస్తామని చెప్పింది

"అమ్మకం పన్ను చట్టాన్ని 1936 సంవత్సరంలో మొదటగా తెచ్చినప్పుడు పదివేల రూపాయలలోపు వ్యాపారంచేసేవారిపై ఈ పన్ను వేయకూడదని ఉంది కాని నేడు ధరలు పెరిగిన దృష్ట్యా దీనిని యాభై వేల రూపాయలకు పెంచాలని కోరాం [illegible] వ్యాపారంతో సంబంధం [illegible] చెక్ పోస్టుల దగ్గర పన్ను [illegible]టానికి కూడా మేమూ, వర్తక ప్రతినిధులూ ఉభయులమూ వ్యతిరేకించాం ఉద్యోగులు, వర్తకుల మధ్య పన్ను మదింపు విషయంలో రాజీ కుదిరిన తరువాత, తిరిగి అప్పీలుచేసుకొనే హక్కు లోగడ చట్టంలో వర్తకులకు వుంది కాని ఈ సవరణ చట్టంలో ఆ హక్కును తొలగించారు ఇది అన్యాయమని వ్యతిరేకించాం ఆనాడు మేం సూచించిన అనేక సవరణలను ప్రభుత్వం అంగీకరించింది కానిఇప్పుడు తెచ్చిన సవరణచట్టం ప్రతిపక్షం సూచించిన సవరణలననుసరించి తెచ్చింది కాదు

అందువలన అమ్మకంపన్ను సలహా సంఘాన్ని సమావేశపరచి, ఈసవరణచట్టంపై వారి అభిప్రాయాలను, సూచనలను తెలుసుకొనే వరకు ఈ చట్టాన్ని అమలుజరపకుండా వాయిదా వేయాలని కోరుతున్నాను

వర్తకులను దొంగలుగా చూడరాదు

"వర్తకులంతా పన్ను ఎగవేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారని అనుకోవటం మంచిదికాదు వారిని దొంగలుగా చూడటం కూడా మంచిదికాదు అమ్మకం పన్ను వసూళ్ళ విషయంలో వర్తక సంఘాలను గుర్తించి వారి సహాయం తీసుకోవాలి అంతేగాని, ఉద్యోగులకు ఎక్కువ అధికారాలు యివ్వటం వలన సమస్యపరిష్కారం కాదు

"శాసనసభలో ఈ చట్టం పునరాలోచనకు వచ్చేటట్లుప్రయత్నిస్తామని హామీ యిస్తున్నా"నని తమ ప్రసంగం ముగించారు

తర్వాత కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సుంకర సత్యనారాయణ గారు ప్రసంగిస్తూ, ప్రభుత్వ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా వర్తకులు నిరసన తెలియజేసినందుకు అభినందనలు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పెత్తనం క్రింద అన్ని స్వతంత్ర వృత్తులవారు నలిగిపోతున్నారని, అందరి మనుగడకూ ప్రమాదం ఏర్పడిందనీ, స్వతంత్ర వృత్తులు గల వారందరూ ఐక్యమై ఈ నిరంకుశ పెత్తనాన్ని తొలగించడానికి పూనుకోవాలనీ కోరారు

ఈ చట్టంద్వారాఉద్యోగులపెత్తనం ఎక్కువౌతుందనీ, తమ పార్టీకి లొంగి ఉంటారనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టం తెస్తున్నదన్నారు

తమ తమ వృత్తుల్ని స్వేచ్ఛగా సాగించుకోవటానికి వారు తమ తమ ప్రతినిధుల్ని ఎక్కువమందిని పంపించాలని కోరుతూ తమ ప్రసంగం ముగించారు

అవినీతికి ప్రోత్సాహం

తర్వాత వర్తకప్రముఖులు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావుగారు ప్రసంగిస్తూ, శాసన సభ్యుడు ఎన్నికలలో అయ్యేవలకంటే ఎక్కువ ఖర్చు పెట్టకూడదని చట్టంఉన్నా, ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టిన వారే యిలాంటి చట్టాలు ప్యాసుచేయిస్తున్నారన్నారు అవినీతికి ప్రోత్సాహం యిస్తున్నారనీ, పైగా వర్తకులు దొంగలని నిందిస్తున్నారనీ విమర్శించారు

వర్తకులంతా తమ సంఘాన్ని బలపర్చుకొని ఈ సవరణచట్టాన్ని ఉపసంహరించుకొనే వరకు ఆందోళన చేయాలనీ, లేకపోతే ప్రభుత్వానికి సహకారం యివ్వకూడదనీ చెప్పారు

ఆంధ్రప్రదేశ్ జనసంఘ అధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణగారు ప్రసంగిస్తూ, అమ్మకం పన్ను ద్వారా ఎక్కువ ఆదాయం రావాలనిఆశపడితే, అది మంచిది కాదన్నారు వర్తకులతో సంప్రదించకుండా హడావిడిగా ఈ చట్టం తేవాల్సినఅవసరం ఏమొచ్చిందో అర్థం కావటం లేదన్నారు

ఈ చట్టం వలన ఒక్క వర్తకులే కాకుండా ప్రజలందరూ యిబ్బంది పడతారన్నారు

ప్రభుత్వం ఈ చట్టాలను లోపభూయిష్టంగా తయారు చేస్తోందనీ, కోర్టులనుండి తప్పుకోవటానికి సివిల్ కోర్టులకు అధికారం లేకుండా చేస్తోందనీ విమర్శించారు

పట్టణ వర్తక ప్రముఖులు శ్రీ కొప్పురావూరి సత్యనారాయణగారు ప్రసంగిస్తూ, దేశంలో పద్దెనిమిది కుటుంబాల క్రింద యాభైఎనిమిది శాతం సంపద ఉందని లెక్కలు తెలియజేస్తున్నాయనీ, వారిమీద ఏమిపన్నులు వేస్తున్నారనీ ప్రశ్నించారు ప్రభుత్వం బాండులు కొన్నవారిపై ఆదాయం పన్ను ఉండదని ప్రభుత్వం చెప్పటం అవినీతిని ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నించారు

కాంగ్రెస్‌కు డబ్బుయివ్వరాదు

వర్తకులకు ఈ ప్రభుత్వం చేసిన అన్యాయానికి బదులు తీర్చుకోవాలనీ, ప్రార్థనలవలన ప్రభుత్వం లొంగదనీ, రాబోయే ఎన్నికలలో వర్తకులు, ఈ చట్టాన్ని తయారు చేసినవారికి ధన సహాయం,ఓటుయివ్వకూడదనీ, అప్పుడే వారికి గుణపాఠం నేర్పగలమనీ, చట్టాన్ని మార్చగలమనీ అన్నారు

కానీలేకుండా వచ్చిన శాసనసభ్యులు లక్షలు సంపాదించారనీ, ప్రజలముఖం చూడలేక వచ్చేఎన్నికలలోతమభార్యలను పోటీకి నిలబెడుతున్నారనీ, వర్తకులను మాత్రం దొంగలని నిందిస్తున్నారనీ చెప్పారు

గుంటూరుజిల్లా అఖిలవర్తక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ తాళ్ళూరి గురుమూర్తిగారు ప్రసంగిస్తూ, అందరిమీద పన్నులు పెరిగి పోతున్నాయనీ, అందువలన కార్మికులు, కర్షకులు, వర్తకులు అంతా ఐక్యంగా నిలబడి ఆందోళన చేయాలనీ కోరారు

అమ్మకంపన్ను చట్టం విషయంలో శ్రీ సుందరయ్యగారు సలహాసంఘంలో గట్టిగా పోరాడినందుకు అభినందనలు తెలియజేశారు

చిన్న వర్తకులు బాధపడకుండా ఉండాలంటే సింగిల్ పాయింట్ పన్ను పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు

అమ్మకంపన్ను చట్టం వలన వర్తకులు పడుతున్న యిబ్బందులను గురించి శ్రీయుతులు కె సూర్యప్రకాశరావు, కె యస్ ఆర్ ఆంజనేయులుగార్లు ప్రసంగించారు

అమ్మకం పన్ను సవరణ చట్టానికి తమ నిరసన తెలియజేస్తూ కార్యదర్శి ప్రవేశపెట్టిన తీర్మానాలను సభవారు ఆమోదించారు

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది

రైస్ మిల్లర్ల అసోసియేషన్ కార్యాలయావరణలో జరిగిన సభకు విజయవాడ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ బి వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు

నగరంలోని పన్నెండు వ్యాపార సంస్థల ఆధ్వర్యం క్రింద ఈ సభ ఏర్పాటు చేయబడింది

శ్రీయుతులు చెరుకూరి అంజయ్య, పి వి సుబ్బారావు, వై కృష్ణశాస్త్రి, చింతా సర్వారావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు గార్లు ప్రసంగించారు

శ్రీ ఎ యస్ ఆంజనేయులుగారు అభివందనలు తెలియజేశారు

రష్యా వైఖరిలో మార్పులేదు

(1 వ పేజీ 8వ కాలంతరువాయి)

వహించిన అల్బేనియా ప్రతినిధి రూలింగులను పలువురు తీవ్రంగా ఖండించారు చివరకు 51-20 ఓట్లతో, ఈ తీర్మానాన్ని ముందు చర్చకు తీసుకోడానికి నిర్ణయం జరిగింది 22 మంది ఓటింగులో పాల్గొనలేదు ఏడుదేశాల తీర్మానంకూడా 75-10ఓట్లతో నెగ్గింది ఒకరు వోటింగులో పాల్గొనలేదు 15 మంది హాజరుకాలేదు

భారత ప్రతినిధి తీవ్ర ఆక్షేపణ

మొదట జరిగిన నిర్ణయాలను అతిక్రమించి, ఈఏడు దేశాల ప్రతిపాదలకు ప్రథమస్థానాన్ని ఇవ్వడాన్నీ, ఈసందర్భంలో అనుసరించిన వ్యవహార సరళినీ భారత ప్రతినిధి చక్రవర్తి తీవ్రంగా ఖండించారు

తొమ్మిది ఆసియా ఆఫ్రికా దేశాల తీర్మానం

ఐరాసు, అక్టోబరు 25

యుద్ధావసరాలకు అణు, హైడ్రోజన్ ఆయుధాలనుఉపయోగించడాన్ని నిషేధించడం విషయమై ఐరాస ప్రత్యేక మహాసభకు పాలని తొమ్మిది ఆసియా-ఆఫ్రికా దేశాల ప్రతినిధులు నేడొక ప్రతిపాదనను ఐరాసు సర్వసభ్య మహాసభకు సమర్పించాయి

సింహళ్, ఇథియోపియా, ఘానా, లిబియా, నైగీరియా, సోమాలియా, సూడాన్, ట్యునీషియా, ఇండోనీషియా దేశాలు కలిసి ఈ ప్రతిపాదన చేశాయి

అణ్వస్త్రాలతో జరిపేయుద్ధం శత్రువు మీద మాత్రమే కాక, మానవజాతి అంతటిమీదా జరిపేయుద్ధం అవుతుందని, ఈతీర్మానంలో అన్నారు ఆ ఆయుధాలను ఉపయోగించడం ఐరాస ప్రణాళికకు విరుద్ధమూ, మానవజాతి పట్లా నాగరికతపట్లా అపచారమని అన్నారు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

ప్రధాని నెహ్రూ కలకత్తాకు నవంబరు ఒకటవ తేదీన వచ్చి ఒకరోజుండి నవంబరు 2 న తిరిగి ఢిల్లీకి వెళతారు



సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ కాంగ్రెసు జరుగుతున్న భవనం ఇది ఇటీవలనే నిర్మించబడ్డది

ఆంధ్రావని అంతటా వర్తకుల హర్తాళ్

విజయవాడ, అక్టోబరు 26

ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను సవరణ చట్టానికి నిరసనగా వివిధ పట్టణాలలో నేడు హర్తాళ్ జరిగింది

రాష్ట్రఅమ్మకం పన్ను సవరణచట్టానికి నిరసనగా విశాఖపట్నం వ్యాపారస్తులందరు నేడుసంపూర్ణంగాహర్తాళ్ చేశారు స్థానిక వర్తకసంఘం, జిల్లా మందుల వర్తకసంఘం, బట్టలవర్తక సంఘం, కాఫీ హోటళ్ల సంఘం, సింధి సంఘం, లాడ్జింగ్స్ అసోసియేషన్, పుస్తక విక్రేతల సంఘం, ముద్రాపకుల, బైండర్ల సంఘం, ఈహర్తాళ్ జయప్రదం కావడానికి కృషిచేశాయి

విజయనగరం

రాష్ట్ర వాణిజ్యమండలి పిలుపు నందుకొని విజయనగరం వ్యాపారులంతా, అమ్మకంపన్ను సవరణ చట్టానికి నిరసనగా నేడు సంపూర్ణంగా హర్తాళ్ చేశారు చిన్నదుకాణాలు కూడ హర్తాళ్ లో పాల్గొన్నాయి

ఏలూరు

పశ్చిమ గోదావరి వాణిజ్యమండలి అధ్వర్యాన ఏలూరు వర్తకులంతా నేడు హర్తాళ్ జరిపారు తరువాత వర్తకులు పట్టణంలో ఊరేగింపు, సభ జరిపారు ప్రభుత్వం రాష్ట్ర అమ్మకంపన్ను సవరణచట్టాన్ని నిరసిస్తూ పలువురు ఉపన్యసించారు

అనంతపురంలో రెండురోజులు హర్తాళ్

రాష్ట్ర వాణిజ్యమండలి నిర్ణయం ప్రకారం అనంతపురంలో వర్తకులు, హోటల్, ఫ్యాక్టరీల యజమానులు హర్తాళ్ జరిపారు పట్టణముఖ్యవీధుల్లో వర్తకులంతా ఊరేగింపు జరిపారు రేపు కూడాహర్తాళ్ కొనసాగించాలనిఅనంతపురం వర్తకసంఘం పిలుపు ఇచ్చింది అయితే హోటళ్ళు మాత్రం రేపటి హర్తాళ్ లో పాల్గొన అవసరం లేదని నిర్ణయించారు

అనకాపల్లి

అనకాపల్లి వర్తకులంతా నేడు సంపూర్ణగా హర్తాళ్ జరిపారు కొట్లూ, కాఫీ హోటళ్ళూ, పళ్ళ, కూరగాయల అంగళ్లూ, సోడాకొట్లూ, కిళ్లీ దుకాణాలూ, అన్నీ హర్తాళ్ లో పాల్గొన్నందు వల్ల పట్టణ జీవితం స్తంభించిపోయింది పెద్ద వర్తకులు, చిల్లర దుకాణముల వారికి సానుభూతిగా వేలాది ప్రజలు నేడు పెద్ద ఊరేగింపు జరిపారు

వర్తకుల యిబ్బందులను తెలియజేసే అట్టలతో కమర్షియల్ టాక్స్ఆఫీసు ముందు ప్రదర్శనలు జరిపారు

ఆ తరువాత లింగమూర్తి హాలులో బహిరంగసభ జరిగింది రాష్ట్రఅమ్మకం పన్ను సవరణచట్టాన్ని నిరసిస్తూ పలువురు మాట్లాడారు వ్యాపారస్తులను అవమానపరిచే ఈ చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సభలో తీర్మానం చేశారు

సత్తెనపల్లి

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య సంఘంవారి పిలుపునందుకొని సత్తెనపల్లి వర్తకులంతా నేడు తమ దుకాణాలను బంద్ చేశారు హర్తాళ్ వల్ల పట్టణంలో వ్యాపారం స్తంభించిపోయింది

గన్నవరం

కృష్ణాజిల్లా గన్నవరంలో అమ్మకం పన్ను సవరణ చట్టమునకు అసమ్మతిగా రైసు మిల్లు, కాఫీ హోటళ్లు, బట్టలకొట్లు,కిరాణాకొట్లు, కిళ్లీకొట్లు, కూరగాయలకొట్లు, మాంసంవర్తకులు, మందుషాపులు, సైకిలుషాపులు - అన్ని వ్యాపారములవారూ ఈరోజు పూర్తిగా హర్తాళ్ జరిపారు

సాయంత్రం పై వ్యాపారస్తులందరూ శ్రీ చక్కా సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై వర్తకులకు ఇబ్బంది కలిగించే అమ్మకంపన్ను సవరణచట్టాన్ని రద్దు చేయాలని తీర్మానంచేశారు సభలో సహకారబ్యాంకు అధ్యక్షుడు శ్రీ వెలివెల సీతారామయ్య, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాట్రగడ్డ పెద వెంకట్రాయుడు, కెంపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నందూరు సీతాపతి ప్రసంగించారు

కాకినాడ

కాకినాడలో కిళ్లీదుకాణాలు, చేనేత సహకార దుకాణాలు, కాఫీ హోటళ్లు, తప్ప తక్కిన కొట్లన్నీ నేడు మూసి వేశారు

భీమవరం

భీమవరంలో పూర్తిహర్తాళ్ జరిగింది కిళ్లీ, కాఫీహోటళ్ళు కూడా మూసివేశారు ఈ సందర్భంలో పెద్ద ఊరేగింపు జరిగింది శ్రీ బొండాడ బంగారరాజు అధ్యక్షతన జరిగినసభలో అమ్మకంపన్ను సవరణచట్టానికి నిరసన తెలియజేస్తూ తీర్మానించారు

కర్నూలు

కర్నూలులో హోటళ్లతోసహా అన్ని దుకాణాలు మూసివేశారు. తరువాత జరిగినసభలో అమ్మకం పన్ను సవరణ చట్టంలోని కొన్నినిబంధనలనుఖండిస్తూ తీర్మానం చేశారు

పొద్దుటూరు

అమ్మకంపన్ను సవరణ చట్టానికి నిరసనగా పొద్దుటూరులోని అన్ని వ్యాపార సంస్థలు హర్తాళ్ జరిపారు తరువాత ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీ ఎలిశెట్టి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ప్రభుత్వం వ్యాపారులపట్ల అవలంబిస్తున్న వైఖరిని విమర్శిస్తూ పలువురు ప్రసంగించారు

ఒంగోలు

ఒంగోలులో కాఫీహోటళ్ళు, కిళ్లీ దుకాణాలతోసహా కొట్లన్నీ నేడు బంద్ చేశారు

గుడివాడ

గుడివాడలో హర్తాళ్ నూటికి నూరుపాళ్ళు విజయవంతంగా జరిపారు పట్టణంలో ఒక్క దుకాణం కూడ తెరవలేదు

ఆముదాలవలస

ఆముదాలవలస వర్తకులు, మిల్లు యజమానులు నేడు పూర్తి హర్తాళ్ జరిపారు

నరసరావుపేట

గుంటూరుజిల్లా నరసరావుపేటలో వర్తకులందరూ సంపూర్ణంగా హర్తాళ్ చేశారు ఇంచుమించు పట్టణంలోని కొట్లన్నీ మూతపడ్డాయి సాయంత్రం స్థానిక వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ బత్తుల వెంకటశేషయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ సి ఆంజనేయులు, నేలబరువు వెంకటేశ్వర్లు మొదలగువారు ప్రభుత్వం వర్తకులపట్ల అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు

చీరాల

చీరాలలో వర్తకులంతా సంపూర్ణంగా హర్తాళ్ చేశారు సాయంత్రం జరిగిన సభకు శ్రీ గ్రంధి చెంచయ్య అధ్యక్షత వహించారు అమ్మకం పన్ను సవరణ చట్టాన్ని విమర్శిస్తూ శ్రీయుతులు తాడికొండ రామయ్య, సిద్దా రమణరావు, సయ్యద్ మస్తాన్, కోట రాములు, కె కోటయ్య ప్రసంగించారు

[illegible] స్వర్ణ, ఈపూరుపాలెంలలో కూడా [illegible] జరిగింది

విజయవాడ ముఠా కార్మికుల సంఘీభావం

విజయవాడ, అక్టోబరు 26

అమ్మకంపన్ను సవరణ బిల్లుకు వ్యతిరేకంగా వర్తకులు జరుపుతున్న ఆందోళనతో సంఘీభావం ప్రదర్శించుతూ ఇవాళ ఉదయం శ్రీ సంపర తాతాబ్బాయి లారీ ఆఫీసులో ముఠా కార్మికసంఘ సమావేశంజరిగింది ఇలిపిల్లి సోములుగారు అధ్యక్షత వహించారు అమ్మకంపన్ను సవరణ బిల్లుకు అసమ్మతి తెలియజేస్తూ శ్రీయుతులు పడాల దాలప్ప, రామచంద్రరాజు గార్లు మాట్లాడారు అమ్మకంపన్ను సవరణ చట్టాన్ని ఖండించుతూ సభలో ఒక తీర్మానం చేశారు తర్వాత 500 మంది ముఠా కార్మికులు అసమ్మతి ప్రదర్శన చేస్తూ ఊరేగారు

సాలూరులో

సాలూరు, అక్టోబరు 26

ప్రదేశ్ అమ్మకంపన్ను సవరణచట్టానికి నిరసనగా నేడు శ్రీకాకుళంజిల్లాలోని సాలూరు పట్టణంలో ఉదయం నుండి సాయంత్రం వరకూ అన్నిరకాల వర్తకులు సంపూర్ణ హర్తాళ్ జరిపారు

కాఫీహోటళ్లుకూడా మూసివేశారు మొత్తం వ్యాపార వర్గాలు, మిల్లర్లు ఉదయం పురవీధులగుండా ఊరేగింపు జరిపారు సాయంత్రం బహిరంగసభ జరిగింది. (వి వి)

మాంసం దుకాణాదార్ల హర్తాళ్

విజయవాడ, అక్టోబరు 27

ప్రభుత్వ అమ్మకంపన్ను సవరణ చట్టానికి నిరసనతెలుపుతూ ఆంధ్రప్రదేశ్ వర్తక సంఘములతో ఏకీభవించుచూ నిన్న మాంసం దుకాణాదార్ల సంఘం మర్చంట్సు అసోసియేషన్ వారుకూడా అన్నిదుకాణములు మూసివేసి హర్తాళ్ చేశారు

కాని ఈ రోజున మాంసం దుకాణాదార్లలో కొందరికి సేల్సుటాక్సు నోటీసులు ప్రభుత్వంవారు జారీ చేసినారు కాని సేల్సుటాక్సును గురించి అప్పీలు చేసుకొనుటకుగూడా వీలులేదని ప్రభుత్వపుసవరణలో నిర్ణయించినది

గనుక దుకాణాదార్ల సంఘ కార్యనిర్వాహకవర్గంసమావేశమై నోటీసులకు నిరసనగా ఈ రోజు కూడా హర్తాళ్ చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించినది

తెల్లప్రోలు సీతారామపురంలో

తెల్లప్రోలు సీతారామపురం మర్చంట్సు అసోసియేషన్‌వారు ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను సవరణ చట్టం 26వ తేదీన వ్యతిరేకిస్తూ పూర్తిగా హర్తాళ్ జరిపి సమావేశమై సదరు చట్టమును సవరించవలసినదిగా గవర్నమెంటువార్ని కోరుచూ ఏకగ్రీవంగా తీర్మానించారు

మంగళగిరిలో సంపూర్ణ హర్తాళ్

మంగళగిరి, అక్టోబరు 26

ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను సవరణ చట్టానికి నిరసనగా ఈ రోజు

(మిగతా 8 వ కాలంలో)

సోవియట్ చిత్ర ప్రదర్శనశాల విజయవాడలో 28 వ తేదీనుండి

విజయవాడ, అక్టోబరు 26

"భారతీయ ప్రజల సంస్కృతిలో సోవియట్ ప్రజల ఆసక్తి"ని తెలియజేసే సోవియట్ చిత్రప్రదర్శనశాలను ఇక్కడ గాంధీనగర్ రైసుమిల్లర్ల అసోసియేషన్ హాలులో ఈ నెల 28వ తేదీ నుండి ఏర్పాటు చేస్తున్నారు

ఈ ప్రదర్శన శాలకు 28వ తేదీ శనివారం సాయంత్రం 5-30 గంటలకు గాంధీనగర్‌లోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలులో యస్ ఆర్ ఆర్ సి వి ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్ రామారావుగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ కె యండమూరి సత్యనారాయణ (శ్రీ [illegible]-ఆలిండియా రేడియో) గారు అధ్యక్షత వహించుతారు

భారతదేశంలోని సోవియట్ రాయబార కార్యాలయపు ప్రథమ కార్యదర్శి శ్రీ వ్లాదిమిర్ క్రోపావ్ ప్రసంగిస్తారు

ప్రదర్శనశాల ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలనుండి రాత్రి 8 గంటల వరకూ తెరిచివుంటుంది ఆదివారం నాడు ఉదయం 9నుండి 12 గంటల వరకూ, సాయంత్రం 5నుండి 8గంటల వరకూ వుంటుంది

అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

ఇక్కడ రేపటి నుండి ప్రారంభం కాబోయే అంతర్జాతీయ ఫిలింఉత్సవాలకు విదేశాలనుండి అప్పుడే చాలమంది ఫిలిం నిర్మాతలు, దర్శకులు, నటీనటులు చేరుకొన్నారు.

రేపుసాయంత్రం ఈ ఫిలిం ఉత్సవాలకు విజ్ఞానభవనంలో ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ప్రారంభోత్సవం జరుపుతారు.

ఉత్సవాల్లో పాల్గొంటున్న 38 దేశాల్లోనూ పదమూడు దేశాలవారు మాత్రమే తమఅధికారప్రతినిధివర్గాలను పంపదలచినట్లు యిప్పటివరకు తెలియజేశారు

ఇప్పటికి సోవియట్ యూనియన్, జపాన్, అల్బేనియా, రుమేనియా, హాంకాంగ్, వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్‌లనుండి ప్రతినిధి వర్గాలు వచ్చాయి

ఈ ఉత్సవాలకు భారతదేశంలో ప్రముఖ ఫిలిం నిర్మాతలు, దర్శకులు, నటీనటులు హాజరవుతారు.

ఈ ఉత్సవాల సందర్భంలో వివిధ దేశాలనుండి వచ్చే దాదాపు 40 కథానికచిత్రాలను, యాభైహ్రస్వచిత్రాలను విజ్ఞాన భవనంలోనూ, స్థానికంగావున్న నాలుగు థియేటర్లలోనూ ప్రదర్శించుతారు

ఫ్రాన్స్‌లో 5లక్షలమంది రైల్వే, రవాణా కార్మికుల సమ్మె

పారిస్, అక్టోబరు 26

ఫ్రాన్సులో నేడు రైల్వే, ఇతర రవాణా కార్మికులు 5 లక్షలకుపైగా సమ్మెచేశారు సమ్మెకుతలపెట్టే కార్మికులపై కఠిన చర్యలు తీసుకొంటామని ప్రభుత్వం బెదిరిస్తున్నందుకు నిరసనగా ఈ సమ్మె జరుగుచున్నది

ఉత్తరప్రదేశ్‌లో వరదలవల్ల 250 మందిమరణం

లక్నో, అక్టోబరు 25

గత జూలై నెల నుండి ఉత్తర ప్రదేశ్‌లోవచ్చిన వరదలవల్ల మొత్తం 250 మంది మరణించారని ప్రభుత్వానికి తాజా సమాచారం అందింది,

వెయ్యి పశువులు మరణించాయని కూడా వార్త

ఇరవైవేల గ్రామాల్లోని 45 లక్షల 88 వేల ఎకరాల భూమి పాడైపోయింది పూర్తిగా నాశనమై పోయినవిగాని, కొంతవరకు పాడైపోయిన ఇళ్ళుగాని మొత్తం ఒక లక్షా 27 వేలని తేలింది

గ్రామీణ రోడ్డు రవాణా నిధి

సూచనకు రోడ్డురవాణా సమితి ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

గ్రామీణ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికై గ్రామీణ రోడ్డు నిధిని స్థాపించాలని రవాణా అభివృద్ధి సమితి సూత్రప్రాయంగా అంగీకరించింది

రెండు రోజులుగా జరుగుతున్న సమితి సమావేశం నేడు ముగిసింది

ఈ నిధికి సంబంధించిన వివరాలను రూపొందించేపని రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రప్రభుత్వ అభివృద్ధి సంస్థలకు వదలిపెట్టారు

తృతీయ ప్రణాళికలో పల్లెటూళ్లల్లో 60 వేల మైళ్ల రోడ్లను నిర్మించేందుకై పథకం తయారుచేశారు వీటని అమలు జరపడానికి ఇటువంటి నిధి స్థాపించాలని మొదట కేంద్ర రవాణా శాఖ ప్రతిపాదించింది

గ్రామీణ రోడ్లనిర్మాణ పథకాన్ని అమలు జరపటానికి 180కోట్లు ఖర్చవుతుందని అంచనా

దేశవాళీ పడవల ప్రమాదాలను అరికట్టడానికి తీసుకోవలసిన ,చర్యలను గూర్చి సమితి చర్చించింది ఈ పడవలు నదుల్లో ప్రయాణం చేయగల స్థితిలో ఉన్నవా లేదా అనే విషయాన్ని తనిఖీ చేసే యంత్రాంగ ముండాలనీ, పడవల్లో యోగ్యులయిన కళాసీలు నియమించబడేలా చూడాలనీ, జాతరలు ఉత్సవాలు మొదలగుసమయాల్లో పడవల్లోనిప్రయాణీకులరద్దీవిషయంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన జాగ్రత్త తీసుకోవాలనీ ఇటీవల సూచనలు వచ్చాయి

సమితి ఇకముందు నది రవాణా విషయమేకాక, విమాన రవాణా సౌకర్యాలనుగూర్చికూడా చర్చించాలని ఒక సూచన వచ్చింది పట్టణాలకునగరాలకు దగ్గరగా విమానాశ్రయాలను నిర్మించాలని విమానప్రయాణీకులసంఖ్య పెరుగుతున్నందువల్ల చిన్నచిన్న విమానాలను ఎక్కువ సంఖ్యలో నడిపించాలని మరొక సూచనవచ్చింది

బీహారు ప్రజలకు రెడ్‌క్రాస్ సహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

భారత రెడ్‌క్రాస్ సొసైటీ కేంద్ర కార్యాలయం రెండవ దఫా బీహారు వరద బాధితులకు 22 వేలపౌన్ల పాలపొడి, 50వేల మల్టీవిటమిన్ మాత్రలు పంపించింది.

రాయలసీమ క్షామనివారణ నిధి

రాయలసీమ క్షామ నివారణకై ధన, ధాన్య రూపంలో సాయం చేసేవారందరూ తమ విరాళాలను ఈ క్రింది చిరునామాకు పంపాలి

శ్రీ ఐ సదాశివన్
(యం ఎల్ సి)
కన్వీనర్
క్షామనివారణ కమిటీ,
అనంతపురం

అమెరికాలో కొత్త ఉపగ్రహప్రయోగ విరమణ

కేప్ కెనెవరాల్, అక్టోబరు 25

అంతరిక్షంలో 12½ లక్షల మైళ్ళ దూరం ఒక ఉపగ్రహాన్ని పంపాలనుకున్న ప్రయత్నాన్ని అమెరికావారు నిరవధికంగా వాయిదా వేసుకున్నారు

క్రిందటి శనివారం అమెరికావారు ప్రయోగించిన ఒకరాకెట్, మధ్యలో ఇంజను చెడిపోవడంవల్ల పేలిపోయింది ఇప్పుడువారు ప్రయోగించదలచుకొన్న ఉపగ్రహానికి వాహకరాకెట్‌గా, అటువంటి రాకెట్‌నే ఉపయోగించాలనుకున్నారు

ఆ రాకెట్ ప్రయోగం ఎందువల్ల విఫలమయిందో దర్యాప్తు చేయడంలో అమెరికా నిపుణులిప్పుడు నిమగ్నులయి ఉన్నారు

హర్తాళ్

(8వ కాలం తరువాయి)

మంగళగిరిలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది పచారీ దుకాణాలు, బట్టల షాపులు, నూలుకొట్లు, కాఫీహోటళ్ళు భోజనహోటళ్ళు,ధాన్యం దుకాణాలు మాంసం మార్కెట్టు, కూరగాయల దుకాణాలు, సైకిల్ షాపులు, ఫ్యాన్సీ షాపులు అన్నీ కట్టివేసి సంపూర్ణ హర్తాళ్ జరిపారు

ప్రతి గురువారం జరిగే మంగళగిరి సంత పూర్తిగా కట్టివేశారు ప్రతి సంతకు జనం రద్దీ గావుండే సంతబజారు ఈ రోజు బోసిగా వున్నది

చల్లపల్లిలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన అమ్మకపు పన్ను చట్ట సవరణలకు అసమ్మతిగా చల్లపల్లిలోని, అన్నిరకముల వ్యాపారస్తులు సంయుక్తంగా హర్తాళ్ చేశారు రైస్‌మిల్లులు, బట్టల దుకాణములు, కిరాణాకొట్లు, కాఫీహోటళ్లు, కిల్లీషోడా వర్తకులు, టైలర్లు, బార్బరు షాపులు, మందుల షాపులు, కొట్టేల అడితీలు ఒకటేమిటి సర్వ వ్యాపారములు బంద్ కావటంతో హర్తాళ్ నూటికి నూరుపాళ్ళు జయప్రదం అయినది

భద్రాచలంలో

అమ్మకం పన్ను సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అఖిల వర్తకసంఘంఇచ్చిన పిలుపునందుకొని యీ రోజు భద్రాచలంలో సంపూర్ణ హర్తాళ్ జరిగినది ఇందు కిల్లీషాపులు, కాఫీ హోటళ్ళు, మాంసంవర్తకులు, చిన్నపాటి దుకాణాలతోసహా భద్రాచలంలోని కిరాణా వర్తకులందరు పాల్గొన్నారు. హర్తాళ్ సంపూర్ణంగా జరిగినది.

నరసన్నపేటలో

ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను సవరణ చట్టానికి నిరసనగా నిన్నయిక్కడ వర్తక వర్గాలు సంపూర్ణ హర్తాళ్ జరిపాయి సాయంత్రం పంచాయతీ బోర్డు అధ్యక్షుని అధ్యక్షతన బహిరంగసభ జరిగింది వచ్చేమంత్రివర్గ సమావేశంలో చట్టసవరణను చర్చించి రద్దుచేయాలని బహిరంగ సభలో ప్రసంగించిన వక్తలు ప్రభుత్వాన్ని కోరారు

కైకలూరులో

కృష్ణా జిల్లా కైకలూరులో అమ్మకం పన్ను సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన హర్తాళ్ సందర్భంలో కాఫీ హోటళ్లు, భోజన హోటళ్ళతో సహా మొత్తంమూసివేశారు

శూలహారిణి

పరిణామశూలలకు, లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పై వ్యాధిఎన్నివంవత్సరముల నుంచి యున్ననూ ఎంత సోడా పుప్పు సేవించియున్ననూ, ఏ వయస్సులో యున్ననూ ఆపరేషన్ లేకనే బాగుచేయబడును

15 రోజుల మందు ఖరీదు రు 20/ ముందుగా రు 5/ అడ్వాన్సుపంపవలెను

అనుభవ వైద్యశాల
బ్రాంచి 177/గోవిందప్ప నాయక్ వీధి,
మద్రాసు-1
స్టాకిస్టు జ్యోతి మెడికల్ హాల్,
గవర్నరుపేట విజయవాడ 2
గుడివాడ హనుమంతరావు, తెనాలి
పద్మనాభ మెడికల్ స్టోర్స్ గుంటూరు

8 వ సాహిత్య వారము

(ప్రకటన నెం. 3)

నవంబరు 8 నుండి 15 వరకు

★

ఈ వారోత్సవ సందర్భమున పుస్తకములు కొన్న మీకు ప్రతి రూపాయకు పది నయాపైసలు రిబేటు యివ్వబడును

రాజకీయ గ్రంథములు

రాజ్యాంగయంత్రం	లెనిన్	0 07
భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానం (విజయవాడ మహాసభలో ఆమోదించబడినది)		0 31
నూతన పరిస్థితి - మన కర్తవ్యాలు	అజయ్‌ఘోష్	0 37
భారత కమ్యూనిస్టుపార్టీ నిబంధనావళి		0 40
81 దేశాల కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధుల సమావేశ ప్రకటన		0 40
ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం సాగిస్తున్న సరికొత్త విజయాలు	క్రుశ్చేవ్	0 40
పెట్టుబడిదారీ పద్ధతిలో భారతదేశ పురోగతి	యులినవస్కీ	0 25
లెనినిజం చిరస్థాయియగుగాక		0 75
పీపుల్స్ డెయిలీ వ్యాసం		0 12
ద్వితీయ ప్రణాళిక ఆచరణ	జి. ఎల్లమందారెడ్డి	0 75
త్రైపాక్షిక ఒప్పందాలు వాటి వివరాలు		0 44
చైనా మహత్తర విజయాలు		0 62
నవ ఆఫ్రికా	ఎ. బి కె ప్రసాద్	0 75
జోర్డాన్		0 25
ధరలస్థిరీకరణ	వరకాల పట్టాభిరామారావు	0 40
భారతదేశానికి సోషలిస్టు దేశాల సహాయం	,,	0 37
కామన్వెల్తు సమస్యలు	పామీదత్తు	0 25
శాంతి స్నేహాలతో జీవిద్దాం	క్రుశ్చేవ్	2 00
సైబీరియా నాడూ నేడూ	నండూరి ప్రసాదరావు	0 31
ఇరాక్	మహీధర రామమోహనరావు	0 25
లెబనాన్	కంభంపాటి సత్యనారాయణ	0 25
హంగరి పూర్వ ప్రస్తుతాలు	కె. వి రమణారెడ్డి	1 00
ఒక ముఖ్యపరిశీలన (పండిత నెహ్రూ వ్యాసం - యూడిన్ జవాబు)		0 50
కేరళ ప్రభుత్వం ప్రజలు	ఎ. కె గోపాలన్	0 50
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ట పరిమితి బిల్లు - దానిపై విమర్శ	చలసాని వాసుదేవరావు	0 50
భూకమతాలపై గరిష్టపరిమితి భూస్వాముల వాదనలు	,,	0 75
ఇండో సోవియట్ మైత్రి	ఉప్పల లక్ష్మణరావు	0 31
చేనేత దర్పణం	పుత్సల సత్యనారాయణ	1 50
జాతీయ పునర్నిర్మాణం-ట్రేడ్‌యూనియన్ పోరాటాలు	యస్ ఎ డాంగే	1 50
భారతప్రభుత్వ కార్మిక విధానం-వ్యాఖ్యానం విమర్శ	యస్ ఎ డాంగే	0 19
జీతాలు ఎలా నిర్ణయించాలి?	ఎస్ సత్యనారాయణరెడ్డి	0 12
నేటి చైనా	వై విజయకుమార్	1 25
నవచైనాలో నా పర్యటనానుభవాలు	నండిరాజు రాఘవేంద్రరావు	1 25
రాజకీయ అధ్యయనమాల		0 62
నలభై సంవత్సరాల అక్టోబరు విప్లవ చరిత్ర		0 62
హంగరీలో ఏమి జరిగింది,		0 12
పంచవర్ష ప్రణాళిక భవిష్యత్తు	బి. టి రణదివె	0 31
రెండవ పంచవర్షప్రణాళిక-ప్రజానీకంపై అదనపు పన్నుభారం	వై వి కృష్ణారావు	0 5
కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించండి!		0 25
పంచదార వేతనసంఘ సిఫార్సులు - కార్మికుల కర్తవ్యాలు	యం. వి భద్రం	0 25
జౌళి వేజ్‌బోర్డు సిఫార్సులు- కార్మికవర్గ కర్తవ్యం		0 25
ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితిబిల్లు - భిన్నాభిప్రాయం		0 25
బంజరు భూములు - ప్రభుత్వ ఉత్తరువులు	నండూరి ప్రసాదరావు	0 40
కేరళ వ్యవసాయ సంబంధాల చట్టం	,,	0 15
పరిశ్రమలు వ్యవసాయం-చైనాప్రభుత్వవిధానం	చౌఎన్‌లై	0 37
కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ 28 మాసాల పరిపాలన		0 19
భారత ప్రజాస్వామ్యానికి ప్రమాదం	యం బసవపున్నయ్య	0 12
వ్యవసాయ సమస్య - కొన్ని అంశాలు		0 19
టిబెట్టు విప్లవం - నెహ్రూ తాత్వికబోధన		0 31
ఈనాము రద్దుచట్టాలు	వై. వి కృష్ణారావు	0 25
చైనాలో ప్రజా కమ్యూన్లు		1 00
చైనా రాజ్యాంగచట్టం - దాని విశిష్టత		1 00

విజ్ఞాన గ్రంథాలు

మన లిపి పుట్టుపూర్వోత్తరాలు	తిరుమల రామచంద్ర	4 50
తొలి మానవులు	అన్నా గోల్డుమాన్	2 00
మీకు తెలుసా?	ఇలిన్ అండ్ సెగాల్	4 00
మానవ విజయం	,,	2 25
పెళ్ళి - దాని పుట్టుపూర్వోత్తరాలు	తాపీ ధర్మారావు	2 50
విచిత్ర ప్రకృతి	వి ఆర్ శాస్త్రి	2 00
నీవూ నీ పుట్టుక	,,	0 37
నీవూ నీ పరిణామం		0 50
మానవ వంశవృక్షం	కొడవటిగంటి కుటుంబరావు	1 25
ప్రాణులు ప్రపంచం	,,	1 00
గ్రహాల పుట్టుక	,,	0 62
అంతరిక్షంలో ప్రయాణం	స్టెర్న్‌ఫెల్డ్	1 00
లోకాంతర రయానం	గిల్జిన్	6 00
మేకప్	వి కుమార్	1 25
నృత్యరేఖ	నటరాజ రామకృష్ణ	1 25
రాజకీయ భూగోళం	కె. యస్ రెడ్డి	3 00

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2.

పీపుల్స్ బుక్ హౌస్ - (వెప్రూకెడ) హైద్రాబాద్

రాయచోటితాలూకా యువజనోత్సవాలు

నాలుగురోజులపాటు రకరకాల ఆటలు; సాంస్కృతిక పోటీలు

రాయచోటి, అక్టోబరు 24

కడపజిల్లా రాయచోటి తాలూకా యువజనోత్సవాలు వేలాది ప్రజలను ఆకర్షించాయి ఈ ఉత్సవాలు అక్టోబరు 16నుండి 19వ తేదీవరకు జరిగాయి

ఉత్సవాలను జయప్రదం చేయడానికి స్థానిక ప్రముఖులు డాక్టరు తిప్పారెడ్డి గారి అధ్యక్షతను ఆహ్వానసంఘం ఏర్పడింది రాయచోటి పట్టణంలోనేగాక, తాలూకాలోని గ్రామాలలో రూపాయి మొదలు రు 2ల దాకా విరాళాలు వసూలు అయినాయి

రాయచోటి సమితి అధ్యక్షులు శ్రీ కె నారాయణరెడ్డిగారు ఈనెల 16వ తేదీన యువజనోత్సవాలను ప్రారంభించారు నాటినుండి 19వ తేదీవరకు జరిగిన బహిరంగసభలకు శ్రీ పి వానమంతాచారి (న్యాయవాది), శ్రీ వి వి శేషాచార్యులు (తెలుగుపండితులు), శ్రీ ఆర్ తిప్పారెడ్డి (డాక్టరు), శ్రీ కె రెడ్డెప్ప (తాలూకా యువజనసంఘ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు

"పంచాయతీరాజ్యం యువజనులు" అనే అంశంపై శ్రీ డి వి ఈశ్వరరెడ్డి బి ఎ (ఉపాధ్యక్షులు, సాగర్ యూనివర్శిటీ తెలుగు సంఘం), సామ్యవాదం - యువజనులు అనే అంశంపై శ్రీ చంద్రశేఖరరెడ్డి, (బి ఎ బి ఎల్ కడప) "యువజనులు-సారస్వతం" అనే అంశంపైమహాకవి శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, "జాతీయ అంతర్జాతీయ రాజకీయాలు"పై శ్రీ కెల్లాల కృష్ణమూర్తి, "విద్య-యువజనులు" అనే అంశంపై శ్రీ సుగలా సుబ్బారావు (కార్యదర్శి, తాలూకా ఉపాధ్యాయ సంఘం) ఉపన్యాసాలు ఇచ్చారు కడప హైస్కూలు తెలుగు పండితులు శ్రీ డి వాసు, డాక్టర్ ఆర్ తిప్పారెడ్డి, శ్రీ వి వి శేషాచార్యులు గార్లు యువజనోత్సవ కార్యకర్తలను, కార్యక్రమాలను అభినందిస్తూ ప్రసంగించారు

ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ యువజనోత్సవాలలో అత్యంత ప్రాముఖ్యత వహించాయి వివిధ కేంద్రాల నుండి, హైస్కూళ్ళనుండి, బాడ్‌మింటన్, వాలీబాల్, టెన్నికాయిట్, రన్నింగ్ రేస్, లాంగ్ జంప్, షాట్‌పుట్ మొదలగు పోటీల్లోనూ మొత్తం 250 మంది యువకులు పాల్గొన్నారు

శ్రీ సుబ్బయ్య భాగవతార్ గారి ఉత్తర గోగ్రహణం హరికథ ప్రేక్షకులలో అపూర్వమైన ఉత్సాహాన్ని కలిగించింది ప్రతిరోజూ బహిరంగసభ అనంతరం వైజ్ఞానిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమాలకు వేలాది ప్రజలు హాజరైనారు

"నేరస్థుడెవరు?", "విధివశం", "నిజేడి" (ఏకపాత్రాభినయం) 'పునర్జన్మ" నాటకాలను ప్రదర్శించారు చివరిరోజు జరిగిన బహిరంగసభకు దాదాపు 7 వేలమంది ప్రజలు హాజరయ్యారు "పునర్జన్మ"లో న్యాయమూర్తి పాత్రధారి కుమారి రాధారాణి (స్టూడెంట్)నటన ప్రేక్షకులను కంటతడి పెట్టించింది డైరెక్టర్ శ్రీ యస్ ప్రభాకర్ (బి ఎ)గారి ప్రతిభ, నిరంతరకృషి ఈ నాటక ప్రదర్శన జయప్రదం అయ్యేందుకు తోడ్పడ్డాయి పోటీలలో గెలుపొందినవారికి స్థానిక కన్నమెంటు డాక్టరు శ్రీ వి శంకరయ్య గారు బహుమతి ప్రదానం చేశారు

ఆటల పోటీల ఫలితాలివి

వాలీబాల్ ప్రథమ పి విశ్వనాథరెడ్డి టీము - పుంగనూరు, ద్వితీయ అబ్దుల్ రహీమ్ టీము - రాజంపేట, బాడ్‌మింటన్ (అరుదుగురు) ప్రథమ గుస్తాన్ టీము - మదనపల్లి, ద్వితీయ ఎన్ రామచంద్రయ్యటీము రాయచోటి బాడ్‌మింటన్ (డబుల్స్) ప్రథమ మహబూబ్‌ఖాన్ టీమ్ - మదనపల్లి, ద్వితీయ జె కృష్ణమూర్తి టీమ్ - కడప, టెన్నికాయిట్ (డబుల్స్, ప్రథమ)ఎ చెంగప్ప టీమ్ పుంగనూరు, ద్వితీయ కె. రామచంద్రారెడ్డి టీమ్ - రాజంపేట, కార్రమ్స్ (డబుల్స్) ప్రథమ జె వెంకటయ్య పార్టీ- రాయచోటి, ద్వితీయ ఎల్ కృష్ణారెడ్డి పార్టీ- రాయచోటి, టగ్ ఆఫ్ వార్ ప్రథమ కె రాచయ్య టీమ్ - రాయచోటి, ద్వితీయ యస్ రామచంద్రయ్య టీమ్ - చెన్నముక్కపల్లి, 100 మీటర్ల పరుగు ప్రథమ పి నాగిరెడ్డి పుంగనూరు, ద్వితీయ జె వీరయ్య-రాయచోటి, లాంగ్ జంప్ ప్రథమ పి నాగిరెడ్డి - పుంగనూరు, ద్వితీయ జె వీరభద్రయ్య - రాయచోటి, షాట్‌పుట్ ప్రథమ ఎ గోవిందప్ప - పుంగనూరు, ద్వితీయ ఎ చెంగప్ప పుంగనూరు, డిస్కస్‌త్రో ప్రథమ కె రఘురామిరెడ్డి గొర్లముదివీడు, ద్వితీయ జె వెంకటయ్య - రాయచోటి, 8 కాళ్ళపరుగు ప్రథమ జె వీరభద్రయ్య-రాయచోటి, ద్వితీయ జె వెంకటయ్య రాయచోటి, ఒకమైలు పరుగు ప్రథమ షేక్ హబీబుల్లా రాయచోటి, ద్వితీయ ఎం అసనల్లా-రాయచోటి, అడ్డంకుల పరుగు ప్రథమ బి లక్ష్మణ్ రాయచోటి, ద్వితీయ జె వెంకటయ్య రాయచోటి, విచిత్ర వేషాలు ప్రథమ బి యస్ రాజా, ద్వితీయ విఠలాచారి

ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం

హైకోర్టులో 'రిట్' దాఖలు

హైద్రాబాద్, అక్టోబరు 17

ఆహారపదార్థాల కల్తీనిరోధకచట్టం 2వ క్లాజు (ఎల్) 7, 18, 16, 19 నిబంధనలను అమలు జరపకుండా ఆపు చేయాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ పాలు, పెరుగు సరఫరాదార్ల సంఘం దాఖలు చేసిన రిట్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సంజీవరావు నాయుడు విచారణకు తీసుకున్నారు

రాజ్యాంగసూత్రంలో 19వ నిబంధనకింద హామీ ఇచ్చిన స్వేచ్ఛా వ్యాపారానికి ఈ నిబంధనలు ఆటంకం కలిగిస్తాయని రిట్ దరఖాస్తులో పేర్కొన్నారు

శ్రీ ఎన్ వి కొండపి దరఖాస్తుదారు తరఫున హాజరైనారు

రాజమండ్రి పంచాయతీ కోర్టుల ఎన్నిక

రాజమండ్రి, అక్టోబరు 11

రాజమండ్రిలోని పంచాయతీ కోర్టు అధ్యక్ష - ఉపాధ్యక్షుల ఎన్నికకు గాను శ్రీ పరిశెళ్ళ గోపాలం గారి అధ్యక్షతను సభ్యుల సమావేశం జరిగింది 1వ కోర్టుకు శ్రీ పి కృష్ణమూర్తి అధ్యక్షులుగను, శ్రీ వాక అదినారాయణ ఉపాధ్యక్షులుగను, శ్రీ రంధి వీరవెంకట్రావు చీఫ్ చీఫ్‌గాను, రెండవ కోర్టుకు శ్రీ నూరపరెడ్డి పోతురాజు గారి అధ్యక్షతను జరిగిన ఎన్నికలలో శ్రీ ధన్నాన అప్పలస్వామి అధ్యక్షులుగను, శ్రీ రంధి సూర్యారావు ఉపాధ్యక్షులుగను, శ్రీ ముచ్చిపల్లి రాములు చీఫ్ చీఫ్‌గను ఎన్నుకోబడ్డారు

ఈ రెండుకోర్టుల సభ్యులలోనూ కమ్యూనిస్టు పార్టీ అధిక మెజారిటీ కలిగివున్నప్పటికీ, పార్టీయేతరులను అధ్యక్ష-ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం-కమ్యూనిస్టుల న్యాయశీలతను వ్యక్తంచేసిందని భావించబడుతున్నది (వి వి)

షరాబువర్తకుల నిరసన

గుంటూరు, అక్టోబరు 26

నెల్లూరు షరాబు వ్యాపారి శ్రీ దమ్మా చెన్నకేశవులుగారిని సి ఐ డి పోలీసులువారు అనరాని మాటలని రు 15 వేల సొమ్ములను తీసుకొని వెళ్ళిన ఘటనను ఖండిస్తూ, పోలీసుల ఈ చర్యలను ప్రభుత్వం ఆపుచేయించాలని కోరుతూ గుంటూరు వెండి, బంగారు వర్తకుల సంఘం కార్యవర్గం తీర్మానించింది.

తిరువూరు - మధిరలమధ్య ఆర్. టి. సి. బస్సులు బంద్

కంపలగూడెం, అక్టోబరు 26

కృష్ణాజిల్లా తిరువూరు, మధిరల మధ్య 20వ తేదీనుండి ఆర్ టి సి బస్సులు నడవనందున ప్రయాణీకులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది.

తిరువూరు, మధిరల మధ్యలో తిరువూరుకు 5 మైళ్ళ దూరంలో చింతలపాడు సమీపంలో వున్న ఏటికి ప్రవాహం వచ్చింది ఈ ఏటికి వంతెన లేదు ఏటికి మధిరవైపున వెళ్ళడానికి రెండుబస్సులు వుంచారు. 20వ తేదీ ఏటిలో నీరు తొడల లోతు కన్నా ఎక్కువలేదు ప్రయాణీకులంతా-విజయవాడ, తిరువూరు వైపు నుంచి వచ్చేవారంతా అవతల గట్టునుంచి ఏరుదాటి వస్తున్నారు మధిర వైపు వెళ్ళడానికి బస్సులు లేవు వున్నవి వాటని నడపడానికి డ్రయివర్లు మాత్రం లేరు అవతలవున్న డ్రయివర్లను, కండక్టర్లను రమ్మని ప్రయాణీకులు బతిమాలినా, వారు తిరస్కరిస్తున్నారు ఆర్ టి సి అధికారులు తిరువూరునుండివైరామీదుగా అయినా డైవర్షను పంపకపోవడంవల్ల 38 గంటలలో మధిరకు ఒక్క ట్రిప్పు అయినా బస్సు నడపలేదు మధిర, చింతలపాడు ఏటిదగ్గర సామానులు, స్త్రీలతో వున్న ప్రయాణీకుల అవస్థలు చెప్పనలవికాదు అనిపిస్తుంది ప్రయాణీకులు మధిరలో, చింతలపాడులో కనీసం బాడుగ బండ్లుదొరకక బాధపడుతున్నారు

మర్లపల్లి చెరువు మరమ్మత్తు

మర్లపల్లి, అక్టోబరు 24

కళ్ళెము ఆదిలాబాద్‌జిల్లా మర్లపల్లి చెరువును మరమ్మత్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ గ్రామకమ్యూనిస్టుపార్టీశాఖ సమావేశంలో తీర్మానించారు

గ్రామపార్టీశాఖ ఏడుగురితో ఏర్పడింది శ్రీ ఎన్ లింగంగారిని కార్యదర్శిగా, శ్రీ శివలింగంగారిని సహాయ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు

జిల్లాసమితి కార్యవర్గసభ్యులు శ్రీ రాజిరెడ్డిగారు పార్టీసభ్యుల బాధ్యతలను, పార్టీ కార్యక్రమాన్ని వివరించారు

మరుసటిరోజు గ్రామశాఖ కార్యాలయం ముందు ఎర్రజెండా ఎగురవేశారు. కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపారు

మైలవరంబ్లాక్ టీచర్ల సమావేశం

ఆర్గనైజింగ్ కమిటీ ఎన్నిక

మైలవరం, అక్టోబరు 23

కృష్ణాజిల్లా మైలవరం బ్లాక్ ప్రాథమికోపాధ్యాయుల సంఘ కార్యకర్తల సమావేశం మైలవరంలో నిన్న శ్రీ మాకిరాజు రామరాజుగారి అధ్యక్షతన జరిగింది జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ యస్ సీతారామాచారిగారు రాష్ట్ర మహాసభ నిర్ణయాలను వివరించారు

ఉపాధ్యాయ ప్రెస్‌నిధికి విజ్ఞప్తి చేయగా 16 మంది సభ్యులు రు 23లు వాగ్దానం చేశారు బ్లాక్ మహాసభ జరుపుకొని కార్యవర్గాన్ని ఎన్నుకునేవరకు సంఘ కార్యక్రమాలు నిర్వర్తించే నిమిత్తం యీ దిగువవారిని ఆర్గనైజింగ్ కమిటీగా ఎన్నుకొన్నారు

శ్రీ శేలపోలు నర్సయ్య (అధ్యక్షులు), శ్రీ సూరవరపు లక్ష్మీపతి (ఉపాధ్యక్షులు), శ్రీ ఇందుపల్లి ఆశీర్వాదం (ఉపాధ్యక్షులు), శ్రీ గణేశం నాగేశ్వరరావు (కార్యదర్శి), శ్రీ మాకిరాజు రామరాజు (సహాయకార్యదర్శి) శ్రీ కె వి ఆర్ కృష్ణమూర్తి (సహాయ కార్యదర్శి) శ్రీ యం రాములు, బొడ్డు యోహాను, కె. భాషా, ఎ కామేష్, కాగం వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ వెంకటప్పయ్య, బొబ్బూరి వెంకటేశ్వరరావు, శ్రీమతి జి సంపూర్ణమ్మ (సభ్యులు)

చిల్లంచర్ల నియోజకవర్గ కమ్యూనిస్టు సమావేశం

బ్రాహ్మణ కొత్తపల్లి, అక్టోబరు 25

చిల్లంచర్ల నియోజకవర్గ కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈ నెల 22వ తేదీ బ్రాహ్మణ కొత్తపల్లిలో జరిగింది 30 మంది సభ్యులు హాజరైనారు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తీగల సత్యనారాయణరావుగారు ఈ సమావేశంలో పాల్గొన్నారు అధ్యక్షీయ విషయంలో జిల్లా సమితి చేసిన నిర్ణయాన్ని కమిటీవారు ఏకగ్రీవంగా ఆమోదించారు

శ్రీ కొండపల్లి గోపాలరావుగారిని కన్వీనరుగా ఎన్నుకొన్నారు.

రాత్రి బహిరంగసభ జరిగింది శ్రీ పి వరసయ్యగారు అధ్యక్షత వహించారు శ్రీతీగల సత్యనారాయణరావు, శ్రీ కొండపల్లి గోపాలరావుగార్లు మాట్లాడారు

గణేశన్‌పాడు గ్రామంలో ఎర్రజెండా ప్రతిష్ఠ

కల్లుపల్లి, అక్టోబరు 18

ఖమ్మంజిల్లా అశ్వారావుపేట బ్లాకు గణేశన్‌పాడు గ్రామంలో మొన్న సాయంత్రం శ్రీ షేక్ లతీఫ్‌సాహెబ్ గారు ఎర్రజెండాను ఎగురవేశారు ఈ గ్రామంలో ఎర్రజెండా ఎగురవేయడం యిదే మొదటిసారి సీతారాంపురం, రామానగరం, నాచవరం గ్రామాల పార్టీ సభ్యులు, సానుభూతిపరులు హాజరైనారు గంగారంపటేలు వీరారెడ్డి, వారి అనుయాయులు ఈ గ్రామములో కమ్యూనిస్టుపార్టీని ప్రవేశించకుండా అనేక ఆటంకాలు, నిర్బంధాలు పెడుతూ వచ్చారు. ఎర్రజెండా ప్రవేశంతో ప్రజలు అత్యుత్సాహం ప్రదర్శించారు అనంతరం జరిగినసభలో బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ చేబిని రాఘవయ్య, శ్రీ రామినీడుగార్లు జండా ప్రాముఖ్యతను గురించి వివరించారు సీతారాంపురం డాక్టరు దళంచే పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పబడినది

హిందీ పరీక్షలు

వరంగల్లు, అక్టోబరు 24

వరంగల్లు నగరంలో హిందీ శిక్షక్ మహా విద్యాలయం నడుపబడుచున్నది హిందీ భూషణ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు తమ యోగ్యతా పత్రాలతో సహా నవంబరు 5వ తేదీలోగా కార్యదర్శి (హిందీశిక్షక్ మహావిద్యాలయం, నరేంద్ర నగర్ (కాశిబుగ్గ)వరంగల్లు)ని కలుసుకొని ప్రవేశం పొందవచ్చు



లేఖలు

భూమిసాగువివరంనమోదు: ఇప్పటిఅస్పష్టత పేదలకునష్టం

ఆర్యా,

గత 1958లో గ్రామోద్యోగుల విచారణకమిటీ (అనంతరామన్ కమిటీ) సూచించిన రిపోర్టు ననుసరించి, ప్రభుత్వం కొన్ని గ్రామలెక్కలను రద్దు చేసింది ప్రత్యామ్నాయంగా వున్న లెక్కలలోనే కొన్ని కొత్తగడులను (కాలములు) ఏర్పాటు చేసింది ఈ కొత్తకాలమును ఆచరణలో గ్రామోద్యోగులకు ప్రభుత్వోద్యోగులు సంపూర్తిగా తెలియపరచి, వారికి తగు తర్ఫీదునిచ్చి, రికార్డులను తయారు చేయించని ఫలితంగా గ్రామలెక్కల కన్నిటికీ మూలాధారమైన, "నెం 2 అడంగులు లెక్క" నమూనాలో సూచించినగళ్ళలో, అరవగడిలో అతిప్రధానమైన, కీలకమైన హక్కులు రైతాంగానికి, కౌలుదారులకు, భూస్వాములకు సంబంధించిన సమస్యలతో నిండియున్నది అంతటి ప్రధాన అంశములు కలిగిన గడిలో ఒక్క పట్టాదారు పేరుతోనే (రిజిస్టర్డు లాండ్ హోల్డర్) భర్తీ చేయబడి, మిగతా అంశములను గూర్చి ఏఒక్క అక్షరమైనా వ్రాయటంలేదు కేవలం లెక్కయిలా వ్రాయాలి, అనేఅంశం తెలియక వదలివారా? లేక అంశాలను భర్తీచేస్తే, భూస్వాముల హక్కులకు భంగం కలిగించే రికార్డు తయారౌతుందనే సాకుతో భయపడి వదలివారా? అదిగాక, రికార్డు మూలంగా, పేదసాగుదార్లను కౌలుదార్లను, శివాయి జమా సాగుదార్లను, భూస్వాములు, భూముల నుండి గెంటివేసే అవకాశాలు లేకపోతాయనే అవకాశంతో వాస్తవంగా యీ విధంగా తయారుచేయరాదని ఆదేశాలేమైనా రహస్యంగా పంపారా? అనే అనుమానాలు ప్రతివ్యక్తికీ ఏర్పడతాయి

ఇక ఆ గడిలో 1వ అంశంలో రిజిస్టరు చేయబడిన, భూమిదారు నెంబరు మరియు పేరు లేక స్వాధీనదారుడు పేరు అని వుంది దీన్ని గూర్చి ఈ నమూనా మార్పుచేసే సందర్భంలో జరిగిన చర్చల పర్యవసానంగా (1) భూమియొక్క రికార్డు దాఖలా హక్కుదారుడు (2) వాస్తవ హక్కుదారుడు (3) శివాయి జమాసాగుదారుడు (4) ఆ సంవత్సరంలో ఏవ్యక్తి స్వాధీన హక్కు భుక్తములలో నున్నదో అట్టి వ్యక్తిపేరును సవివరంగా విచారించి వ్రాయాలి అనే అంగీకారంతో ఏర్పాటు చేయబడ్డ అంశం సుస్పష్టం ఇక, (2) రెండవ అంశం "సాగుచేసిన వ్యక్తి పేరు మరియు నివాసము" అని వుంది ఈ సందర్భంలో ఆ సంవత్సరంలో యథార్థంగా ఏవ్యక్తి అయితే ఆ పొలాన్ని దున్ని సాగుచేశాడో అట్టి వ్యక్తిపేరు వ్రాయాలి అని, అతని నివాసగ్రామాన్ని తెలియజేయాలనే విషయం చర్చల్లో అంగీకరించబడ్డది ఇకే గడిలో (3) మూడవ అంశం "భూస్వామ్య విధము" అని వుంది దీన్ని వివరించడంలో-పట్టాదారుడా? శివాయిజమా సాగుదారుడా? కౌలుదారుడా? అని వివరించాల్సి వుంటుంది

ఇక ఆ గడిలోని 4వ అంశం "కౌలుదారీ మరియు, కౌలు (రెంటు) విధానము" అని వుంది దీనిలో కౌలు రేటును సూచించవలసిన అవసరం వుంది ఇంతటి ప్రాధాన్యత కలిగిన లెక్కను భర్తీచేయాలి అంటే, ప్రతి ఒక్క పేజీలో, ప్రతి సర్వే లేక, సబ్‌డివిజను నెంబరును, నాలుగుగీరలకు ఒక నెంబరు వంతున (అంటే పేజీలోవున్న 25 గీరలలో 6 నెంబర్లు మాత్రం వ్రాయాలి అలా వ్రాస్తేనే పై వ్రాసిన అంశాలు, ఆచరణలో సాధ్యమౌతుంది అట్లుగాక నమూనా ఫారంలు ప్రభుత్వం సప్లయిచేయ పోవటము, పైవిషయాలను స్పష్టంగా వ్రాయాలి అను నిబంధనలను జారీచేయక పోయిన పర్యవసానంగా యీ ఫారంలో యీ తాలూకాలో దాదాపు 99 శాతం గీరమూర్చి గీరలోనే ఒక రిజిష్టర్డు పట్టాదారు పేరనే లెక్కలు తయారుచేయుచున్నట్లు తెలియుచున్నది

ఇదేవిధంగా ఈ రెండవ నెంబరు లెక్కలోని (17) పదునేడవగడిలో కూడ కొన్ని అంశములు వదలివేయబడుచున్నట్లు తెలిసినా అవి అంత ప్రధాన్యత, మెజారిటీ ప్రజలకు నష్టదాయకంగా అగుపించుటలేదు

అనేక ప్రణాళికలను మనం జయప్రదంగా నెరవేర్చవలసిన యీ తరుణంలో ప్రణాళికలకు అనుగుణంగా పై వివరములు అప్పటికప్పుడే అందుబాటులో సేకరించుటకు వీలుగావుండే వుద్దేశంతోనే యీ విషయాలు అందులో చేర్చబడ్డాయి కాని ఆచరణలో తద్విరుద్ధంగా జరుగుతున్నట్లు తెలియుచున్నందున చాల విచారించవలసివస్తున్నది కావున ఆంధ్రప్రభుత్వం వెంటనే తాలూకా అధికారులకు అనంతరామన్ కమిటీ రిపోర్టులో ఆమోదించిన అన్ని అంశములను సూక్ష్మంగా పరిశీలించి, తవక్రింది వుద్యోగులకు తగు తర్ఫీదునిప్పించి వెంటనే ఆ సూచనలను అమలు జరపించి రైతాంగాన్ని, పేద ప్రజల్ని, కౌలుదారుల్ని, శివాయి జమా సాగుదారుల్ని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

ఈ రికార్డులను తయారుచేయుటలో గ్రామోద్యోగులు అదనపు కాలాన్ని వినియోగించి శ్రమపడవలసిన అవసరం తప్పకవుంటుంది ఎందువల్లనంటే యీ వివరాలు లేకుండా, రోజుకి దాదాపు 1000 లైన్లు భర్తీచేస్తే (1000 సబ్ డివిజన్లకు), యీ వివరాలతోటి రోజుకి 100 (వంద సబ్ డివిజన్లు) మాత్రమే భర్తీ చేయవచ్చు అందువల్ల ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించి వుండు "ఉన్నిథర్ కమిటీ"కూడా ఈ పని భారాన్ని పరిశీలించవలసివుంది సక్రమంగా ప్రజల కనీస హక్కులకు భంగం కలుగనిరీతిగా రికార్డులను గ్రామోద్యోగులచే తయారుచేయించ గలరని విశ్వసిస్తున్నాను ఇట్లు,

కొండూరు వెంకట సుబ్బయ్య,
కార్యదర్శి, తాలూకా వ్యవసాయ
కార్మిక సంఘం, కాళహస్తి

అనంతపురంలో అండర్ రైల్వేబ్రిడ్జి ఆవశ్యకత

ఆర్యా,

బళ్ళారి - అనంతపురం రోడ్డు పై అనంతపురంలో రైల్వేలైను క్రాసింగు గేటు ఉన్నది ఈ గేటు రైలుపోవు నపుడు మూసివేయుచున్నారు ప్రజల రాకపోకలకు చాలాయిబ్బంది కలుగుచున్నది ఇటీవల వంటింగు లిమిటు గేటువరకు పొడిగించి నందువల్ల పలుమార్లు గేటు మూసివేయుచున్నారు గంటలకొలది సైకిళ్లు, జట్కాలు, కారులు, ప్రజలు నిలిచియుండవలసి యున్నది

హైవేస్‌వారు ఓవర్‌బ్రిడ్జిని 19 అడుగులఎత్తున కట్టవలసినట్టు తెలిసింది చాలకాలమునుండి యిది ఆలోచనలో వున్నదట కాని యింతవరకు ఏప్రయత్నము చేసినట్లులేదు ఎప్పుడు ప్రారంభించుతారో కూడ తెలియదు రోడ్డు ప్రక్కననుండు ఇండ్లవారు కట్టడమున కాక్షేపించుచున్నారని తెలిసింది

అందువలన ప్రస్తుతమున్న గేటు సమీపమునుంచి దానిప్రక్కన రైల్వేస్టేషను వైపు వంతెన కట్టినచో ఇప్పుడున్న యిబ్బంది తొలగుతుంది ఈ సూచన ప్రజలామోదించుచున్నారు కాబట్టి రైల్వేవారు ప్రజల యిబ్బందులు గమనించి సాధ్యమైనంత త్వరలో ఈ అండర్ బ్రిడ్జి నిర్మాణమునకు పూనుకోగలరని ప్రార్థన ఇట్లు,

బత్తులపల్లి నరసింగరావు
సేవాసంఘం ఆర్గనైజర్, అనంతపురం

సరిఅయిన స్థితిలోలేని బస్సులు ఆపివేయించాలి

ఆర్యా,

గుంటూరు నుంచి యీ రోజు (25-10-61) ఉదయం 0-40 గంటలకు విజయవాడ బయలు దేరిన ఆర్ టి సి బస్సు (నెం ఎ పి జడ్ 1711) యింజను చెడిపోయి వున్నందున బస్సు ప్రయాణం చేస్తున్నంతసేపూ వికృతమైన ధ్వనివచ్చింది బస్సులోని ప్రయాణీకులకు ఒళ్ళంతా అదిరిపోయి, తలనొప్పి తలత్రిప్పు మొదలైనవిపరీత బాధలను కల్గించింది ఇటువంటి బస్సులలో గర్భిణీ స్త్రీలు యెక్కితే చాలా ప్రమాదం సంభవించగలదు

రోడ్డుట్రాన్సుపోర్టు అధికార్లు యిటువంటి బస్సులను సర్వీసునుండి తప్పించాలి సరిఅయిన స్థితిలోలేని బస్సులను ఆపుచేయడం వారి కర్తవ్యం ఇట్లు,

సారంగు వరహాలరావు, గుంటూరు

గ్రామీణ నీటిసరఫరా స్కీం క్రిందిబావులడబ్బుమంజూరు

ఆర్యా,

దీర్ఘకాలంగా గ్రామీణ నీటి సరఫరా పథకం అమలులోవున్నది కాని ప్రభుత్వం ఈ సంవత్సరం దీనిని ఆపి వేసింది అప్పుడే ఈ పథకాన్ని అపుట సరికాదు

రాష్ట్రంలో ఈ పథకంక్రింద మొదలుపెట్టి 1961 సం॥ మార్చి ఆఖరుకు కూడా పూర్తికాని బావులున్నవి పూర్తిచేయబడివున్నా కంట్రాక్టర్లకు మార్చి ఆఖరుకు అట్లేవుంచి యిప్పటికి బిల్లులు చెల్లించనందున బాధపడుచున్నారు

నెల్లూరుజిల్లాలోనే దాదాపు 40 బావులు మార్చి ఆఖరుకు పూర్తిచేశారు ఒక్క పొదిలి తాలూకాలోనే దాదాపు 30 బావులు సకాలంలో త్రవ్వారు

జిల్లాకలెక్టరుపై అధికార్లకు ఈ విషయాన్ని గూర్చి వ్రాశారు గత అసెంబ్లీ సమావేశకాలంలో ప్రశ్నద్వారా నేను దీనిని ప్రభుత్వదృష్టికి తెచ్చాను మంత్రి త్వరలోనే యిప్పిస్తామన్నారు రివిన్యూబోర్డుతో సంప్రతించడము జరిగింది ఇంతవరకు డబ్బుయివ్వలేదు

అవసరమైన నిధులు మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వానికి వ్రాశామని రివిన్యూబోర్డు కార్యదర్శి శ్రీ మహమ్మద్ గారు జవాబు వ్రాశారు

చిన్న కంట్రాక్టర్లు ఈ బావులను తీసికొన్నారు సకాలంలో పూర్తిచేశారు అప్పులు తెచ్చి, ఖర్చుపెట్టి త్రవ్వించారు ఇందువల్ల వారికి నష్టం వస్తున్నది ఇకనైనా ప్రభుత్వము త్రవ్విన బావులకు బిల్లులు చెల్లిస్తుందా?

ఇట్లు,
యస్ కాశిరెడ్డి ఎం ఎల్ ఎ

పొదిలి ఆస్పత్రి డాక్టర్

ఆర్యా,

పొదిలి, తాలూకా కేంద్రం డాక్టరు ఆరునెలల క్రితం ఉన్నతవిద్యాభ్యాసంకోసం వెళ్లారు ప్రభుత్వము యింతవరకు వేరే డాక్టరును నియమించలేదు

జిల్లా కేంద్రానికి 100 మైళ్ళ దూరంలోవుంది పొదిలి వెనకబడిన ప్రాంతము తాలూకా కంతటికీ వున్న ఆస్పత్రియిదే

వైద్యశాఖా డైరెక్టరుకు 5 నెలల క్రితము జాబువ్రాశాను దర్శిడాక్టరు వారానికి 2 సార్లు వచ్చిపోతేటట్లు వుత్తర్వులు పంపారు డాక్టరును నియమించమని మరల వ్రాశాను డాక్టర్లు లేరు ప్రభుత్వం వుత్తీర్ణులైన డాక్టర్లను యివ్వగానే పంపిస్తామనివ్రాశారు

గత అసెంబ్లీ సమావేశకాలంలో డైరెక్టరుతో మాట్లాడగా నియమిస్తామన్నారు ఇటీవల మరల జాబు వ్రాశాను నూతన డాక్టర్లను ప్రభుత్వం యివ్వగానే వేస్తామన్నారు

ఇప్పుడు పొదిలిలోనేకాక తాలూకాలో కూడా లేరు జిల్లా ఆస్పత్రి (నెల్లూరు)లో కూడను డాక్టర్ల కొరత

జిల్లా కేంద్రానికి దూరప్రాంతంలో వున్న తాలూకాకు, పొదిలి కేంద్రాలకు మెడికల్ ఆఫీసర్లను యికనైనా నియమిస్తారా? ఇట్లు,

యస్ కాశిరెడ్డి, ఎం ఎల్ ఎ
పొదిలి

గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కుక్క ఘటన-ప్రభుత్వం వింతవైఖరి

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ జనరల్ ఆసుపత్రులలో పుట్టిన పసిపిల్లలకు కుక్కలవల్ల ఏర్పడుచున్న ప్రమాదాలను గురించి ప్రదేశ్ సమాచారశాఖా డైరెక్టరుచేసిన పత్రికాప్రకటన "ఆడలేని నాట్యకత్తె మద్దెలవానిని నిందించి నట్లున్న"ది నిర్లక్ష్య పరులైన అధికారులను శిక్షించుటకు బదులు వారిని సమర్థించుతూ ఇటువంటి పత్రికా ప్రకటనలు జారీచేయుటం చాల గర్హనీయమూ, హాస్యాస్పదమూ అసలు రోగులు కుక్కలను వెంటబెట్టుకొని ఆస్పత్రులకు రావటము ఎక్కడా జరగదు. అట్లు ఎక్కడన్నా జరిగితే ఏ ఐశ్వర్యవంతులలో అయివుంటారు అట్లు తీసికొని వచ్చినను వారు విచ్చలవిడిగా వదలరు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క జనరల్ ఆసుపత్రులేగాక మరి ఎన్నో మిషన్ ఆసుపత్రులు, నర్సింగ్ హోములు వున్నవి కాని ఇప్పటివరకు ఆ ఆసుపత్రులలో కుక్కలవల్ల పసిపిల్లలకు ప్రమాదం ఏర్పడటం ఇంతవరకు జరగలేదు కారణం అక్కడి ఆసుపత్రి అధికారులు చాలా మెళకువగా వుండటమే అలాంటప్పుడు జనరల్ ఆసుపత్రుల అధికారులు ఎంత మెలకువగా వున్నా ప్రసూతి గదులలోనికి కుక్కలు రహస్యంగా రాకుండ అరికట్టడం సాధ్యంకాదు అని ప్రకటించుటం చాల అవమానకరం,

ఇటువంటి ప్రకటనలు అధికార వర్గంలో మానవత్వమే లోపించిందని తెలుపుతాయి ఇప్పటికైనా ప్రభుత్వం తమ తప్పు గుర్తెరిగి గుంటూరు జనరల్ ఆసుపత్రిలోని ఘటనకు కారకులైన అధికారులను నిర్దాక్షిణ్యంగా శిక్షించితే తప్ప తిరిగి ఇటువంటి దుస్సంఘటనలు జరగవు ఇట్లు,

ఎం కె చందం,
రైల్‌పేట, గుంటూరు

పాముదుర్తి పోలింగ్ స్టేషన్ మార్పు ఆవశ్యకత

ఆర్యా,

అనంతపురం జిల్లా పెనుగొండ తాలూకా పాముదుర్తి పోలింగు స్టేషనులో 13 గ్రామాల ఓటర్లు పాల్గొని పోలుచేయవలెను 5-4 మైళ్ళ దూరం గ్రామాల వోటర్లు వచ్చి యిక్కడ ఓటు చేయవలెను. రెండు సాధారణ ఎన్నికల్లో సుమారు సగంమంది వోటు చేయుటకు రాలేదు

రెండవది పాముదుర్తికి వోట్లు వేయను ఎవరూ స్వేచ్ఛగా రారు 1955 ఎన్నికల్లో పోలింగుకు వస్తున్న జనాన్ని పాముదుర్తి రెడ్ల రాడీలు నడిత్రోవలో వెళ్ళి చాలామందిని చితుకగొట్టారు. ప్రమాదస్థితిలో వున్నవారిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో 14 మందిని చేర్పిన విషయం, స్త్రీల నగలుకూడా దోచుకున్న విషయం జగమెరిగిన సంగతి

కనుక ఈ గ్రామాలన్నిటికి రెండు మైళ్ళలోపల అన్నిటికి కేంద్రంగావున్న గవిశవారిపల్లిలో పోలింగ్ స్టేషను ఏర్పాటు చేస్తే అన్నివిధాల అనుకూలంగావుంటుంది పై గ్రామముల ప్రజలు భారత ఎన్నికల కమిషనరుకు మహజరు పంపుచున్నారు ఆ విధంగా పోలింగు కేంద్రాన్ని మార్చవలెనని ప్రార్థన.

ఇట్లు,
యస్ గనేశాచార్, బుక్కపట్నం.

రేడియో

ఆదివారం, అక్టోబరు 29
శక 1883 కార్తీక 7

విజయవాడ

337 1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 భక్తిరంజని త్యాగరాజకృతులు, 6-55 ప్రసార విశేషాలు, 7-0 తె వా, 7-15 ఆకాశవాణి సంస్కృత కార్యక్రమం (హైద), 7-30 త్యాగరాజ కృతి సమాహారం, 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం వా, 8 15 హిం వా 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమం; 9-0 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 ద్వారం రమణకుమారి, 1-0 వినాయకశీతం, 1-30 లలిత సంగీతం, వింజమూరి సరస్వతి; 1-50 తె వా, 2-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము III

3-0 హైదరాబాద్ వలె, 4-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 గ్రాం వా, 6-15 గ్రామ సంఘాల కార్యక్రమం, 7-0 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-0 చవలవాడ సుబ్బయ్య వయొలిన్, కె సింహాచలశాస్త్రి మృదంగం, 9-0 ఆం వా, 9-15 లలిత సంగీతం వింజమూరి సరస్వతి, 9-45 శ్రీనాథ యుగం (హైద), 10-15 తెలుగు అక్షరాలు: ఉద్యమం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని: (వివిధ); 6-55 కార్యక్రమ వివరణ, 7-0 తె వా; 7-15 ఆకాశవాణి సంస్కృత కార్యక్రమం; 7 30 రత్నాకర్ పర్వీన్ సరోద్; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం వా; 8-15 హిం వా, 8-30 ఇండియన్ మార్చ్ ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీతం, 8-45 పిల్లలకు పాటలు; 9-30 టి టి సీత, సీత శ్రీరామకృష్ణ వయొలిన్, అట్లూరి వెంకటేశ్వరరావు మృదంగం, 10-0 తెలుగు అక్షరాలు; 11-0 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12-30 చిత్రగీత్, 1-0 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1-45 వినోద సంగీతం, 1-50 తె వా, 2-0 ప్రాదేశిక సుగమ సంగీత్, 2-10 ఉ వా, 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమం, 3-0 కొత్త గోకుల నాటి, 4-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయవార్తలు, 6-15 నగరవాణి, 7-0 తె వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-0 చిత్రసీమ, 9-0 ఆం వా, 9 15 ఉ వా; 9-45 సుబద్ధ సంగీత్, 10-0 వాద్యబృందం నిలయ విద్వాంసులు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - బి

49 02 మీ (6120 కిలోసై)

ఉదయం 6-30 హైద ఎ వలె, 8-45 టి టి సీత, సీత శ్రీరామకృష్ణ వయొలిన్, అట్లూరి వెంకటేశ్వరరావు మృదంగం, 9-30 ప్రసార సమాప్తి

40 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హైద ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైద ఎ వలె; 4-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం 6-0 హైద ఎ వలె 6 15 [illegible] కార్యక్రమం గొల్ల కలాపం, 7-0 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పదం జావళి, తిల్లానా నిలయ విద్వాంసులు, 8-0 హైద ఎ వలె, 9-15 రాగచ్ఛాయ భూపాల ఉదాహరణాత్మక ప్రసంగం, 9-30 హైద ఎ వలె, 9-45 పోతన యుగం నాటిక, రచన విశ్వనాథ సత్యనారాయణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ - బి

1420 కిలోసై

ఉదయం 6-45 సంకీర్తనం, 7-0 తె వా, 7-15 సంగీత మంజరి, 7-30 మ ఎ వలె, 8-0 ఆం వా, 8 15 మ ఎ వలె, 9-15 ప్రసార సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

మధ్యాహ్నం 10-45 ఆటవిడుపు, 11-30 [illegible] మహిళామణుల కార్యక్రమం, 12-0 [illegible] కన్నడమున కార్యక్రమం, 1-0 వాద్యగోష్ఠి, 1-30 ఆం వా, 1-50 తె వా 2-0 మధుర గీతం, 3-0 మ ఎ వలె, 4-0 ప్రసార సమాప్తి

214 3 మీ (1420 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6-0 ఆం వా, 6-5 మ ఎ వలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 [illegible], 7-0 తె వా, 7 15 వాద్యగోష్ఠి, 9-0 ఆం వా, 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి

ఏలూరులో కొత్తగా పెంచిన పన్నులు వసూలుచేయరాదు

మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

ఏలూరు, అక్టోబరు 25

ఏలూరు మునిసిపాలిటీలో ఈ మధ్య కొత్తగా హెచ్చింపబడిన పన్నులను వసూలు చేయరాదని కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది

కమ్యూనిస్టు, స్వతంత్ర, ఇతర సభ్యులు కలిగిన ప్రతిపక్షం ఇచ్చిన రిక్విజిషను నోటీసును అనుసరించి యీ సమావేశం జరిగింది వైస్‌చైర్మన్ శ్రీ నరహరిశెట్టి సూర్యనారాయణ గారు అధ్యక్షత వహించారు

1961 లో జనరల్ రివిజనులో కాల్క్యులేషను ఆఫీసర్లచే విధించబడిన పన్నులు ఒకదానితో మరొకదానికి సంబంధంలేకుండా, చట్టంలోని సూత్రాలకు వ్యతిరేకంగా నూ, హెచ్చుతగ్గులకు విరుద్ధంగా ఉన్నవనీ, యింటి పన్ను అప్పీళ్ళపై కౌన్సిలు వారి తుదినిర్ణయం కూడా చూడకుండా తక్కువగా ఉన్నదనే కారణంతో హెచ్చించినారనీ, హెచ్చించుటలో నిర్దిష్టమైన కారణాలు చెప్పలేదనీ, రాష్ట్రం మొత్తంమీద యీ మునిసిపాలిటీలోనే పన్నురేటు హెచ్చనీ, అధిక జీవన ప్రమాణం దృష్ట్యా ప్రజలు భరించలేరు గనుక రివిజనులో విధించబడిన పన్నులు వసూలు చేయకూడదనీ, రివిజనుకు పూర్వం ఉన్న పన్నులు వసూలు చేయాలనీ, పన్ను చెల్లించకుండా అప్పీళ్లు తీసికోవలసిందిగా [illegible] తీర్మానంలో కోరారు

16వ తేదీన జరిగిన రిక్విజిషను సమావేశంలో మొత్తం కౌన్సిల్ సభ్యులు 32 మందిలో 18 మంది ప్రతిపక్షం గానూ 14 మంది కౌన్సిలర్లు అధికార పక్షంగానూ ప్రదర్శితమవుటచేత ఈ తీర్మానం ఏకగ్రీవ ఆమోదాన్ని పొందింది

ఏలూరులో కవిసమ్మేళనం

ఏలూరు, అక్టోబరు 25

విశ్వకవి రవీంద్రుని శతజయంతి సందర్భంలో విజయదశమి నాడు కేంద్ర మంత్రి శ్రీ బి గోపాలరెడ్డిగారి అధ్యక్షతన వెంకట్రామా టాకీస్‌లో కవి సమ్మేళనం జరిగింది సమ్మేళన సంఘ కార్యదర్శి శ్రీ బి నారాయణరావు గారు స్వాగతవచనం పలికారు శ్రీయుతులు ఆచంట జానకిరామ్, సామవేదం జానకిరామశర్మ, బొడ్డు బాపిరాజు, శంకర శ్రీరామారావు, సామవేదం జానకి రామశాస్త్రి, కె శ్రీరామచంద్రమూర్తి, పి చిన వీరలింగం, యస్ సత్యనారాయణ, బి బి నరసింహారావు మొదలైనవారు సమ్మేళనంలో పాల్గొని తాము రచించిన రచనలు చదివారు కుమారి వెంకట్రామపాటి లలిత రవీంద్ర గీతావళిని పాడారు

అధ్యక్షులు ప్రసంగిస్తూ తాము ప్రతిభావంతమైన రచనలు విన్నామని, రచయితలు ఉన్నత స్థాయిలో రచనలు చేశారని, సమ్మేళనం చాలా హుందాగా నడచిందని శ్లాఘించారు

(వి. వి)

బజారు ధరలు

విజయవాడ, అక్టోబరు 27
(మధ్యాహ్నం గం 1 వరకు)

బంగారం		
మేలిమి పొట్లా		146 8 0
నాగు		146 0 0
నవరసు		98 8 0
వెండి: 100 తులములు		285 0 0
1 తులము		2 6 0
ధాన్యం (కొత్తవి)		
[illegible] (75 కి)		38 0 0
సంకరసన్నాలు		31 0 0
అక్కుళ్లు		27 8 0
కుసుమ		,,
బియ్యం (కొత్తవి)		
[illegible] (75 కి)		74 0 0
సంకరసన్నాలు	64 0 0	65 0 0
అక్కుళ్ళు		59 0 0
కుసుమ		59 0 0
అపరాలు		
మినుములు (100 కి)		58 8 0
కందులు (100 కి)	30/-	34 0 0
పెసలు [కొత్తవి]		48 0 0
సెనగలు (పంజాబు)92కి		40 0 0
ధనియాలు (40కి)	27/-	28/-
ఉలవలు (100 కి	30-0-0	41 0 0
ఆముదాలు (75కి)		52 10 0
పంచదార(ఉయ్యూరు)		118 0 0
కొబ్బరినూనె డబ్బా 1½ వ		39 12 0
ఉల్లి 10 కి		9 8 0
బెల్లం 11 20 కి.	8 4 0	6 4 0
మిర్చి 10 కి(కొత్త)	16/-	18 0 0
వెల్లుల్లి ,,	8 0 0	8 8 0
చింతపండు(10కి)	7 0 0	9 0 0
కప్పలుసావు ,, వ		34 8 0
గోధుమ	60 0 0	64 0 0
వేరుసెనగనూనె 10 కి		18 0 0
నెయ్యి 160 తులములు		37 8 0
కొబ్బరికాయలు 1000		265 0 0
తవుడు 2 వ పట్టు		8 0 0
తవుడు 3 వ పట్టు		14 0 0

నూజివీడులో ఆర్ టి సి ఎంప్లాయీస్ ఆఫీసు ప్రారంభం

నూజివీడు, అక్టోబరు 15

నూజివీడు డిపో ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల నూజివీడులో జిల్లా కార్యదర్శి శ్రీ వై వి రావు గారి అధ్యక్షతన జరిగింది యూనియన్ ఆఫీసు ప్రారంభించి పతాకోత్సవం జరిపారు.

సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ శ్రీ ఫరీద్ పాల్గొన్నారు

తర్వాత డిపో కమిటీ కన్వీనర్ గా శ్రీ కృష్ణమూర్తి గారినీ, కమిటీ సభ్యులుగా శ్రీయుతులు ఆర్ లక్ష్మయ్య, ఎ నరసింహారావు, పి వి [illegible] రావు, టి సుబ్బారెడ్డి, కె సత్యనారాయణ, కె వీరవెంకయ్య, వి సత్యనారాయణ, సి హెచ్ కోటయ్య, ఎల్ వెంకటేశ్వరరావు ఎం జి కృష్ణంగార్లను ఎన్నుకొన్నారు

రైల్వేల ఉపమంత్రికి అనకాపల్లి వర్తకసంఘం విజ్ఞప్తి

అనకాపల్లి, అక్టోబరు 18

రైల్వేల డిప్యూటీమంత్రి శ్రీ రామస్వామిగారికి మొన్న అనకాపల్లి వర్తక సంఘమువారు ఒక స్వాగతపత్రం సమర్పించారు. మంత్రి అనకాపల్లి వర్తక సంఘమువారి ఉచిత ప్రశంసా [illegible] శారద గ్రంథాలయము సందర్శించారు. సంఘ కార్యదర్శి శ్రీ గ్రంధి రామస్వామిరావు గారు మంత్రిని సభికులకు పరిచయం చేశారు. స్వాగతపత్రంలో బెల్లం వ్యాపారమునకు తగిన తరుణంలో వాగన్ల సరఫరా, రైల్వే ప్రయాణీకులకు కావలసిన సదుపాయములు, ఆంధ్రదేశానికి రైల్వే [illegible] మొదలైన అనేకములు కోరినారు. మంత్రి సమాధానమిస్తూ [illegible] మండలము అసాధ్యమని, ఇతర అంశములు గురించి శ్రద్ధగా పరిశీలింతునని తెలియజేశారు శ్రీ కొల్లూరు [illegible] వందన సమర్పణతో సభ ముగిసింది. అనంతరంవిందు జరిగింది

సినిమా హాలు మేనేజరుపై కేసు కొట్టివేత

రామచంద్రపురం, అక్టోబరు 24

రామచంద్రపురంలోని కిశోర్ టాకీస్ మేనేజరు శ్రీ వి యస్ రాజాగారిపై ప్రాసిక్యూటర్లు పెట్టిన కేసును రామచంద్రపురం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ భగీరథరావు కొట్టివేశారు

శ్రీ రాజాగారు మేనేజరుగా ఉన్న థియేటరుకు సంబంధించిన డబ్బును, ఆస్తిని అపహరించారని ప్రాసిక్యూటర్లు పోలీసుద్వారా కేసు పెట్టించారు ఇది గత సంవత్సరం జరిగింది

ఈ ఆరోపణలన్నీ పూర్తిగా అసత్యాలని శ్రీ వి యస్ రాజాగారి తరపున శ్రీ శర్మ, బంగారురాజు, పి వి ఆర్ శర్మ, డి వీర్రాజు గారలు వాదించారు దీర్ఘకాల విచారణ జరిగిన పిమ్మట ఆరోపణలు నిరాధారమైనవంటూ మేజిస్ట్రేటు ఇటీవలనే కేసు కొట్టివేశారు

విజయనగరం ప్రెస్ కార్మిక సమావేశం

విజయనగరం, అక్టోబరు 25

విజయనగరం ప్రెస్ కార్మికులు 12వ తేదీన సమావేశమై యిదివరకు పనిచేస్తున్న అడ్‌హాక్ కమిటీని రద్దు పరుస్తూ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు ఈ దిగువవారు ఆయా స్థానాలకు ఎన్నికైనారు

శ్రీయుతులు చిన్నపల్లి పైడితల్లి (గౌరవ అధ్యక్షుడు), బొబ్బిలి సత్యనారాయణ (అధ్యక్షుడు), వజ్జి చిన్నారావు (ఉపాధ్యక్షుడు), కానపల్లి సూర్యారావు (కార్యదర్శి), కె సత్యనారాయణ (ఉపకార్యదర్శి), నాగిరెడ్డి సూర్యనారాయణ (కోశాధికారి)

వీరు గాక మరి 9 మంది కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు తమ యూనియన్‌ను ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్స్ యూనియన్‌కు అనుబంధ సంస్థగా చేయాలని నిర్ణయించారు

గుంటూరు తంతితపాలా శాఖ క్రీడోత్సవాలు

గుంటూరు, అక్టోబరు 25

గుంటూరు తంతి తపాలాశాఖ ఆధ్వర్యాన క్రీడోత్సవాలను నేటి ఉదయం హిందూ కాలేజి ప్రిన్సిపాలు శ్రీ వి సుబ్బారావు గారు ప్రారంభోత్సవం చేశారు పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో ప్రారంభమైన యీ ఆటలు 29 వ తేదీ వరకు జరుగుతాయి

ఆఖరు రోజున సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి (వి. వి)

విజయవాడ విశేషాలు

ప్రభుత్వపాలిటెక్నిక్‌లో ఐరాస దినోత్సవం

విజయవాడ, అక్టోబరు 24

విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఐరాస దినోత్సవం జరిపారు కళాశాల ప్రిన్సిపాల్ ఐరాస పతాకను ఎగురవేయటంతో కార్యక్రమం ప్రారంభమైంది

ఐరాస ఆవశ్యకతను గురించి, సాధించిన విజయాలనుగురించి ప్రిన్సిపాల్ ప్రసంగించారు.

శాంతి చిహ్నంగా రెండు పావురాలను ఎగురవేశారు

ప్రథమ బాల్ బాడ్ మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

విజయవాడ, అక్టోబరు 25

కృష్ణాజిల్లా బాల్ బాడ్‌మింటన్ సంఘం ఆధ్వర్యాన నవంబరు 3,4,5 తేదీలలో విజయవాడ సోషల్ క్లబ్ నందు బాల్‌బాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయి ఈ పోటీలలో మంచిఆటగాళ్ళు స్టేట్ సెలక్షన్‌కు పంపబడుతారు. దరఖాస్తులు అక్టోబరు 30 వ తేదీలోగా పంపవలెను. వివరములకు శ్రీ కె వి. కృష్ణయ్య, [illegible] ఆండ్ డిస్ట్రిబ్యూటర్స్, గాంధీనగరం విజయవాడ-3 అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

"సిద్ధార్థ కళాసమితి" నాటక ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 20

శ్రీ సుంకర కనకారావు గారి అధ్యక్షతన ఇటీవల "సిద్ధార్థ కళాసమితి" వారిచే శ్రీ జి. యం సోమయాజులు రచించిన "నన్ను పెంచిన నాలుగు చేతులు" అను నాటకం ప్రదర్శించబడింది

నాటక కళను గురించి శ్రీయుతులు మోతే సుబ్బారావు, [illegible] సుబ్బారావు, ఎ లక్ష్మీనారాయణ, జగన్నాధరావు గార్లు ప్రసంగించారు

సమితి కార్యదర్శి శ్రీ ఎ వి ప్రసాద్ స్వాగతం చెప్పగా శ్రీ యస్ వి సుబ్బారావు వందన సమర్పణ చేశారు

అనారోగ్య పరిస్థితి

విజయవాడ, అక్టోబరు 26

శ్రీ డి బుచ్చిరాజు(విజయవాడ-2) గారు ఇలా వ్రాస్తున్నారు

విజయవాడలో కుష్టురోగుల సంచారము నానాటికి ఎక్కువ యగుచున్నది. నగరం మధ్య - కుష్టురోగులు రోడ్లవెంబడి సంచరించుచూ ప్రజలకు నిరోధము కల్పించుటయే గాక రైల్వే స్టేషన్ - మార్కెట్లు - కాఫీ హోటళ్లు - సినిమాథియేటర్లు - సెంటర్ల వెంట అడుగులు, ఆఫీసుల ప్రక్కలను, బస్ స్టాండ్ మీదను నివాసములు ఏర్పాటు చేసుకొనుచున్నారు. కుష్టురోగుల సంచారమువలన అంటు వ్యాధులు వ్యాపించుచున్నవి. అనేక మురుగుకాల్వలతో, దోమలతో బాధ పడుచున్న నగరవాసులకు, మరల వరాహ విహారముల అటంకములే కాకుండ వ్యాధులు వృద్ధియగుచున్నవి విజయవాడలో తరచు కలరా, మశూచి మున్నగు వ్యాధులు ప్రబలుచున్నవి మురికిపేటల ప్రాంతములను శుభ్రపరచి, వ్యాధినిరోధక పదార్థములను తరచుగా వాడుచూ ఎప్పటి కప్పుడు చల్లించి, డిపోలను ఎక్కువచేసి ప్రజారోగ్యమును కాపాడవలయును

ప్రభుత్వము విజయవాడపై శీతకన్ను చూపక హైదరాబాద్‌లో వలె- కుష్టురోగుల-భిక్షకుల కొరకు [illegible] అజిత్‌నగర్‌లో ప్రత్యేకముగా పునరావాసము కల్పించి వారి వృత్తివిద్యలు, [illegible] అవసరమవుతవి. [illegible] రోడ్డు పేవ్‌మెంట్లు బజారును తొలగించి ప్రజాసంచారమునకు అటంకము లేకుండా చేయవలెను. పశువులను రోడ్లపై విడచిన వారిపై తగినచర్య తీసుకోవలెను

శిస్తులో పంచాయతీలకు వాటా: ప్రభుత్వయంత్ర సద్వినియోగం

పంచాయతీరాజ్యా సఫలతకు సూచనలు

చిల్కూరు, అక్టోబరు 24

నల్లగొండజిల్లా చిల్కూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ డి నారాయణరావుగారిలా వ్రాస్తున్నారు

నవంబరు ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశమంతటా పెద్దఎత్తున రెండవ పంచాయతీ రాజ్య వార్షికోత్సవాలు జరుపుకోబోతున్నారు. ఈ సమయంలో గ్రామపంచాయతీల, ప్రణాళికల ప్రజల పరిస్థితులను ఒకసారి పరిశీలించుకోవడం అవసరం పంచవర్ష ప్రణాళికలవల్ల జాతీయాదాయం సగటున పెరిగిందే కాని పేదల జీవనంలో అది కనిపించటం లేదు.

పాలకవర్గ పార్టీకి ప్రభుత్వ యంత్రం పూర్తిగా లొంగిపోయింది సామాన్య ప్రజలకు, ప్రతిపక్ష పార్టీలకు నేటి యీ ప్రభుత్వ యంత్రంపైన అవిశ్వాసం రోజురోజుకు పెరిగిపోతున్నది

గ్రామ స్వరాజ్యం అంటే క్రింది యూనిటు అయిన గ్రామ పంచాయతీ పరిపాలన అని అర్థం కాని అది పేరు మాత్రంగానే వుంది గ్రామాభివృద్ధికి సంబంధించిన అధికారములు గ్రామపంచాయతీలకు యివ్వబడినవే కాని, అందుకుతగిన ఆర్థిక వనరులు మాత్రం కనుపించుటలేదు. కొద్దిపాటి ఆదాయంతో గ్రామ పంచాయతీలు ఏవిధం గ్రామాభివృద్ధిని సాధించలేకపోతున్నవి అందుకు కనీసం భూమిశిస్తునుండి, లోకల్ సెస్సునుండి తగుమేరకు గ్రామపంచాయతీలకు కేటాయించవలసిన అవసరం ఎంతైనా వుంది

అందువల్ల ప్రభుత్వం [illegible] ఎదుంచా గ్రామ రాజ్యాం సార్థకం కావాలంటే, నాటి ఆదర్శం నెరవేరాలంటే గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం తగిన ఆర్థిక వనరులను ఏర్పరచాలి గ్రామాభివృద్ధికి గాను పనులు, పరిశ్రమలు వివిధ స్కీములను చేసిగా గ్రామ పంచాయతీల ద్వారా అమలు చేయించాలి ఇలాగే గ్రామ పంచాయతీలు తమ కార్యక్రమాల నిర్వహణలో వస్తున్న ఆటంకాలను పరిష్కారము చేయుటలో ప్రభుత్వంతగు శ్రద్ధ వహించుటలేదు స్థానికాధికార వర్గాలు [illegible] పెద్ద ప్రజల చేతిలో వున్న పంచాయతీలు ఆయా గ్రామ భూస్వాముల దౌర్జన్యాలకు లొట్టువోలేకపోతున్నాయి. ధనిక వర్గాలు పంచాయతీ చట్టాలను బాహాటంగా ధిక్కరించుచున్నా తగుచర్యలు తీసుకోబడుటలేదు ముఖ్యంగా ప్రతిపక్షాల చేతులలో వున్న పంచాయతీలపైన జరుగు తున్న దాడులు పూర్తిగా అన్యాయం చేయబడుతున్నవి ఈ సమస్యలలో పోలీసు యంత్రాంగంలో కాముకేశ, పంచాయతీలు వేరు అనే ధోరణి ఏర్పడి వున్నది ఈ ధోరణిని త్వరలో సవరించ వలసివుంటుంది లేకుంటే గ్రామపంచాయతీలు స్వతంత్రంగా పని చేయని చెప్పవలసి వుంటుంది

ఆలకూరపాడు గ్రామంలో పోలియో

ఆలకూరపాడు, అక్టోబరు 28

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా ఆలకూరపాడు గ్రామంలో నాలుగు రోజుల నుండి పోలియో వ్యాధి వ్యాపించింది ఏడేండ్ల బాలిక కాళ్ళు, చేతులు పడిపోయాయి ఆమెను ఒంగోలు ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు కాని ఇంతవరకు కోలుకోలేదు

ఆలకూరపాడు యువజన సమావేశం

ఆలకూరపాడు, అక్టోబరు 28

ఒంగోలు తాలూకా ఆలకూరపాడు గ్రామ యువజన సమావేశం నిన్న శ్రీ కోటిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది 30 మంది హాజరైనారు గ్రామ సంఘంలో 100 మందిని చేర్పించి సంక్రాంతినాడు గ్రామ యువజన మహాసభ జరపాలని నిర్ణయించారు

ఈ క్రిందివారితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు అధ్యక్షులు శ్రీ పి రామారావు, కార్యదర్శి శ్రీ పి నాగభూషణం, కోశాధికారి శ్రీ షేక్ సుభాన్ సాహెబ్, మరో తొమ్మిది మంది సభ్యులు

మోపర్రు పశువైద్యశాల

మోపర్రు, అక్టోబరు 24

మోపర్రులో పశువైద్యశాలకు శ్రీ కాలాది శేషయ్యగారు ఈ నెల 20 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు అధ్యక్షులు శ్రీ కోగంటి వెంకటరామయ్య గారు సభకు అధ్యక్షత వహించారు నిడుబ్రోలు పశువైద్యశాల డాక్టరు శ్రీ పట్టాభిరామమూర్తిగారు పశువైద్యం చికిత్సలో నూతన విధానం గూర్చి ఉపన్యసించారు శ్రీ కొడాలి లక్ష్మీనారాయణగారు ప్రాచీన కాలంలో భారత పశువైద్యశాలలను గూర్చి ఉపన్యసించారు

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పాలడుగు సుబేలరావుగారు తేనీటివిందు చేశారు.

విప్పర్లపల్లె యువజన సమావేశం

విప్పర్లపల్లె, అక్టోబరు 24

నరసరావుపేట తాలూకా విప్పర్లపల్లె యువజన సమావేశం అక్టోబరు 19 వ తేదీ శ్రీ నాయుని మస్తానురావుగారి అధ్యక్షతన జరిగింది జిల్లా యువజన సంఘ అధ్యక్షులు శ్రీ సాగిరెడ్డి వెంకటేశ్వరరావుగారు సమావేశంలో పాల్గొన్నారు ఈ సంఘానికి శ్రీ నాయుని మస్తానురావు అధ్యక్షులుగా, శ్రీ గాడె వెంకటేశ్వరరెడ్డి కార్యదర్శిగా ఎన్నికైనారు

పెండ్లి కానుక

వెంకన్నపాలెం, అక్టోబరు 28

నెల్లూరుతాలూకా [illegible] వెంకన్నపాలెం గ్రామంలో శ్రీ ఆలం శెట్టి శేషయ్య, వజ్రమ్మ గార్ల వివాహ సందర్భంలో వధూవరులు కమ్యూనిస్టు పార్టీకి రు 6 లు విరాళమిచ్చారు

శ్రీ అంబటి పెదమట్టయ్య హఠాన్మరణం

దాచేపల్లి, అక్టోబరు 26

గురజాల తాలూకా దాచేపల్లి గ్రామ కాపురస్థులు శ్రీ అంబటి పెదమట్టయ్య గారు ఈనెల 19వ తేదీ ఉదయం గుండె ఆగి అకస్మాత్తుగా చనిపోయారు వీరు 1948నుండి 1959 వరకు కమ్యూనిస్టుపార్టీ సభ్యులుగానూ, తరువాత సానుభూతిపరులుగాను ఉండేవారు

శ్రీ గుంటూరు వెంకటరెడ్డి ఆకస్మిక మరణం

నల్లపాడు, అక్టోబరు 17

గుంటూరు తాలూకా నల్లపాడు గ్రామ పంచాయతీ మాజీ అధ్యక్షుడు శ్రీ గుంటూరు వెంకటరెడ్డిగారు అక్టోబరు 18 వ తేదీన ఆకస్మికంగా మరణించారు

వారి మృత శరీరాన్ని పుర వీధులలో ఊరేగించారు

తదుపరి యువజనసంఘంవారు సంతాపసభ జరిపారు.

భీమవరం భక్తలలిత కళాసమితి 9 వ వార్షికోత్సవం ఈనెల 28వ తేదీ సాయంత్రం వర్తకసంఘ భవనంలో జరుగుతుంది

ధర్మసాగరం పంచాయతీ ఎన్నిక సక్రమమైనదనితీర్పు

కాంగ్రెస్ నాయకుని దరఖాస్తు త్రోసివేత

వరంగల్లు, అక్టోబరు 25

వరంగల్లుజిల్లా ధర్మసాగరం పంచాయతీబోర్డుకు 1961 జనవరిలో జరిగిన ఎన్నిక చెల్లనేరదని గ్రామకాంగ్రెసు నాయకుడు, మాజీ పంచాయతీ అధ్యక్షుడూ అయిన శ్రీ రావుల ముకుందారెడ్డి పెట్టుకున్న ఎన్నికల దరఖాస్తును 21 వ తేదీన ఎన్నికల ట్రిబ్యునల్ త్రోసివేస్తూ తీర్పిచ్చింది ఎన్నిక సక్రమమేననీ, ప్రతివాదులకు ఖర్చులు కూడా చెల్లించాలనీ తీర్పివ్వబడింది

ధర్మసాగరం గ్రామపంచాయతీకి యీ సంవత్సరం జనవరిలో ఎన్నికలు జరిగాయి మొత్తం 13 సీట్లలో 11 సీట్లు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు గెలుచుకున్న విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే (వి. వి)

కృతి సమర్పణ

కలువపాముల, అక్టోబరు 24

కృష్ణాజిల్లా కలువపాముల మాధ్యమిక పాఠశాల ఆవరణలో డాక్టరు శ్రీ పురనేని వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన శ్రీ చలసాని లక్ష్మీనారాయణశర్మ గారు రచించిన "[illegible]" అను కృతి సమర్పణోత్సవం జరిగింది కృతిభర్త శ్రీ వెల్లంకి సీతారామయ్యగారు కృతికర్తను నూతన వస్త్రాలు బహూకరించి పూలమాలాలంకృతులను గావించారు శ్రీ కొల్లా కృష్ణారావుగారు గ్రంథావిష్కరణ చేశారు గ్రంథ ప్రాశస్త్యాన్ని గురించి పలువురు ప్రసంగించారు

కీ. శే. రామనాథబాబు జన్మదినోత్సవం

[illegible], అక్టోబరు 20

గుంటూరుజిల్లా [illegible] యార్లగడ్డ రామనాథోన్నత పాఠశాల ప్రాంగణంలో పాఠశాల పాలకసమితి ఆధ్వర్యాన కీ శే వై రామనాథబాబుగారి జన్మదినోత్సవం జరిగింది చీరాల వి ఆర్ ఎస్ కాలేజి లెక్చరర్ శ్రీ వి శంకరశాస్త్రి గారు రామనాథబాబుగారి [illegible] కొనియాడారు. సభకు శ్రీ బి నారాయణరావుగారు అధ్యక్షత వహించారు తెలుగు పండితులు శ్రీ బృందావనం రంగాచార్యులుగారు రామనాథబాబు గారికి "శ్రద్ధాంజలి"గా సాహితీసమితిపక్షాన వార్షిక సారస్వత సంచిక "బాలభారతి"ని సమర్పించారు

ఈ సంచికను శ్రీ జాగర్లమూడి లక్ష్మయ్యగారు ఆవిష్కరించారు

పోటీలలో నెగ్గిన విద్యార్థులకు శ్రీ జాగర్లమూడి శివరాం ప్రసాద్ గారు (కరస్పాండెంట్) బహుమతి ప్రదానం చేశారు

లారీ దుర్ఘటన

సిద్దిపేట, అక్టోబరు 20

సిద్దిపేటతాలూకా మందపల్లి గ్రామ సమీపంలో ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ లారీ ఒకవ్యక్తి మీదుగా పోవటంవల్ల అతడు వెంటనే మరణించాడు (వి వి)

బీహారువరదబాధితులకు తోడ్పడండి

విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 21

బీహారు వరదబాధితుల సహాయార్థం వెంటనే ధన, ధాన్య, వస్తురూపంలో వసూళ్ళు జరపాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి వి నారాయణరావు ఆంధ్రవిద్యార్థులకు విజ్ఞప్తి చేశారు

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ, ఎన్నికల కమిటీల సమావేశం లోగడ ప్రకటించినట్లు అక్టోబరు 28, 29 తేదీలలో గాక నవంబరు 6, 7 తేదీలలో విజయవాడలో పార్టీ జరుగుతుందని కార్యదర్శి శ్రీ టి కృష్ణమ్మగారు తెలియజేస్తున్నారు

◆ ◆ ◆

రేపల్లె తాలూకా, భట్టిప్రోలు బ్లాక్ (అద్దేపల్లి)లో రైతు సంఘ ఆధ్వర్యాన నవంబరు 9 వ తేదీన చెడుగుడు పోటీలు జరుగుతాయి ఈ పోటీలు గుంటూరు జిల్లా వారికి మాత్రమే పరిమితం పోటీలలో పాల్గొనేవారు తమ టీములు వివరాలతో సహా నవంబరు 5వ తేదీలోగా దరఖాస్తులను "శ్రీ వెలమర్తి భవానీశంకరప్రసాద్, కార్యదర్శి, అద్దేపల్లి పోస్టు,భట్టిప్రోలు" కు పంపాలి

* * *

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గసమావేశం ఈ నెల 30 న సాయంత్రం 3 గంటలకు జిల్లాపార్టీ ఆఫీసు (నెల్లూరు)లో జరుగుతుంది

* * *

తూర్పు గోదావరిజిల్లా యువజన సంఘ కార్యవర్గసమావేశం రామచంద్రపురం [illegible] నవంబరు 5 న జరుగుతుంది.

* * *

నెల్లూరుజిల్లా కావలితాలూకా [illegible] రైతుసభ ఈ నెల 31 వ తేదీ బోగోలుమజరా చింతలగిరివారి [illegible] గ్రామం ఫరద్ తెన్నారెడ్డి పాలెం గ్రామంలో జరుగుతుంది

* * *

గుంటూరు జిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం నవంబరు 10 వ తేదీ శుక్రవారం ఉ॥ 9 గంటలకు తెనాలి ట్రేడ్‌యూనియన్ ఆఫీసులో జరుగుతుంది

వనపర్తి ఎక్స్‌ప్రెస్ బస్సు

వనపర్తి, అక్టోబరు 26

అక్టోబరు 20 వ తేదీ ఉదయంనుండి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బస్సు నడుపబడుతున్నది ఆరోజున శ్రీ [illegible] గారు దీనికి ప్రారంభోత్సవం చేశారు ఇది ఉదయం 10 గంటలకు వనపర్తినుండి బయలుదేరుతుంది



American model
50 SHOT REVOLVER

మిమ్ములను మీరు దొంగల నుండి మరియు క్రూరమృగములనుండి రక్షించుకొనండి విహారములకు, ప్రయాణములకు నాటకములకు ఉపయోగపడును ఆటోమాటిక్‌గా 6 సార్లు ప్రేలును తేలికగలిగి మిరుమిట్లు గొల్పు ప్రేలుడుతో మిమ్ములను అపాయముల నుండి కాపాడును

ధర నెం 777 888
రు 8/ 10/-

50 రౌండ్ల ఆటోమాటిక్ రివాల్వర్ నెం 999 రు15/- 25 రౌండ్లుఉచితం అదనంగా 100 రౌండ్లు రు 5/- తోలుసంచి రు 6/ ,పోస్టేజి రు 2/

జాపనీస్ ఏజెన్సీ
అస్వామీ హౌస్ కవాస్‌జీపటేల్ స్ట్రీట్, బొంబాయి 1

సగంధరకంటె తక్కువకే
15 రోజుల వరకే
వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్విస్ నిర్మాణం 10 సంవత్సరములకు గ్యారంటీ సైజు 10½"

జ్యూయెల్ క్రోమ్ రు. ~~30~~ 38.
15 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~90~~ 48
17 జ్యూయెల్స్ క్రోమ్ రు ~~100~~ 58
21 జ్యూయెల్స్ క్రోమ్ రు ~~120~~ 68
[illegible] రోల్డుగోల్డు కేసు నిమిత్తం రు 5/ అదనం, తపాలా ఖర్చులు రు 2/ ఏజెంట్లు కావలెను ఇంగ్లీషులో [illegible] వ్రాయండి
ASHOK WATCH HOUSE,
1/5 Banaji St, BOMBAY-1

నకిలీలనుండి జాగ్రత్త పడండి

Asfa Agency,
45, Jangikar Street,
Bombay-3

మేము తయారుచేసే పాంపియాపిగ్‌మెంట్స్ మాదిరి నకిలీ సరకును ఆంధ్రలో తయారు చేయుచున్నవారిమీద సరియైనచర్య తీసుకొనుటకు ప్రయత్నం చేయుచున్నాము ఈ సందర్భములో, మా సరకు నాణ్యతకు పైనవుండే లేబిలు సరి చూడమని మా ఖాతాదారులకొక మనవి

INDIAN ANNAPURNA III EXPEDITION 1961
Under the auspices of
THE INDIAN MOUNTAINEERING FOUNDATION
Base Camp
April 5 1961
Dear Sir
We thank you for the products kindly donated by you
find them extremely useful and [illegible] our best compliments
Yours faithfully
Sd/-Lt M.S Kohli

THEN ON NEELKANTAN .
NOW ON NANDA DEVI !

PRABHAT STOVES AND LAMPS
in CAPT N KUMAR S team wh
Sh O P SHARMA planted
Bh [illegible] NEELKANTAN
peak and wi H K DANGS
team NANDA DEVI!
Fo m ly h fi t EVEREST
I C J GYAN SINGH S team
nd on ANNAPURNA in
L M S KOHLIS!
E ywh PRABHAT STOVES AND LAMPS
to gi e dependable satisfactory TOP se vic !

Prabhat

PRABHAT (STOVES & LAMP) PRODUCTS CO PRIVATE LTD
NOBLE CHAMBERS PARSEE BAZAR STREET FORT BOMBAY 1

K 818.

బొంబాయి రేవులో 800 మంది కార్మికుల సమ్మె

బొంబాయి, అక్టోబరు 25

పడవల్లో నుండి రైల్వే వ్యాగన్లలోకి నేరుగా యంత్రాల సహాయంతోనే ఆహార ధాన్యాలను దింపుతున్న పద్ధతికి వ్యతిరేకంగా బొంబాయి రేవులోని 800 మంది కార్మికులు నేడు సమ్మె చేశారు.

ఆరుగంటలపాటు సమ్మెచేసిన అనంతరం సెంట్రల్ లేబర్ కమిషనర్ [illegible] కలుగచేసుకొన్న ఫలితంగా [illegible]ర్మికులు సమ్మెను విరమించారు.

వ్యాగన్లలో యంత్రాలద్వారా సరుకు దింపినందువల్ల కార్మికులకు పని లేకుండా పోతుందిగనుక ఈ పద్ధతికి బొంబాయి రవాణా రేవుకార్మికుల యూనియన్ వ్యతిరేకం.

సోవియట్
చలన చిత్రోత్సవం
విజయవాడ లీలామహల్
తప్పక చూడండి
నేడూ - రేపూను

28 తేదీ 3 ఆటలు
29 న 3-30 6-30 లకు
FORTY FIRST
(నలభై ఒకటి)
సోవ్ కలర్ మాస్‌ఫిలిం
(ఇంగ్లీషులోనికి డబ్బింగ్)

ఒకయువతి తన శత్రువును ప్రేమించిన పటుతరమైన కథ

నటీనటులు: ఇజోల్డా ఇజ్విట్‌స్కాయా ఒలెగ్ స్ట్రిజెనోవ్ పత్రికాభిప్రాయాలు "బాలమంచిచిత్రం (డెయిలీమెయిల్ లండన్) "సాటిలేని కలర్ ఫొటోగ్రఫీ కల్గిన మనోహరమైన చిత్రం" (దిటైమ్సు లండన్)

Interads

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన దగ్గు సిరప్

కోరింత మరియు అన్ని యితరములైన దగ్గులకొరకు
Pertussin
పెర్‌టూసిన్
పిల్లలకు మరియు పెద్దలకు
ఎటిపా లిమిటెడ్ (స్విట్జర్లాండ్) వారిఏర్పాటుక్రింద
ఇండియాలో తయారు చేయువారు:
ఫ్రాంక్ రోస్ అండ్ కంపెనీ, లిమిటెడ్,
కలకత్తా

OVER Rs 2 00 000 IN GUARANTEED PRIZES

Closing 10 11 61 | H R CHARITIES FUND సిక్కిం లాటరీ | Drawing 25-11 61
మొదటిప్రైజు రు 1 00 000 లు లగాయతు రు 20 ల వరకు 787 ప్రయిజులు
టిక్కెట్టు రు 1-15 3 టిక్కెట్లు రు 2 65 10 టిక్కెట్లు రు 7-15
18 టిక్కెట్లు (1 పుస్తకం) రు 12/- 78 టిక్కెట్లు (4 పుస్తకములు) రు 40/-

Closing 21 11 61 | St Paul's Charities Fund సెయింటు పాల్సు ఛారిటీస్ ఫండు | Drawing 28 12 61
మొదటి ప్రైజు రు 15 500, 2 వది రు 8 600 3 వది రు 6 300
ఇవిగాక రు 7 150 లు, 150 ప్రైజులక్రింద యివ్వబడును
4 టిక్కెట్లు రు 1 15, 15 టిక్కెట్లు రు 3 15 30 టిక్కెట్లు రు 5/ 15

Closing 8-12 61 | D B CHARITIES FUND డాన్‌బాస్కో ఛారిటీస్‌ఫండు | Drawing 29 12 61
మొదటిప్రైజు రు 40 000 లు లగాయతు రు 50 లు వరకు 386 ప్రైజులు
టిక్కెట్టు రు 2 15 7 టిక్కెట్లు రు 12 15 14 టిక్కెట్లు రు 22 15లు

Closing 15-12 61 | BARABATI RAFFLE బరాబతి రాఫిల్ | Drawing 14 1 62
మొదటిప్రైజు రు 1,00 000 ల లగాయతు రు 20లు వరకు 841 ప్రైజులు
టిక్కెట్టు రు 1 15 18 టిక్కెట్లు రు 12 లు 72 టిక్కెట్లు రు 40 లు
రిజిష్టర్డు పోస్టుద్వారా టిక్కెట్లు కావలసినవారికి 0 50 న పై అదనము
షరా ది 18 9 61 తేదీ డ్రా జరగవలసిన సిక్కింలాటరి ది 25 11 61
మార్చబడినది

Sannidhanam Venkateswarlu,
Kaleswararao Road, Vijayawada 2, A P

శ్రీ వేంకటేశ్వర పి. యు. సి. ఫలితాలు

తిరుపతి, అక్టోబరు 27

1961 సెప్టెంబరులో జరిగిన పి యు సి పరీక్షా ఫలితాలను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు ప్రకటించారు. 60 శాతం, అంతకంటె పైన మార్కులు వచ్చిన వారిని ఎ గ్రేడ్, 50 60 శాతాల మధ్యవారు బి గ్రేడ్, అంతకు తక్కువైన వారిని సి గ్రేడ్‌గా నిర్ణయించారు. నవంబరు తరువాత గ్రేడ్ సర్టిఫికెట్లు పంపబడతాయి.

మొత్తం పరీక్షలో

గ్రేడ్ "ఎ" 1820
గ్రేడ్ "బి" 1216 1284 1566
గ్రేడ్ "సి" 15 19 369 619 711 720 786 789 1086 1561 1568 1821

II పార్టు I (ఎ) ఇంగ్లీషు

2 14 16 17 20 26 28 30 32 44 48 నుండి 51 57 నుండి 59 65 66 73 75 76 78 80 82 86 87 89 92 94 96 100 03 07 10నుండి 12 15 20 21 24 26నుండి 28 31 33 నుండి 50 230 32 36 నుండి 40 44 నుండి 46 48 52 54 56 57 60 61 63 64 66 68 69 71 నుండి 75 78 82 84 నుండి 89 91 93 నుండి 95 97 99 301 02 04 నుండి 06 08 09 11 నుండి 13 18 నుండి 23 25 నుండి 27 29 30 32 నుండి 35 38 64 66 68 70 75 82 85 నుండి 87 97 400 నుండి 02 04 నుండి 08 11 15 16 18 19 21 నుండి 23 25 27 30 35 36 501 03 06 నుండి 09 12 14 16 నుండి 19 22 23 25 నుండి 30 34 37 44 45 50 నుండి 52 56 57 59 60 62 63 70 71 74 77 78 81 83 నుండి 85 87 89 620 21 26 28 నుండి 32 34 39 40 42 63 70 71 74 నుండి 78 80 నుండి 87 91 92 94 నుండి 96 708 10 14 16 19 23 28 34 40 46 52 57 62 66 68 69 72 79 83 84 90 91 96 నుండి 99 801 06 10 12 21 23 29 నుండి 32 36 37 41 నుండి 44 46 48 50 54 నుండి 57 59 61 నుండి 63 953 57 59 60 62 65 66 69 నుండి 74 76 78 83 86 92 నుండి 94 97 98

1005 06 09 నుండి 15 17 18 21 నుండి 24 54 నుండి 57 63 74 80 83 84 90 92 95 96 97 101 02 05 07 09 నుండి 11 13 15 16 18 20 22 నుండి 25 28 29 32 నుండి 34 79 84 నుండి 86 89 94 నుండి 98 202 03 25 32 35 నుండి 38 47 49 50 53 54 56 58 నుండి 62 64 నుండి 66 68 69 71 నుండి 76 78 88 90 91 93 94 99 నుండి 302 05 08 09 12 15 16 20 నుండి 30 33 34 36 నుండి 39 41 431 నుండి 42 44 46 47 49 నుండి 52 59 60 61 64 65 66 68 70 73 76 77 79 83 84 90 నుండి 95 97 99 500 02 03 05 06 09 నుండి 11 45 49 50 55 59 60 65 69 70 73 81 83 84 86 నుండి 88 91 నుండి 95 98 99 601 నుండి 08 11 14 నుండి 17 19 20 22 నుండి 24 728 నుండి 33 35 నుండి 39 41 44 నుండి 46 49 53 నుండి 57 59 61 నుండి 65 67 68 70 71 73 818 19 24 25 31 32 34 35 57 59 నుండి 65 75

III పార్టు I (బి) రెండవ భాష

1 నుండి 3 5 నుండి 8 11 నుండి 13 17 18 22 నుండి 24 26 నుండి 28 30 31 33 34 39 41 నుండి 46 48 50 నుండి 53 57 నుండి 60 72 నుండి 76 78 80 నుండి 82 90 151 నుండి 156 339 నుండి 41 43 45 49 నుండి 52 54 55 57 60 నుండి 63 65 నుండి 68 70 71 75 నుండి 77 80 82 85 87 నుండి 89 91 92 97 400 నుండి 02 04 05 39 44 నుండి 46 48 49 590 నుండి 92 95 97 98 601 03 04 07 నుండి 10 12 నుండి 14 16 20 నుండి 23 26 28 29 31 32 34 39 45 93 నుండి 708 07 నుండి 10 12 13 15 16 19 22 నుండి 25 27 నుండి 35 40 43 నుండి 45 56 నుండి 63 65 67 నుండి 70 73 76 79 80 83 88 నుండి 92 96 97 800 05 నుండి 13 17 18 19 64 నుండి 67 69 70 72 నుండి 79

1025 26 28 నుండి 30 32 నుండి 34 37 నుండి 42 44 నుండి 48 50 నుండి 56 58 60 83 88 92 94 నుండి 97 101 02 05 07 10 15 17 18 33 నుండి 41 43 208 09 11 12 20 22 24 25 35 36 37 40 42 46 47 49 50 56 60 62 65 66 67 72 73 75 76 78 నుండి 83 87 నుండి 97 99 301 02 05 07 08 09 11 14 15 16 45 నుండి 47 49 51 నుండి 55 57 58 512 నుండి 14 16 నుండి 22 25 నుండి 27 29 నుండి 39 42 43 46 56 నుండి 59 62 65 67 70 72 81 91 నుండి 95 99 603 04 06 నుండి 08 10 11 31 32 34 36 38 39 41 42 44 45 48 49 51 58 774 నుండి 76 78 80 నుండి 82 86 91 నుండి 98 801 03 నుండి 05 07 08 10 13 నుండి 15 17 నుండి 19 22 నుండి 26 28 29 36 నుండి 38 40 42 67 69 నుండి 72 74

పార్టు II (ఎ బి) హ్యూమన్ ఎచీవ్‌మెంట్, ఆప్షనల్స్‌లో:

12 16 18 99 నుండి 101 03 07 17 18 20 21 23 30 33 35 నుండి 38 41 46 47 49 52 56 నుండి 59 61 66 67 70 71 74 75 81 82 90 నుండి 97 201 02 08 14 21 364 65 408 10 12 నుండి 14 16 20 21 23 25 27 30 31 33 36 38 నుండి 42 44 నుండి 49 54 58 59 63 68 70 72 73 74 76 77 83 నుండి 85 87 నుండి 90 92 93 94 616 45 47 నుండి 51 53 54 55 60 61 64 65 66 718 33 830 35 36 37 41 42 44 45 51 52 56 57 59 61 67 నుండి 70 72 73 79 80 83 84 85 90 93 95 901 03 08 నుండి 13 16 17 19 21 22 23 36 37 41 42 45 49

1065 67 68 72 120 24 26 28 29 30 35 38 41 43 44 46 47 52 57 61 62 63 68 70 నుండి 72 74 76 77 215 30 323 29 34 39 41 46 51 53 56 57 58 59 63 నుండి 69 71 73 76 78 81 83 90 93 95 96 99 400 02 నుండి 04 07 08 13 నుండి 15 18 19 22 25 551 97 614 15 17 18 21 నుండి 24 29 నుండి 31 35 38 39 42 44 45 51 56 58 నుండి 60 62 64 నుండి 66 69 72 74 75 77 నుండి 81 83 నుండి 86 88 91 94 97 701 02 03 06 నుండి 10 16

335 40 42 43 45 46 48 50 51 52 56 79

646 83 787 860 107 177 1843 1876 77 78 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును

187 505 624 1091 1790 99 నంబర్ల ఫలితాలు నిలిపి వేయబడ్డాయి

మద్రాసు జైళ్ళలో ఖైదీ రద్దీ

కిసాన్ ఖైదీ వేసిన రిట్ పిటిషన్ హైకోర్టు దాఖలా

మద్రాసు, అక్టోబరు 25

మద్రాసు రాష్ట్రంలోని తిరుచునాపల్లి సెంట్రల్ జైల్లో జైలు చట్టానికి వ్యతిరేకంగా లెఖ్ఖకుమించి ఖైదీలను తోలడాన్ని వ్యతిరేకిస్తూ కిసాన్ ఖైదీ శ్రీ జి వీరయ్యన్ పెట్టిన రిట్ పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి ఆర్ జగదీశన్ నేడు దాఖలు చేసుకొన్నారు.

తిరుచునాపల్లి జైలు సూపరింటెండెంటు జైలు చట్టాని కనుగుణంగా వ్యవహరించవలసిందిగా హైకోర్టు ఉత్తరువు లివ్వాలని శ్రీ వీరయ్యన్ తన పిటిషన్‌లో కోరారు.

తిరుచునాపల్లి జైల్లో చట్ట ప్రకారం 2010 మందిని మాత్రమే ఉంచాలనీ, ఐతే, సెప్టెంబరు నెలంతాకూడ 7 వేల 8 వందల మందిని ఉంచారనీ శ్రీ వీరయ్యన్ తన పిటిషన్‌లో వివరించారు. ఖైదీలనందరినీ పశువులతో సమానంగా అధికారిచూస్తున్నట్లు పిటీషన్ పేర్కొన్నది. ఒక్కొక్క ఖైదీ ఉండవలసిన చీకటికొట్లో ఏడుగురిని కుక్కుతున్నట్లు పిటీషన్ తెలియచేసింది.

ఫిర్యాది వీరయ్యన్ తరుపున హైకోర్టులో శ్రీయుతులు మోహన కుమార మంగళం, యన్ మహాదేవన్, ఆర్ కేశవన్ గార్లు వాదించారు.

మద్రాసు ప్రభుత్వ అభివృద్ధి నిరోధక భూ సంస్కరణల బిల్లుకు వ్యతిరేకంగా కిసాన్ సభ సాగించిన సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు శ్రీ వీరయ్యన్‌కు నాగపట్నం సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు రెండు నెలలు జైలుశిక్ష విధించారు.

ఆంధ్రయూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, అక్టోబరు 27

1961 సెప్టెంబరులో జరిగిన ఈ క్రింది పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు

ఫస్టు ఎగ్జామినేషన్ ఇన్‌లా (న్యూ రెగ్యులేషన్స్)

మొదటి శ్రేణి లేరు
రెండవ శ్రేణి లేరు
మూడవ శ్రేణి 1 3 5 11 12 17 18

(ఓల్డు రెగ్యులేషన్సు)

మొదటి, రెండవ శ్రేణులు లేరు
మూడవ శ్రేణి: 20 21 27 28 29

4 10 24 25 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి

బి యల్ డిగ్రీ

మొదటి శ్రేణి లేరు
రెండవ శ్రేణి 31 47 50 52 57
మూడవ శ్రేణి 34 35 39 40 41 42 46 48 49 55 56 59 60 61 64 69 70 71 75 76 77 78 80 82

65 వ నంబరు విద్యార్థి 'బి' డివిజన్‌లో మాత్రం ఉత్తీర్ణులయారు

45 54 58 74 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి

విద్యాప్రవీణ (ప్రిలిమినరీ)

101 మాత్రం

విద్యాప్రవీణ [ఫైనల్]

మొదటి శ్రేణి లేరు
రెండవ శ్రేణి 120 మాత్రం
మూడవ శ్రేణి 50 51

భాషాప్రవీణ (ప్రిలిమినరీ)

మొత్తం పరీక్ష ప్యాసయినవారు లేరు

తెలుగులో ఉత్తీర్ణులు 9 10 11 53 54 69 నుండి 73 102 43 44 46 47

సంస్కృతంలో ఉత్తీర్ణులు 15 16 17 23 29 31 55 56 64 67 75 78 80 104 106 121 122 124 152 154

25 74 149 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి

భాషాప్రవీణ (ఫైనల్)

మొదటి, రెండవ శ్రేణులు లేరు
మూడవ శ్రేణి 158

తెలుగులో ఉత్తీర్ణులు 3 32 53 81 82 85 86 87 88 89 109 127 128 130 156 157 159 160 162 163 164 166 167 168 169

సంస్కృతంలో ఉత్తీర్ణులు 2 13 33 60 62 65 88 90 111 112 113 114 115

భాషా ప్రవీణకు అడ్మిషన్ పరీక్ష 18 19 20 39 40 41 43 44 45 46 47 97 99 116 117 134 137 171 175 176 177 178 180 182 183 185 186 188 189 192 193 194

అమ్మకం పన్ను

(1వ పేజీ 8వ కాలం తరువాయి)

కోరుచున్నారు.

1 సెక్షన్ 14, క్లాజ్ 4, సబ్ క్లాజ్ 1 నిఎస్టాబ్లిష్‌మెంటును పునఃపరిశీలనకు గాను కాలపరిమితి నాల్గు సంవత్సరములనుండి ఆరు సంవత్సరములకు పొడిగించుట చాల అక్రమమూ, అన్యాయమూనని యీ సభవారు భావించుచున్నారు. వ్యాపారములేనిది ఒడుదుడుకులకు లోనగుచున్న ప్రస్తుత పరిస్థితులలో ఆరు సంవత్సరముల దీర్ఘకాలము రికార్డులను జాగ్రత్తపరచుటయూ, అధికారులు చేయుప్రశ్నలకు అట్టిదీర్ఘకాలా నంతరము సమాధానము నిచ్చుటయూ చాల కష్టతరమైనదనియూ, ఆదాయపు పన్ను చెల్లించు అల్పసంఖ్యాకుల వారితో అమ్మకపు పన్నులను చెల్లించు అనేక వ్యాపారస్తులను పోల్చుటయూ, ఆదాయపు పన్ను నిబంధనలను [illegible] సరియైనది కాదనియూ యీ సభవారు భావించుచున్నారు. పునఃపరిశీలనాధికారము ప్రతి చిన్న అధికారికి యిచ్చుటకంటే ఇన్‌కంటాక్సువలె, పై అధికారియొక్క అనగా కమిషనరు యొక్క ఆమోదముతో చేయుట ఎంతయూ సముంజసమని యీ సభవారు భావించుచున్నారు.

2 చెక్ పోస్టులు

సెక్షన్ 15 ద్వారా చెక్‌పోస్టు అధికారులకు యిచ్చిన పన్నువిధించు అధికారము చాల నిరంకుశ విధానములకు, చిన్నవర్తకులను హింసించుటకు దారితీయుచున్నది. పన్ను చెల్లించు వ్యాపారస్తులకూ, పన్ను చెల్లించనివారికి (కాజువల్ ట్రేడర్స్) మధ్య వివక్షతను పాటించక, ప్రతిఒక్కరినీ బాధించుచున్నారు. గనుక చెక్‌పోస్టులలో సరుకులను బిల్లు ప్రకారం చెకింగు చేయుటకేగాని, పన్ను విధించుటయు, పర్మనెంటు అసెస్‌మెంటు చేయు అధికారము నిచ్చుటయూ చాల అక్రమమని తీవ్రముగా నిరసించుచూ, అట్టి అధికారములను రద్దుపరచవలసినదిగా ఈసభవారు కోరుచున్నారు.

అప్పీలు అధికారాలు

సెక్షన్ 33 ఎ డిపార్టుమెంటల్ అధికారులు పన్నువిధించుటలో చేయు తప్పులు, పొరపాట్లపై అప్పీలు చేసుకొనే అవకాశముగూడా లేకుండా చేయుట సామాన్య న్యాయసూత్రమునకూ, రాజ్యాంగము ప్రసాదించిన పౌరహక్కుల (అనగా న్యాయమును పొందుటకు)కు గూడ విరుద్ధమని యీ సభవారు తీవ్రముగా నిరసించుచున్నారు. వ్యాపారస్తులకు అధికారులవలన గలుగు అన్యాయముల నుండి రక్షణ కల్పించి, న్యాయస్థానముల ద్వారా తగు న్యాయమును పొందు అవకాశము కలిగించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

గోనెసంచులు

ప్రతివస్తువుపై సింగిల్‌పాయింటు టాక్సు విధించమని వ్యాపారస్తులందరూ ఏకకంఠముతో కోరుచున్న ఈ రోజులలో గోనెసంచులపై పూర్వమున్న సింగిల్‌పాయింటు టాక్సును తొలగించి, ప్రతి మార్పునకూ పన్ను విధించుట చాల అక్రమమని ఈ సభవారు తీవ్రంగా నిరసించుచూ, సదరు ఉత్తరువులను వెంటనే రద్దుచేయించి సింగిల్ పాయింటు టాక్సుగా మార్పు చేయవలసినదిగా ఈ సభవారు కోరుచున్నారు.

సింగిల్ పాయింట్ టాక్సు

ప్రస్తుతం అమలునందున్న అమ్మకపు పన్ను విధానము చాల లోపభూయిష్టమున్న, వ్యాపారస్తులకు అనేక కష్టనష్టములకు గురిచేయునదిగానూ తయారయినది. ప్రతి చేతిమార్పునకూ పన్ను విధించుటకంటే బట్టలు మొ॥ వానివలె అన్ని వస్తువులకూ ఉత్పత్తి స్థానమునందే ప్రభుత్వమునకు అవుసరమైనంత మేరకు పన్ను విధించినచో చాలా సులభముగా పన్ను వసూలుచేయుటకు వీలగుటయేగాక అనేక డిపార్టుమెంటులను నిర్వహించుటలో అయ్యే ఖర్చులు కూడ తగ్గి, ప్రభుత్వమునకు ఎంతో ఆదాయము కలుగును గాన ప్రభుత్వము వారు యీ పన్నుల విధానములో మౌలికమైన మార్పులను గావించి, సింగిల్ పాయింటు టాక్సును అమలు జరిపించవలసినదిగా యీ సభవారు కోరుచూయున్నారు.

చట్టాల అమలులో లోపం

అనేక సవరణలతో కూడిన ప్రస్తుత అమ్మకంపన్ను చట్టాలను, రూల్సును అన్వయింప జేయుటలో అధికారులు చిత్తమువచ్చినట్లు నిర్వచించుచూ, నిరంకుశముగా ప్రవర్తించుట మూలముగా వ్యాపారస్తులు నానాయిబ్బందులకు గురియగుచున్నారు. గాన చట్టములకు, అందుకు సంబంధించిన రూల్సుకు వాటిలోని టెక్నికల్ పదములకు సరియైన నిర్వచనములను ప్రభుత్వమే రూపొందించవలసినదిగా యీ సభవారు కోరుచూయున్నారు.

నూగూరు తాలూకా వెంకటాపురం ప్రభుత్వోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ అవతరణోత్సవం, గ్రామ యువజన సంఘోత్సవము శ్రీ రజా మధుపేటి రామభూపతిదేవు గారి అధ్యక్షతను ఇటీవల జరిగాయి

కలకత్తాలో పోలీసుల బాష్ప వాయు ప్రయోగం

12 మందికి గాయాలు

కలకత్తా, అక్టోబరు 25

కలకత్తాలోని కిడ్డర్‌పూర్‌లోని మెరినర్స్ యూనియన్ కార్యాలయం వద్ద జనసమూహంపై పోలీసులు బాష్ప వాయు ప్రయోగం చేసి, డజనుమందిని నేటి సాయంత్రం గాయపరిచారు.

కార్యాలయం అధిపత్యంపై రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగిన తర్వాత పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

యూనియన్ వ్యవహారాలను గురించి చర్చించుకొనేందుకు దాదాపు మూడు వందల మంది కార్మికులు సమావేశమయ్యారని పోలీసులు అంటున్నారు. వారిలో వారికి అభిప్రాయ భేదాలొచ్చి కొట్టుకొనడం ప్రారంభించారు. ఆ తర్వాత పోలీసులువచ్చి అరడజను సార్లు బాష్ప వాయు బాంబులను వేశారు.

ఆ ప్రాంతంలో పోలీసు కాపలా గట్టిగా ఏర్పాటై వున్నది.

ఆదివాసులపై రాంచీవద్ద బాష్ప వాయు ప్రయోగం

పోలీసులకు గాయాలు

రాంచీ, అక్టోబరు 26

ఇక్కడికి అయిదుమైళ్ల దూరంలో ఆదివాసుల జన సందోహంపై పోలీసులు నేడిక్కడకు సమీపంలోని ముర్మా గ్రామంలో బాష్పవాయు ప్రయోగం చేసి చెదరగొట్టారు.

విల్లంబులు, కాళ్ళతో ఆదివాసులు పోలీసులపై దాడిచేశారనీ, ఫలితంగా 34 గురు పోలీసుఅధికార్లు, ఒక డిప్యూటీ కమిషనరుకు గాయాలు తగిలాయని పోలీసు అధికారులు అంటున్నారు.

కొంత భూమిచుట్టూ పోలీసులు కాపలాకాస్తూ, 144 సెక్షను విధించారు. ఆ భూమి లోకి పోవాలనే ఉద్దేశంతో ఆదివాసులు వచ్చారని పోలీసు లంటున్నారు.

గాయపడినవారిలో పలుగురిని రాంచీ ఆసుపత్రిలో చేర్పారు. తక్కినవారిని ప్రథమ చికిత్సానంతరం వదలిపెట్టారు. ఆదివాసుల సమూహాన్ని చెదరగొట్టేందుకు

గవర్నర్ల వార్షిక సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

వివిధ రాష్ట్ర గవర్నర్ల వార్షిక సమావేశం ఇక్కడ అక్టోబరు 28 న జరుగుతుంది. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ అనారోగ్యంగా ఉన్నందున, ఆయనకు బదులు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

---

19 బాష్పవాయు బాంబులను పోలీసులు విసిరారు. ఆదివాసుల్లో ఎవరికీ దెబ్బలు తగల్లేదని అధికారులన్నారు.

నిన్నటినుండీ ముర్మా గ్రామంలో సంత సాఫీగానే జరిగిపోతున్నదనీ, పరిస్థితి అదుపులోనే ఉన్నదనీ అధికారులు తెలియజేశారు

కేరళలో పార్లమెంటు సీట్లు, అభ్యర్థుల జాబితా సిద్ధంకాలేదని శ్రీ పిళ్ళే

తిరువనంతపురం, అక్టోబరు 21

[illegible] పార్లమెంటు ఎన్నికల్లో పి ఎస్ పి రాష్ట్ర కాంగ్రెస్‌ల మధ్య కుదిరిన ఒప్పందం క్రింద కేటాయించబడ్డ నాలుగు స్థానాలకు అభ్యర్థుల జాబితా యింకా సిద్ధంకాలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళే నేడు చెప్పారు.

త్వరలోనే తమ అభ్యర్థుల నియామకం విషయమై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

ముస్లింలీగ్‌తో పి ఎస్ పి సంబంధాల సంగతేమిటని విలేకరి ప్రశ్నించగా, "ఎందుకటువంటి ప్రశ్నలు వేస్తారు? ఆ ప్రశ్నను ముస్లింలీగ్‌కే వేయండి" అని శ్రీ పిళ్లై సమాధానమిగ్గారు



సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు) కొల్లగడ్డ రాజగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొల్లగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అచ్చుప్రెస్సు విజయవాడ 2.